Registered No. 1118

విడిదర్శిక అణా.

ఆంధ్రపత్రిక

వెల అణా 2

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 26-5-41 సోమవారము MADRAS, MONDAY MAY 26, 1941 ★ No. 55

కావలెను

'ఎంపైర్ ఆఫ్ ఇండియా' లైఫ్ అస్యూరెన్సు కంపెనీ 1897-వ సంవత్సరమున స్థాపింపబడి పురాతన భారత కంపెనీలలో నాకటియై యుండుటయే కాక ఉత్తమమైన కంపెనీలలోగూడ నొకటియై యున్నది. దీని అభివృద్ధియు, తక్కువ ప్రీమియములకు ఈ కంపెనీకి వ్యాపారము సంపాదించుట మిగుల సులభము.

పలుకుబడిగలవారును మరుకువనములగల వారునుగా నుండి ఏజంట్లుగాను, అర్గనైజర్లుగాను పనిచేయదలచువారు ఈక్రింది చిరునామాకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

బ్రాంచి సెక్రటరి,
ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
11, స్టర్లింగ్ స్ట్రీట్, మదరాసు.

—:జాతక ఫలములు:—

జననతేది జననకాల ఘడియలు యించుమించుగాని వయస్సులో 2 అరక్షరములయొక్క సూత్రములగాని పంపినచో జాతకుని యొక్క ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. పంపెదను. ప్రశ్నలకుగాని 1 సంవత్సరం వరకు మా పంచాంగ ఫలములకు గాని రు 1-4-0 లు అగును

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము,
(వయా) అణుకు. తూర్పుగోదావరి జిల్లా.

(రిజిస్టర్డు)
ఓం కారం బ్రాండు
పేల్ కోపాల్ వార్నిష్

అనేక స్వదేశీ వస్తుప్రదర్శనములలో బంగారు పతకములు సర్టిఫికేట్లు బహుమానింపబడిన వార్నిషు యిదియే. ఏజంట్లు కావలెను.

కె. జి. రావు,
వెయింట్సు అండ్ వార్నిషు కో,
పాలకొల్లు. (ద. ఇండియా)

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారంతులము 1-కి రు. 2/8/-

ఎవరైనా నరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి



ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన హజారీలాల్ చావ్లాగారు పఠాన్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 8 తు॥ బంగారం రు 7. 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము, త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—8 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ క్రొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు అసలైన బంగారం కేవలం మా వద్దనే దొరుకుతుంది.

AMERICAN TRADING CO., (A. P. M.) JULLUNDUR CITY.

ముఖసౌందర్యమునకు

మొటిమలు పోగొట్టి చర్మమును మృదుపరచును. ఖరీదు అణా.



రాజాస్నో పౌడరాయిలు, రాజాస్నో కస్తూరిసోపుకూడ మావల్లనే తయారగుచున్నవి. ఇవి మంచి సువాసన గలవి.

మణ్యం అండ్ కో
మదరాసు బెంగళూరు

దగ్గు
కోరింత దగ్గు
బ్రాంకైటిస్
ఉబ్బసము మరియు
సకలమైన శ్వాసకోశవ్యాధుల
మీదను

అమోఘముగా పనిచేయును

ఎలెంబిక్
గ్లైకోడిన్
టెర్ప్ వసాకా

పడిశెమును దగ్గును కుదుర్చును

మధుసకామ్యేశ్వరలేహ్యం

మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధి బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/3 వి. పి. రు 0-7-0 క్యాటలాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

ప్రకృతిశాస్త్రపు ఎక్స్‌టెన్షన్ కాలేజీ ప్రక్కన రోడ్లువేయుటకు ది 1941-వ సం॥ జూన్ 2-వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గం॥లవరకు వాల్తేరు ఆంధ్ర విశ్వవిద్యాలయపు రిజిస్ట్రారుగారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును.

21-5-1941, వాల్తేరు. } రిజిస్ట్రారు, ఆంధ్ర విశ్వవిద్యాలయము.

హెచ్చరిక

తణుకు గ్రామకాపురస్థుడు యాళ్ల మహంకాళితాలూకు తణుకు భీమవరం మధ్యను తిరుగుచున్న M. D. W. 65 నెంబరు బస్సు నేను సదరు మహంకాళిపైన దాఖలుజేసిన O. S. 363/39 నెంబరు దావాలో తణుకు డిస్ట్రిక్టు మునసబుగారి ఉత్తరఫలమున జప్తుకాబడి ప్రతివాదియైన యాళ్ల మహంకాళి అధీనములో నుంచబడిన పనిన్ని, సదరు బస్సును యితరులెవరైనను భరీదు జేసినను కాదా యితరులు అన్యాక్రాంతమువల్ల సంపాదించినను జప్తుకు లోబడి పొందవలసియుండుననిన్ని, సదరు O. S. 363/39 నెంబరు డిక్రీ బాకీ వసూలించుకొనుటకు బాధ్యులగుదురనిన్ని గమనించవలయును.

(సం.) దరిక నాగేశ్వరచైనులు,
O. S. 363/39 లోని డిక్రీహోల్డరు.

ది హోమోపతి మెడికల్ హాలు
మెయిన్‌రోడు, కాకినాడ.
మేనేజరు, డాక్టరు లంకా రామారావు.
మా లేబరేటరీలో అన్ని హోమోపతీ, బయో కెమిక్కుమందులు కలకత్తా రేట్లకే దొరుకును. ఒక డ్రాము 30k అగపు 0-1-3. క్యాటలాగు ఉచితము.

MENSO
మెన్‌సో ఎంతకాలము నుంచి బహిష్టకాపుదినమనే, చక్కపరచును. రూ 2/- లు, లిబర్టీ—సుఖప్రసవమైన సంతాన నిగ్రహము. రూ. 2/-
Dr. C. Bhattacharjee H. M. D.
40 యేండ్ల అనుభవము
122, Harish Mukherjee, Road Bhowanipore Calcutta South—2467.

ఆక్షరసాయనశాల,
ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రాప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

విజయసింధూరము
స్త్రీల హిస్టీరియావ్యాధిని, బెల్లబట్టు, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టును. మంచి బలము కలుగజేయును.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.



ఆరోగ్యము

ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బును మాత్రమే కోరక విమనివారకమైనదియు, క్రిమి సంహారి యైనదియునగు సబ్బును కోరుదు. పసిపిల్లల చర్మముపై తలిచు పొట్టురేగుచు బాధను కల్గించుచుండును. మార్గోసబ్బు నురుగు పిల్లల చర్మమును పరిశుభ్రముగా నుంచుటయే గాక నుతిమెత్తని చర్మమునకు అనవసర బాధ కలుగకుండా తోడ్పడును.

నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి. ఈ నూనెనుండి తయారైన సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.

పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు.

మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్ M. 1

ఇప్పుడే భీమా చేసుకొనుట
వివేకము గాదా?

అనిశ్చయమైన భవిష్యత్తుతో ప్రతివారును రాబడిని కూడబెట్టి కాపాడుకొనుటలో శీఘ్రగా పనిచేయుట ముఖ్యమైన పని.
మీరు యింకనుమాపే జీవితము భీమా చేసుకొనిన దానిని విడువవద్దు. తప్పిపోనీయకుడు. మీరు భీమా లేకపోయిన నేడే భీమా చేసికొనుడు. ఒక జీవితసాలసీ మీకు ఉత్కృష్టమైన రక్షణ యొసంగును. అది మీకు యిప్పుడే తరువాతకంటె చౌకగా నుండును. ముందుగా హెచ్చరిక కలిగియుండుట రక్షణవనువంటిదను నార్యోక్తి సత్యమైనది.

ఇతర వివరములకు దలంపకు మాకు వ్రాయుడు:

నేషనల్ ఇన్సూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
ప్రధాన కార్యాలయం: కలకత్తా. స్థాపితము: 1906.
బ్రాంచి ఆఫీసు:
"నేషనల్ ఇన్సూరెన్సు భవనములు"
362, చెనాబజారురోడ్డు, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.
సబ్ ఆఫీసులు: 171, న్యూ స్ట్రీట్, మధుర.
5, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు.

ఎల్లప్పుడు రెడ్ స్టార్ బ్రాండు
ఎనెమ్లు కలర్లు వాడుడు.
యేరియేటెడ్ వాటర్సు, మర్బతులకు, మిఠాయిలకు, రొట్టెలకు, పై బ్రాండు యెనెమ్లు, కలర్ పౌడర్లు వాడుడు. శ్రేష్ఠమైనవి. చౌక.
స్టాకులకు, సబ్ ఏజన్సీలకు ఈ క్రింది విలాసమునకు వ్రాయుడు:—సోల్ ఏజంట్లు
ఆర్. యస్. రాజన్, 43, బందర్ వీధి, మద్రాసు.



మా సీలు ఆన్సరుతో ప్రతిసంఖ్య సరిగా సరిపోవు ఆన్సర్లు పంపినవారికి రూ 22,000 లున్నూ, మా సీలు ఆన్సరులోని 2 వరుసలతో మీరు పంపెడి ఆన్సర్లులో అదే రెండు వరుసలు సరిగా పంపినవారికి రూ 6,000 లున్నూ, మా సీలు ఆన్సరులోని 1 వరుసతో మీరు పంపెడి ఆన్సర్లులో అదే వరుస సరిగా పంపినవారికి రూ 3,000 లున్నూ, హెచ్చు ఆన్సర్లుపంపినవారికి రూ 1000 లున్నూ యివ్వబడును. మద్రాసు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్‌లో సీలు ఆన్సరు సీలువేసి వుంచితిమి.

పోటీ నెం. 8

58



ప్రవేశరుసుము మొదటి చతురము అ. 8/-
తరువాత చతురం 1-కి అ. 4/-
ముగింపుదినము: 5-6-41. ఫలితములు: 13-6-41

ఈ చతురములో 7 మొదలు 22 వరకు గల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాను వేసి కూడినతో 58 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వేయవలెను.

నిబంధనలు:—పైన తెల్పిన రీతిప్రకారం యెన్ని చతురములైనను తెల్లకాగితము మీద వేసిపంపవచ్చును. ప్రవేశ రుసుము మనియార్డరుద్వారాగాని పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపవలెను. మనియార్డరుకట్టినరెండుల మనియార్డరు రశీదు చతురములతో పంపవలెను. బహుమతులు పంచిపెట్టు మొత్తములు మాకు వచ్చే సొమ్ముపై ఆధారపడియుండును. ఫలితములుకొరకు చతురములతో అణాకాని కవరు పంపవలెను. ముగింపు రోజునకూడా మీగ్రామములో సొమ్ము మనియార్డరుచేసి చతురములు పంపుకోవచ్చును మద్రాసులో వున్నవారు స్వయముగా మా ఆఫీసుకువచ్చి కట్టి రశీదు పొందవచ్చును.

ఈ పోటీకి సంబంధించిన అన్నివిషయములలో మేనేజరు నిర్ధారణేకడపటిది. అదే వ్యాయరీత్యాబద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైనపరతు.

నెం. 7 సీలు ఆన్సరు

1 వరుస	21	6	15	12
2 వరుస	16	11	18	9
3 వరుస	10	17	8	19
4 వరుస	7	20	13	14

మరా:—సొమ్ము పంపకుండా చతురములు పంపిన యెడల అవి కేన్సల్ చేయబడును. యీ పజిలు విషయమై వుత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ఆన్సర్లు మణియార్డర్లు ఈ క్రింది విలాసమునకు పంపవలెను.

THE INDIAN DISTRIBUTING CO., (A. P.)
Francis Joseph St., G. T. MADRAS.

ప్రూఫ్ లేకుండా సాంతముగా విడుదల

దురాశ దుఃఖంచేటు అదియే అన్నివిధాల అధఃపతనం చేస్తుంది.

ఎలాగో
వాణీవారి
చంద్రహాసలో
మీరంతా తప్పక చూడండి

తారాగణం:—మాధవపెద్ది, పులిపాటి, జి. యన్. స్వామి, సూర్యకుమారి, బాలసరస్వతి, బళ్లారి వేదవల్లి, రమాదేవి, ఉషారాణి మున్నగువారు.

డైరెక్టర్: N. L. రంగయ్య. కథ: తురగా వెంకటరామయ్య.

పూర్తి వివరాలకు వ్రాయుడు:—
VANI PICTURES,
11, EDWARD ELLIOTS ROAD, MYLAPORE, MADRAS.

భీమా

అది జీవితమునకు ఆశ, సంతోషము నిచ్చును. | దానికి సాటియైనది, లేక దరిజేరునది మరొకటేది?

దాని అభయహస్తములను పట్టుకొని మీ కష్టముల నుండి విముక్తిపొందుడు.

మధుర, రామనాడ్, తిరునల్వేలి, చెట్టినాడ్, తిరుమనాపల్లి, నార్తు ఆర్కాట్, చిత్తూరు, రాజమండ్రి, బళ్లారి, అనంతపూర్, విశాఖపట్టణము మొదలగు పట్టణములలో చీఫ్ ఏజంట్లు, ఏజంట్లు, మొదలైనవారు కావలెను.

రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
ఛైర్‌మన్ బి. యం. బిర్లా.

జీవితము, అగ్ని, మోటారు	ప్రధాన కార్యస్థానము: కలకత్తా.	ఓడలు, పనివాండ్ర నష్ట పరిహారము

మద్రాసు బ్రాంచి: 12, తంబు చెట్టి వీధి.
పోస్టుబాక్సు 195. మానేజరు: ఇ. నటేశన్. ఫోను: 3581.
సబ్ ఆఫీసు: మేనేజరు టి. వి. రాఘవన్, "టవర్ భవనము" నెగ్రెటీహోల్ రోడ్డు, కోయంబత్తూరు.
చీఫ్ ఏజంటు: సి. హెచ్. వి. రామదాస్, శివాలయం వద్ద, గవర్నరుపేట, విజయవాడ.

"ప్రాసెసు సర్వర్లు" కోర్కెలు

జీతముల అభివృద్ధి, బత్తెములు కావలెను

హెూదాలో మార్పు జరుగవలెను

16వ చెన్నరాష్ట్ర సివిలు ప్రాసెసు సర్వర్లసభ

బందరులో సమావేశము

శ్రీ బొల్లిని నారాయణస్వామినాయుడుగారి అధ్యక్షోపన్యాసము

(స్వకీయ విలేఖరి)

బందరు, మే 23:—

చెన్నరాష్ట్రీయ సివిల్‌కోర్టుల ప్రొసెస్ సర్వర్ 16 వ మహాజనసభ బందరులోని నోబిల్ కళాశాల బిల్డింగులలో ఈ రోజు ప్రారంభమయ్యెను. ఈ సభకు శ్రీ బొల్లిని నారాయణస్వామి, బి.ఏ. బి. ఎల్. యం.ఎల్. సి. గారు అధ్యక్షత వహించిరి. పశ్చిమగోదావరిజిల్లా గవర్నమెంటు ప్లీడరుగారైన శ్రీ కనకపల్లి సంజీవరావునాయుడు బి. ఏ. బి. యల్ గారు సభాప్రారంభకులుగ నుండిరి. ఈసభకు ప్రత్యేకఆహ్వానముపై కృష్ణాజిల్లా జడ్జీగారైన శ్రీమాన్ సి. యం. శ్రీనివాసఅయ్యంగారుకూడ హాజరైరి. రాష్ట్రంలోని 500 మంది ప్రొసెస్‌సర్వర్లు మహాసభకు విచ్చేసిరి.

నేటి ఉదయమున అధ్యక్షుని, సభాప్రారంభకులను వాయిద్యములతో పట్టణములో ఊరేగింపుచేసిరి. మహాసభ ఉదయం 9 గంటలకు నోబిల్ కళాశాల హాలులో ప్రారంభమయ్యెను.

ప్రార్థనలతర్వాత ఆహ్వానసంఘ కార్యదర్శిగారైన శ్రీ పి. నాగభూషణంగారు ఆహ్వానసంఘము తరపునను ఆహ్వానసంఘాధ్యక్షులను శ్రీ తాతా గణపతి, బి. ఏ. బి. యల్. గారును అధ్యక్షులకును, సభాప్రారంభకులకును, డెలిగేట్లకు, విజిటర్లకు ఆహ్వానమొసంగిరి. రాష్ట్రములోని సివిల్ ప్రొసెస్ సర్వరుల యూనియనులు ప్రత్యేకముగా మహాసభాధ్యక్షులకును, మహాసభా ప్రారంభకులకును పద్యరూపముగా ఆహ్వానమిచ్చిరి.

పిదప శ్రీ సంజీవరావునాయుడుగారు సభను ప్రారంభించుచూ ఉపన్యసించిరి. ప్రారంభోపన్యాసము ముద్రితమైన తర్వాత ప్రొసెస్‌సర్వర్లు ప్రభుత్వముపద్దస ఉదకమండలములో రాయబారము వెళ్లగా, శ్రీ గవర్నరుగారి ప్రైవేటు సెక్రటరీగారు రాయబారులవద్దనుండి మెమోరాండమును తీసుకొని, అందులో తెలుపబడిన ప్రొసెస్‌సర్వర్ల డిమాండులను త్వరితములోనే నెరవేర్చెదమని రాయబారమునకు అధ్యక్షతవహించిన తమకు వాగ్దానము నిచ్చిరనియు, బహుశః రెండు మూడు మాసములలో ప్రభుత్వమువారు ప్రొసెస్‌సర్వర్ల జీతముల ప్రమోషనులు, పెన్షను, ట్రావెలింగు భత్యములవిషయమై ఉత్తర్వులు జారీచేయుదురని ఆశించుచున్నానని చెప్పిరి.

అధ్యక్షోపన్యాసము

కరతాళధ్వనులు మ్రోగ సభాధ్యక్షులు శ్రీనారాయణస్వామినాయుడుగారు ఉపన్యసించిరి. నాటికంతటితో సభ ముగిసెను.

బందరు, మే 25:—

ది 23-5-41 తేదీ ప్రారంభమైన చెన్నరాష్ట్రీయ సివిల్‌కోర్టుల ప్రొసెస్ సర్వరుల మహాజనసభ నిన్న సాయంకాలము ఆఖరు అయ్యెను.

నిన్నటి ఉదయమున శ్రీయుతులు బందారు రాఘవయ్య నాయుడు, బి. తాతయ్య నాయుడు, యం. కోటిలింగం, యస్. కొండయ్య, బి. వి. నారాయణస్వామిలు ప్రొసెస్ సర్వర్ల ఉద్యోగపరిస్థితులు, వాటిలోని యిబ్బందులు, పిర్జిని, మిగతా డిపార్టుమెంటుల నౌకర్లకు ఫించన్, బత్తాలు, ప్రమోషన్‌లు మొదలగు పౌకర్యముల భేదములను విపరించి ఉపన్యసించిరి. నిన్న సాయంకాలము మహాసభలో 18 తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. మొన్న సాయంకాలము కృష్ణాజిల్లాబోర్డు ఉద్యోగియైన ప్రొఫెసర్ మోటమర్రి దయానిధిగారిచే మాకు ప్రదర్శింపబడెను.

తీర్మానములు

1. ప్రతి సంవత్సరము ప్రభుత్వపు అన్ని డిపార్టుమెంటులకు వచ్చు ఆదాయములకన్న ప్రొసెస్ సర్వరుల డిపార్టుమెంటువల్ల హెచ్చుగ ఆదాయము వచ్చుచుండుటయు, సామాన్యముగా ఖర్చులు పోను 5 లక్షలు యీ డిపార్టుమెంటువల్ల లాభము వచ్చినప్పటికి, అన్ని డిపార్టుమెంటులకు జీతములు ప్రమోషనులు నిచ్చుచూ, ప్రొసెస్ సర్వరులకు ప్రమోషన్‌లు ఇవ్వడములేదని సభవారు తెలుపుచూ, రూ 22-1-35 స్కేలు ప్రకారము జీతములను ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వమును కోరిరి.

2. ప్రభుత్వపు అన్ని డిపార్టుమెంటులలోను సంవత్సరమునకు ఒకసారి జీతముచొప్పున సర్వీసుచేసిన సంవత్సరములకు గ్రాటిట్యూటీ నిచ్చునటుల ప్రొసెస్ సర్వరులకు కూడా నిచ్చింపవలెనని ప్రభుత్వమును కోరిరి.

(3) ప్రభుత్వ యితర డిపార్టుమెంటు నౌకర్లకు నెక్కువలపుసంగు పూర్తి జీతము నిచ్చులానున ప్రొసెస్ సర్వరులకు యిప్పించవలెనని కోరబడినది. (4) ప్రొసెస్ సర్వరులను "బలిలిస్సు" అను గౌరవపదముతో పిలువవలెనని సభవారు హైకోర్టువారిని ప్రార్థించిరి.

(5) హైకోర్టువారు తమ ప్రొసీడింగ్సు డిస్ 974/26-4-1921 లో ప్రొసెస్ సర్వరుల డ్యూటీల నిర్ణయించుచూ, పంకాలానుటలు, టపాలాపెట్టెలు మోయుట డ్యూటీల క్రింద నిర్ణయించుట పోవడమువల్ల, రూల్సుకు భిన్నముగా యున్నందువల్ల యీసభవారు హైకోర్టువారిని ప్రొసెస్ సర్వరులు మినిస్టీరియల్ సర్వెంట్సు అనియు, మీనియల్సు కాదనియు 1873 సం! iiiనఆక్టులోని 23వసెక్షన్ ప్రకారం తెలుసుకొని, డిస్ 974/26-4-21 తేదీ ప్రొసీడింగ్సు రద్దుచేయవలెనని హైకోర్టువారిని ఈసభవారు ప్రార్థించుచున్నారు. (6) ప్రొసెస్ సర్వరులను ఒకకోర్టునుండి మరొకకోర్టుకు ట్రాంస్ఫరుచేయుట సివిల్ సర్వీసురూలులోని 109వ ఆర్టికిల్‌కు విరుద్ధముగాయున్నదిగాన యిట్టి ట్రాంసుఫర్లు చేయరాదని హైకోర్టువారు ఉత్తర్వులను జారీచేయించవలెనని సభవారు హైకోర్టువారిని కోరిరి. (7) సివిల్ సర్వీస రెగ్యులేషన్ల 481 ఏ ఆర్టికిల్‌ను రద్దుచేయుచూ, ఎన్ని సంవత్సరములు నౌకరీచేస్తే అన్ని సంవత్సరములకూ, సంవత్సరమునకు ఒక నెల జీతమును గ్రాట్యూటిని యిప్పించవలెనని ప్రభుత్వమును కోరిరి. (8) ప్రొసెస్ సర్వరుల సర్వీసుకూడా రెవిన్యూ మొదలగు డిపార్టుమెంటుల నౌకర్లమాదిరిగనుక ప్రొసెస్ సర్వరులకు ట్రావెలింగుభత్యములు, డైలీ అలవెన్సులు యిప్పించవలెనని ప్రభుత్వమును సభవారు కోరిరి. (9) ప్రొసెస్ సర్వరులు సబ్‌జడ్జీలు, జిల్లామునసబులు యిండ్లవద్ద ప్రైవేటుగార్డుగా యుండరాదని హైకోర్టువారు ప్రభుత్వపు రూల్సు పంపియుండగా రూల్సుకు వ్యతిరేకముగా జూడిషియరీ ఆఫీసర్లు ప్రొసెస్ సర్వరులను ప్రైవేటుగార్డులుగా వాడుటను ఆపుచేయుచున్నారని సభవారు హైకోర్టువారిని ప్రార్థించుచున్నారు. (10) అమీనా ఉద్యోగముల ఖాళీలలో ప్రొసెస్ సర్వరులలోని సీనియర్ మెంబర్లను అప్పాయింటుచేయవలెననియు, జూనియర్ మెంబర్లను, బయటివారిని అప్పాయింటుచేయరాదని అధికారులకు ఉత్తర్వుల పంపవలెనని హైకోర్టువారిని ఈ సభవారు కోరుచున్నారు. (11) ఈ మహాసభ అధ్యక్షులు, ప్రారంభకుల అధ్వర్యమున ప్రొసెస్ సర్వరులు ప్రభుత్వముపద్దస, హైకోర్టుపద్దస రాయబారము వెళ్లుటకు తీర్మానించవలెనని. (12) యుద్ధసమయములో మద్రాసు గవర్నరుగారి యుద్ధనిధి సహాయార్థము, ప్రొసెస్ సర్వరుల యూనియనులను నాటకములు మొదలగు ప్రదర్శనము జర్పి ద్రవ్యము వసూళ్లుచేసి, ఆ ద్రవ్యమును సెంట్రల్‌కమిటీకి పంపుటకును, సెంట్రల్‌కమిటీవారు గవర్నరుగారి యుద్ధనిధికి జమకట్టుటకు మహాసభవారు అనుమతించుచు తీర్మానించిరి. (13) ప్రొసెస్ సర్వరుల సెంట్రల్ కమిటీ 1941-42 సంలోనికు రాజమండ్రిలో పండుటకు సభవారు తీర్మానించిరి.

ఈదిగువ మెంబర్లు 1941-42 సం. మునకు సెంట్రలు కమిటీ కార్యనిర్వాహకవర్గమునకు యెన్నుకొనబడిరి. శ్రీయుతులు వి. తాతయ్యగారు (అధ్యక్షులు) జమాల్ మహమ్మద్ హుసేన్ (ఉపాధ్యక్షులు), కె. లోకనాథం (జనరలు సెక్రటరీ), డి. ఆదినారాయణ (సహాయకార్యదర్శి) యస్. సీతారామయ్య (కోశాధిపతి). యితర సభ్యులు 1. యం. కోటేశ్వరరావు 2. రాజాషెరీఫ్ 3. బి. నారాయణ 4. కె. సుబ్బారావు 5. బి. రాఘవయ్య 6. బి. వి. నారాయణ 7. యస్. కొండయ్య 8. డి. సుబ్బారావు 9. ఉస్మాన్ షెరీఫ్ 10. వి. సుబ్బారావు.

* * *

స్వాగతోపన్యాసము

శ్రీ తాతా గణపతి గారు తమ స్వాగతోపన్యాసమును దీక్షాదివిక్షముగ జెప్పిరి. మచిలీపట్టణ చారిత్రక ప్రఖ్యాతినిగురించి వివరించిన పిదప నిట్లు చెప్పిరి:—

ఈ ప్రొసెస్ డిపార్టుమెంటువారి కష్టములను గుర్తించి నేను విపులముగా చెప్పదలచుకొన్నచో సభాధ్యక్షులు సభాప్రారంభకులు నిర్వర్తించవలసిన విధిని అనవసరముగ నా పై వేసుకొనినవాడ నగుదునేమో నని సంశయించుచున్నాను. ఈ ప్రొసెస్ సర్వర్లు తమ విధులను సమర్థవంతముగను, సమర్థతతోడను నిర్వహించుటకు అనే కాటంకములను లోనగుచున్నారనుట నిర్వివాదాంశము. న్యాయస్థానమునకు వచ్చు ప్రజలును, కోర్టువారును వారియందు కొన్ని దోషములను జూపించినచో ఈ బాధ్యత నైతికముగా మనము వారియందు వేయజాలము. పదునాలుగు రూపాయల జీతములో నెల కిరువది దినములు నెలపూర్తికు ఒక్కొక్కప్పుడు నూరు, నూటనాలుబది మైళ్లకుకూడా ప్రయాణము చేయుచు వీరు తమ పెద్దకుటుంబములను భరింపగలగడ ప్రభుత్వమువారు రెట్లు ఆశించుచున్నారో అది ఆశ్చర్యకరమైన విషయము. మూలమూలలకును ప్రయాణసౌకర్యము లభివృద్ధిపొందిన యీరోజులలో వీరు కాలినడకతో ప్రయాణము చేయవలెనని మనము శాసించుట అంతయు క్రమము కాదనుకొంటిమను. ఈ దూరమును ప్రొసెస్ సర్వర్లు రైలులోనో బస్సులోనో ప్రయాణము చేయబూనుకొన్నాడా అతని జీతపు మేమూలకువచ్చునో? పోనీ ఈ దూరమంతయు నతడు కాలినడకతోనే వెళ్ళవలెనన్న ఆదియెంత కష్టతరమైన విషయమో నేను చెప్పబనిలేదు. ఇట్టి సందర్భములో వీరి జీతముల స్కేలును హెచ్చించి, ప్రయాణపు ఖర్చులిచ్చి బత్తాలిచ్చి వీరి కష్టములు గట్టెక్కించుట ప్రభుత్వమువారి పనియైయున్నది. ఇక రెండవ విషయము. కోర్టు ఆఫీసర్లయొక్క ప్రధానమైన విధులు వీరు నిర్వహించుచున్నను, అధికారమునకు సంబంధించిన పనులు చేయుచున్నను వారిని ప్రొసెసు ప్యూనులని పిలుచుటయును, అనిరాయబడిన బిళ్ళలతో డవాలులను ధరింపజేయుటయును విచిత్రమైయున్నది. ఇది 'బైటిల్' అనిగాని లేక ఫుల్లోక్ యింకుక గౌరవముతోకూడిన పదమునకు మార్చుటగాని చెంటనే చేయబడవలెను. ఇదెప్పుడో జరిగియుండవలసినది. చదువుకొని, తెలివితేటలతో, సమర్థతతో గౌరవనీయమగు పనుల నెలవేర్చుచున్న వీరు 'ప్యూనులు' అనబడుట కర్హులని నాకు తోచుటలేదు. జీతములు మొదలగునవి వృద్ధిచేయుటవలన ప్రభుత్వమువారికి వ్యయము కొంచె మెక్కువ కావచ్చును కాని దీనివలన ప్రజలకును, కోర్టులకును, వీరికిని కలుగు లాభముల గమనించినచో నిది యత్యల్పమని చెప్పవలెను. ఈవిషయమును గౌరవనీయులగు అధ్యక్షులును సభాప్రారంభకులును విపులముగా నర్చింతురనియు వారి పరిపూర్ణానుభవమును పురస్కరించి ఉపయోగించి వీరియుద్యమమును జయప్రదము చేతురనియు నమ్ముచు నీ విషయ మింతటితో విరమించుచున్నాను.

* * *

శ్రీ కనకపల్లి సంజీవరావునాయుడుగారి ప్రారంభోపన్యాసము

న్యాయశాఖయొక్క నిర్వాహకభాగమైనటువంటి యీ ప్రొసెస్సు యెస్టాబ్లిషుమెంటు అనునది న్యాయశాఖవలె దానియంత ప్రాముఖ్యత గల్గినటువంటిదై యున్నది. సివిలు న్యాయభాగము దాని యొక్క కార్యనిర్వాహకుల ప్రమోదకత్వము మీదనే యెక్కువగా ఆధారపడియున్నది. కార్యనిర్వాహకులు యెంత యెక్కువగా ప్రయోజనకారులుగా నుందురో సివిలు కోర్టుల యొక్క పురోగమనమందు ప్రజలకు అంత యెక్కువ నమ్మకము కల్గుచున్నది.

అయ్యలారా! నేను యిప్పుడు చెప్పినటువంటి పుద్దేశమును సివిలు జస్టిసుకమిటీవారు కూడా సంపూర్ణముగా ఆమోదించినారని నేను మీకు దృఢముగా జెప్పగలను. యిదియును గాక న్యాయస్థానములయొక్క సమస్థత మరి న్యాయము, యెంతవరకు అవసరమో, ప్రొసెస్సులు తృప్తికరముగా జారీకావడమును కూడా అంతవరకే అవసరమని పై జెప్పిన సివిలు జస్టిసుకమిటీవారు తమ రిపోర్టులో నివేదించారు.

నేను మీ డిపార్టుమెంటుతో సంబంధము కలిగిన నాటినుంచి నేటివరకుకూడా మీరు చాలాయెక్కువగా పుపేక్షించబడిన వారనియే నేను భావించుచున్నాను. మీకు కలిగినటువంటి అన్నికష్టములు శ్రీ హైకోర్టువారునూ, శ్రీ గవర్నమెంటువారునూ యెక్కువ దయతో ఆలోచించదగినవిన్నీ న్యాయమైనవిగానున్నూ వున్నవి. మరిన్నీ, మీ వేదుకోలు లన్నియు అరణ్యరోదనము లైనవని చెప్పటకు నాకు చాలా వ్యసనకరమైయున్నది. అయినప్పటికీ చాలా స్వభావములు గల్గి హృదయము గలవారని ప్రసిద్ధికెక్కిన మన ప్రస్తుతపు మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిసు సర్ లయినలు లీచి గారున్నూ, గవర్నరుగారైన సర్ ఆర్థరుహోప్‌గారున్నూ మీ కష్టములను తీర్చగలరు.

మీయొక్క కష్టసుఖము లన్నియు బాగా తెలియపరచి పై అధికారుల ఆలోచన నిమిత్తం ఘనసంగతులను వారిముందు పెట్టుటకు యిదియే సరియైన తరుణముగానున్నది. వారు మిక్కిలిదయ, సానుభూతి గలవారైనందువల్ల వారిచేతిలో మీ భాగ్యము బాగా నుండగలదని చెప్పుటకు నా కెంతమాత్రమున్నూ సందేహములేదు.

ఇదేసందర్భమందు నేను మీకు మరియొక్క సంగతి చెప్పుటకు చాలాఅవసరమైయున్నది. అదేమనగా—బెంగాలు మరియు బొంబాయి రాజధానులలో ప్రొసెస్సు సర్వర్లకు యింతకంటె యెక్కువ జీతములు అనగా రూ 20 లగాయతు 40 రూపాయలకు యిచ్చుచున్నారు. ఆ రాజధానులయందు సదరు విధమైన యెక్కువ జీతములు యితర వుద్యోగ సంబంధమైన అనుకూలతలు నున్నూ వుండుటచేత ఆ రాజధానీలలో ప్రొసెస్ సర్వర్లు యెక్కువ నిపుణతతో పని చేయుచున్నారని చెప్పుటకు సందేహము లేదు. మన రాజధానిలో ప్రస్తుతము వున్నటువంటి పరిస్థితులను పరీక్షించి చూచినప్పటికి కూడా యీ డిపార్టుమెంటులోని వుద్యోగస్థులు యితర డిపార్టుమెంటులోని వుద్యోగస్థులకంటె చాలా అధోగతిగా వున్నవని నాకు కనపడుచున్నవి. యిచ్చుటి రిసెన్యూ బంద్రోతులు, పోలీసుకానిస్టేబిల్సు, రిసెన్యూ ప్రొసెస్ సర్వర్లుకూడా యెక్కువ జీతములున్నూ, ట్రావిలింగు అలవెన్సులున్నూ, పెన్షను పుచ్చుకొనునప్పుడు సగము జీతమున్నూ పొందుచున్నారు. మన సివిల్ కోర్టు ప్రొసెస్సుసర్వర్లు నారికంటె తక్కువ వేతనములు పొందుటలో వూహించుటకు నేమాత్రమున్నూ కారణము కనుపించుట లేదు.

నాకు అధికారులతో సంబంధము కలిగి నంతవరకూ నా అనుభవమునుబట్టి మీరు సుభ్యము గా—

1. జీతము, 2. పెన్షను, 3. ప్రమోషను, 4. ట్రావిలింగు అలవెన్సు అను యీ నాల్గు ముఖ్యమైన విషయములను గురించియే మీరు మీ ప్రయత్నములను సాధించవలె నని మీకు నేను బోధించుచున్నాను. అట్లు చేయుటవల్ల పై అధికార్లు ఆ నాల్గు అంశములనే బాగుగా విచారించగల రని నానమ్మకము. అటుగాకుండా చిన్న పెద్ద అన్ని విషయములను గురించి మీరు ప్రయత్నము చేసినయెడల ముఖ్యమైన విషయములు వెనుకబడిపోయి మీకు యేమాత్రము వుపకారము జరుగ దని నా నమ్మకము.

* * *

బి. నారాయణస్వామి నాయుడుగారి అధ్యక్షోపన్యాసము

నాకు చెన్నరాజధాని సివిలుకోర్టుల ప్రొసెస్సు సర్వరుల సంఘమునకు అగ్రాసనాధిపత్య గౌరవమును కలుగజేసినందుకు, సదరు సంఘమునకును, సదరు ప్రొసెస్సు సర్వర్ల 16 వ మహావేశముయొక్క ఆహ్వాన సంఘ సభ్యులకును నాయొక్క హృదయపూర్వక వందనములు అర్పించుచున్నాను. ఈరోజున కలిగిన ఉత్సాహములోనే, గత 16 సంవత్సరముల నుంచి ఈ సంఘముపడిన పాట్లకు ఫలితమేమియు కానరానందువలన ఈ సంఘోద్దేశ్యములు సాఫల్యత నొందుటకు ఇంకను గట్టి ప్రయత్నములు సల్పవలెనని చెప్పుటకు కలిగిన నిరుత్సాహము కూడా అట్టి ఉత్సాహములోనే ఇమిడి యున్నది.

ఈ సంఘము 16 సంవత్సరముల క్రింద ప్రారంభింపబడి నప్పటికి మొన్న మొన్ననే అనగా 9-8-37 సంలో రమన రిజిష్టరు కాబుటవలన ఆ సంఘముయొక్క అభివృద్ధి చాలా మందముగా నున్నదని కనబడుచున్నదే యున్నది. మద్రాసు ప్రెసిడెన్సీలో జుడిషియల్ డిపార్టుమెంటులో ప్రస్తుతం పని చేయుచున్న సివిలుకోర్టు ప్రొసెసు సర్వర్లందరిని తమ సంఘములో మెంబర్లుగా చేర్చుకొనే యుద్దేశ్యముతో సందరుసంఘము ప్రారంభింపబడినది. ఈ సంఘమెంబరుయొక్క చందా రు. 0-4-0 లు నియమింపబడుటయే దానియొక్క ఆర్థిక బీదరికము నిరూపించుచున్నది. 1933 సంవత్సరం మద్రాసు బడ్జెటు ప్రకారము మన రాజధానిలోని యావన్మంది ప్రొసెసు సర్వర్ల సంఖ్య 6333 గా కనపడుచున్నది. వ్యాజ్యముల సంఖ్య తగ్గుటవలన నేమి, తదితర కారణములవల్ల నేమి గత సంవత్సరమున మామూరు 1000 మంది వరకు రిటైరుమెంటువల్ల తగ్గింపబడినది. యీ ప్రొసెసు సర్వరు చేయవలసిన పనులు, మరియు వారి భాగ్యతలు, వారి జీతములను గురించి, చూడానుగురించి చేయవలసిన పనులయొక్క విశుద్ధతను గురించిన్నీ, బోధచేయు నుద్దేశ్యముతో స్థాపింపబడిన యీ సంఘము 1935-1936 సంవత్సరములలో 2284 సరువరకు అభివృద్ధి నొందియుండి నీ, సంవత్సరమునకు చందా రు 0-4-0 లు అయినప్పటికిన్నీ క్రమముగా క్షీణదశలోనే యున్నది. వారి జీతములు, చూడా మొదలగు యితర విషయములను గురించి వారియొక్క ప్రయత్నములు ఎంతమాత్రము ఫలోన్ముఖము కాకపోవుటయే సదరు క్షీణదశకు ముఖ్యకారణ మని నా అభిప్రాయము. ఉపన్యాసారంభమున ఈ కాన్ఫరెన్సుయొక్క అగ్రాసనాధిపత్యము ఈరోజున గౌరవనీయ మని యెంచినను 6000 మందియొక్క కష్టసుఖములతో కూడుకొన్నటువంటి నీ ఛారియొక్క జీతములస్థితిగతులను గురించిన్నీ వెంటనే సాధ్యమగు ప్రయత్నములు చేయవలసి బాధ్యతగలదైయున్నది. అట్లుగా తను ప్రయత్నములు చేయనియెడల ఇంతటి గొప్ప సంఘముయొక్క అసంతృప్తి గౌరవనీయము కాని యితరమార్గములనుండి బహుట పడుటకు చెడుత్రోవలు త్రొక్క వలసి వచ్చునని నేను చెప్పుటకు ఇదియే కారణము.

అర్జీలుపెట్టుకొనుట, స్వయముగా పోయి అధికార్లను సందర్శించుటకు మొదలగు అనేకమైన ప్రయత్నములు యీ 16 సంవత్సరములుగా జరిపినప్పటికి యీ సంఘముయొక్క సామాన్యకోరికలు సహితము పొందలేకపోయి రని ప్రథమముననే చెప్పియుంటిని. ఉదాహరణముగా, వీరికి ట్రావిలింగు అలవెన్సులు, బత్తెములను గురించి విచారితము. ప్రొసెస్ సర్వర్లయొక్క ముఖ్యమైన పని యేమనయెల్లప్పుడు ప్రయాణముచేయుటయే. ఒక్కొక్కప్పుడు, అతను 150 మైళ్ళదూరకు కూడా ఒక ట్రిప్పులోనే ప్రయాణము చేయవలసివచ్చును. అట్టి ప్రయాణములలో అతను మాత్రము తిండి తినవక్కరలేదా! కాళ్లుండి నడవనప్పటికి అతనికి వచ్చు 14 లేక 15 రూపాయలు జీతము అతని ప్రయాణములయందు భళ్ళుభుర్రులకైనా సరిపోవుచున్నదా! లేక అతను యెవరివల్లనైనా ఉచితముగా భోజనము సంపాదించుకొనగలుగుచున్నాడని భావించవలసినదే నా! ఈలాటి అభిప్రాయములు పడినయెడల ఒక కరణము, ఒక రెవిన్యూబోర్డు మెంబరుకు తెలిసిగా యిచ్చినట్టి సమాధానము నాకు స్ఫురణకు వచ్చుచున్నది. అది యేదియన "మీరు గ్రామస్థులవల్ల మామూళ్లు పొందుచున్నారుగదా! అట్లు పొందిన మీరు గవర్నమెంటు వారివల్ల పొందు వేతనము తక్కువయని యెందుకు చెప్పవలయును" అని అడుగగా ఆకరణము యీవిధముగా సమాధానము చెప్పెను. "అయ్యా! తమరు గ్రామకరణము మామూళ్లను పట్టవచ్చునని ఆర్డరు దయచేయించిన యెడల నేను, నాజీతము సహితము వరులు కొనుటకు సిద్ధముగా నున్నాను." అట్టి తలంపులు నాకరీయొక్క గౌరవచిహ్నము సమూలముగా నాశనము చేయునని నిన్నీ మర్యాదగా కాలము గడుపువారికి

(3 వ పేజీ చూడుడు)



చందనము

సౌందర్యదాయక తైలము

చందనతైలములోను, చందనగంధములోను ఉన్న సౌందర్య వృద్ధికరగుణములు మహాకవి కాళిదాసు కాలమునుంచి ప్రసిద్ధికెక్కినవి. ఆయన ఆచందనగుణములను వర్ణించుచు చక్కని శ్లోకములను రచించినాడు. చందనతైలములోని అధిక పరిమళము, ఆధునిక స్త్రీకి అతిఅధికమగుటవలన ఆమె 'మైసూరు శాండల్ సబ్బు'ను ఉపయోగించి తనచర్మమును సౌందర్యవంతముగా చేసుకొనగోరును.

మైసూరు

శాండల్ సబ్బు

"పరిశుద్ధతకు ప్రసిద్ధమైనది చందనమే"

B-4. T L. దక్షిణ ఇండియాకు సోల్ ఏజెంట్లు:—మెసర్సు బెస్ట్ అండు కో. లిమిటెడ్., మద్రాసు.

ఆరోగ్యమున ఇంద్రజాలము



జీవశక్తిని, బలముల నొసంగి, అంటువ్యాధులనుండి కాపాడుకొనుశక్తి నొసంగ[illegible]

సరియైన ఆరోగ్య భాగ్యము ననుభవించుటకు విటమినుల సప్లయ[illegible] అవసరమని డాక్టర్లు మనకు చెప్పుచుందురు. అంటువ్యాధుల పోనొట్టుటకు ఏ విటమిన్, జీవశక్తి నిర[illegible]మునకు ప్రకాశవంతమైన డి విటమిన్ మీకు చాల అవసరము. ఈ విటమినులు సాధారణ ఆహారముతో నేర్చవలసియున్నది. కాని శాస్త్రపరిశోధనవలన క్రూక్సు హాలిబట్ ఆయిలులోని విటమినులు ద్వారా యీ ఆరోగ్య ఇంద్రజాలము నొసంగగల్గి యున్నది. క్రూక్సు హాలిబట్ ఆయిలు చిన్న చుక్కలో శ్రేష్ఠమైన కాడ్ లివర్ ఆయిల్ కన్న ఏ విటమిను 80 రెట్లును, డి విటమిన్ 30 రెట్లును అధికముగ చేరియున్నది. నేడే క్రూక్సు హాలిబట్ ఆయిలును సేవింపుడు. 25 కాప్‌స్యూల్సు గల సీసాలలోను, లేదా పూర్తి మోతాదు గల చాక్లెట్ పొదుగబడిన టాబ్లెట్సుగను, లేదా ద్రవరూపమున దొరుకును.

విటమిన్ బలము నిర్నీత ప్రమాణము, పూచీలతో గూడియున్నది.

హాలిబటువారి ఉత్పత్తులు మరి నాలుగు కూడ గలవు: హాలిమాల్టు, హాలి సిట్రాల్, హాలి కాల్సిన్, హాలిడెక్సాల్. క్రూక్సు హాలిబటు ఉత్పత్తులన్నియుగూడ వాడుకొను వారికి చేరకముందు ఎవరి చేతులోను తాకబడదు.

CROOKES'

PURE HALIBUT

'COLLOSOL' OIL BRAND (Regd.)

ప్రతినిత్యము మోతాదు పుచ్చుకొని సంవత్సరము పొడుగునను ఆరోగ్యముగ నుండుము.

ది క్రూక్సు లేబొరేటరీస్ (బ్రిటిష్ కొలాయిడ్సు లిమిటెడ్) పార్కు రాయల్ లండన్ ఇంగ్లాండు. బొంబాయి: 10, గ్రహామ్‌రోడ్, వెల్లింగ్టన్ స్ట్రీటు. 1. B. 8

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

బ్యాంకువారు హెడ్ ఆఫీసులోను ఇండియా బ్రాంచీలయందును

రు 10,000/- లు అంతకు మించిన

సీజన్ డిపాజిట్లు

దిగువ విధముగా తీసికొందురు.

3 నెలలకు	సంలకు	2½%
4, 5 నెలలకు	,,	2¾%

భారతదేశమును కాపాడుటకు డిఫెన్సుబాండ్లు కొనుడు.

చేనేత పరిశ్రమ

(*)

అ. భా. పద్మశాలి అష్టమ సభ

శ్రీ పెండెం వెంకట్రాములు ప్రారంభోపన్యాసం

(నిన్నటి తరువాయి)

పునరుద్ధరణ

భారతదేశమునందు చేనేతపరిశ్రమను పునరుద్ధరించుటకు 1901 సం॥ మద్రాసులో సర్ పిట్టి త్యాగరాయశ్రేష్ఠిగారు ప్రారంభించిరి. వీరి ప్రోత్సాహముతో మదరాసు ఆర్టు స్కూలు సూపరింటెండెంటు "చాబెర్టన" గారు స్టైమటల్ మగ్గమును తయారుజేసిరి. ఇదేసంవత్సరము ఈస్కూలులో ఒకమగ్గమును స్థాపించి నేసిచూచిరి. చాలవ్యయప్రయాసముగా నున్నదని కనిపెట్టిరి. 1903 సం॥ తిరువల్లిక్కేణిలోగల అంజుమాన్ బిల్డింగులో ఈ మటల్ మగ్గముల నేర్పాటు జేసి ప్రజలలో ప్రచారమునకు దెచ్చియుండిరి. ఇందులకు మద్రాసు ప్రభుత్వము వారు పూర్తిగ ప్రోత్సాహ మిచ్చుచుండిరి. ఇదంతా ఆంగ్లేయ వ్యాపారులకు చాల కష్టముగా నుండి ఇంగ్లండునకు రాయబార మంపియుండిరి. అప్పటి ఇండియా కార్యదర్శి లార్డు మార్లే 1910 సం॥ జూలై 29 వ తేది చేనేతపరిశ్రమాభివృద్ధిని రద్దుపరుచు ఆర్డరును పాసుచేసెను.

అ. భా. చరఖాసంఘం

1925 వ సం॥ చేనేతపారిశ్రామికులకు నూత్న సంవత్సరము, ఈ సంవత్సరము గాంధీ మహాత్ముని ప్రోత్సాహముతో భారత జాతీయ కాంగ్రెసుపక్షమున 27 లక్షల రూపాయలు పెట్టుబడిగల కద్దరు పరిశ్రమశాఖను ప్రత్యేకముగా నేర్పాటుజేసియుండిరి. మరియు రాట్నము, మగ్గము అను చేనేతచరిత్ర గల గ్రంథమును గూడ వెలువరించియుండిరి. ప్రొఫెసరు యస్. డి. రంగాగారు యీ సంవత్సరము దక్షిణభారత చేనేత పారిశ్రామికసంఘము నేర్పాటుచేసి రెండువత్సరములు ప్రచారమును జరిగించి "ది యకనామిక్సు ఆఫ్ హాండులూమ్ ఇన్ సౌత్ ఇండియా" అనుచేనేత పరిశ్రమ ఆర్థికశాస్త్రమును రచించియుండిరి.

ఇదే సంవత్సరము భారత ప్రభుత్వమువారు సాగించిన టారిఫుబోర్డుయొక్క విచారణతోబాటు చేనేత పారిశ్రామికుల కష్టనష్టములు, ఈ పరిశ్రమయొక్క దుస్థితిని విచారించి నివేదికను వెలువరించి యుండిరి ఇన్నిప్రోత్సాహములు గలిగినను చేనేత పారిశ్రామికులు వారి వ్యాపారార్థులు గాఢ నిద్రనుండే మాత్రము మేల్కొనలేదు.

1931 వ సంవత్సరము బొంబాయి కాన్పిలందు చేనేత పరిశ్రమ రక్షణ తీర్మానము అధికసంఖ్యాకుల ఆమోదముతో తీర్మానింపబడినది. 1933 సంవత్సరం జరిగిన జపాను ఇండియా వర్తక రాయబారముల సమావేశమునందు చేనేత పరిశ్రమ రక్షణార్థమై కట్టమ్ము రివిన్యూనుండి సం॥ కి 5 లక్షల రూపాయలు చొప్పున అయిదు సంవత్సరముల వరకు నిచ్చుటకు తీర్మానింపబడినది 1930 వ సం. కాంగ్రెసువారు గావించిన విదేశవస్త్రముల బాయికాట్ వలన 40 కోట్ల రూ. వాణిజ్యము తగ్గినది. ఈ తగ్గుదలను చేనేత పారిశ్రామికులు అనాయాసత్వముచేత ఆక్రమింపలేకపోయినారు. ఇదంతా స్వదేశీ మిల్లులవారే స్వాధీనము చేసుకొనియుండిరి.

ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘం

1936వ సం. హిందూదేశమున కంతటికిని తొలుతొల్త ఆచార్య రంగాగారి ప్రోత్సాహముతో ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘ మేర్పడినది. తదుపరి అనేక రాష్ట్ర సంఘము లేర్పడి గొప్ప ఆందోళన గావించియున్నారు. 1937 వ సం. కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించినతరువాతి చేనేత పరిశ్రమ రక్షణము నగూర్చి కొన్ని రక్షణమార్గములు ప్రారంభించియుండిరి.

చేనేతపరిశ్రమకు రక్షణ

1938 వ సం॥ మద్రాసు మంత్రులు ఒక నివేదికను తయారుజేసి కేంద్రప్రభుత్వమున కంపియుండిరి. దానిలో ముఖ్యమైన విషయము, చేనేత పరిశ్రమరక్షణకోసరము మిల్లులలో కొన్ని నంబర్లు నేయకుండా మినహాయింపవలెను. ఇందులకు ప్రత్యేకరక్షణలు కేంద్రప్రభుత్వమువారు అమలుజరుపవలె నని గలదు. ఈ నివేదిక ఫలితే మీనాడు కేంద్రప్రభుత్వము ద్వారా గొప్పకార్యము సాగింపబడుచున్నది. ఈ నాడు కేంద్రప్రభుత్వము పక్షమున పి. జె. థామస్ గారి అధ్యక్షతను జరుగుచున్న విచారణసంఘమునకు పునాది శ్రీమాన్ రాజగోపాలాచార్యులుగారి నివేదికే నని తెలుసుకొనవలెను.

మహాత్మునకు జోహారు

గాంధీమహాత్ముడు చేనేత పరిశ్రమను పునరుద్ధరించుట కవతార మెత్తిన పురుషోత్తముడు. రాటను వడుకుటయేగాక చేతనూలుతో వస్త్రములు గూడ నేసియుండెను. ఇందుచేత ఈయన చేనేత పారిశ్రామికుడనుచున్నాడు. ఈ మహాత్మునకు జోహారు లర్పించుచున్నాను.

ప్రముఖుల అభిప్రాయాలు

జవహరిలాలుగారి కార్యములు ఇవి:— "చేనేతపరిశ్రమయొక్క చరిత్రయే భారతదేశముయొక్క చరిత్ర. ఈ పరిశ్రమ అత్యున్నత స్థానములోనున్నపుడు ఈ దేశముగూడ ఇతర దేశములన్నింటికన్న హెచ్చు నాగరికతతో ఉన్నత స్థానమునందుండెడిది. ఈ పరిశ్రమ క్రమముగా సన్నగిలుచూచుండగా ఈ దేశముగూడ క్రమక్రమముగా సన్నగిలుతూ వచ్చినది. ఈ పరిశ్రమకు దీనిపై ఆధారపడియుండునారికిని రక్షణతప్పకుండా అవసరము. స్వరాజ్యమువచ్చినతరువాత యంత్రపరిశ్రమ వ్యాప్తిజెందినవనుకూడ ఈ చేనేతపరిశ్రమ నశించదు. నశించినచో అప్పుడైనదేశీయ ఆర్థికజీవనమునకు ఇక్కట్లుకలుగును."

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి వాక్యములు ఇవి:—చేతిమగ్గములకు మహాదాపత్తు సంభవించేటట్టు కనపించుచున్నది.....అందుచేత నూలు మరూలైనగాని చేమగ్గముమీద నేసేవారియొక్క వృత్తిని మనము సంరక్షించాలి."

ఆచార్యరంగాగారి వాక్యము లివి:— చేనేతపరిశ్రమను పునరుద్ధరించుటకు ఈ పారిశ్రామికులు తయారుచేయు వస్త్రములు అనగా సాటిన్, డ్రిల్లు, సాదా మొదలగునవి పరిశ్రమయందు గల జనులసంఖ్యనుబట్టి వీరు నేయవలసిన ప్రతిరకము; గుడ్డమొత్తము; పోటీ పద్ధతితో జనులసంఖ్యనుబట్టి పనిని విభజింపవలెను.

టంగుటూరి ప్రకాశంపంతులుగారి వాక్యములు ఇవి:—"ఇండియాలోమల్లి ప్రతిగ్రామములోను ప్రజాపరిపాలనా సంఘములేర్పడి ప్రతియింటిలోను రాట్నాలు, మగ్గములు ఎల్లప్పుడు పనిచేయడం జరిగితే దేశంలో బట్టలమిల్లు లన్నింటిని యజమానులుతమంతటతామే మూసివేస్తారని ఘట్టినమ్మకము నాకున్నది. అని మహాత్ముడు తెలిపినవిషయము అసాధ్యంకాదు. కాంగ్రెసువారు మల్లి మంత్రిపదవులను స్వీకరిస్తే దీనిని నెరవేర్చి చూపించడానికి సర్వశక్తులు వినియోగిస్తారు. నేను మల్లి మంత్రిగాఉన్నా ఉండకపోయినా దీనిని కొనసాగింపడానికి యిదివరకే దృఢసంకల్పంచేసి వున్నాను." ఈ విధముగా చేనేత పరిశ్రమను పునరుద్ధరించుటకెన్నో మార్గములు గలవు. ఈ పరిశ్రమయందాధారపడి జీవించుచున్న పారిశ్రామికులలోను వ్యాపారులలోను రగిన సంచలనమేర్పడేదు. చాల కొద్దిమంది మాత్రము అభిమానము విడువలేక పాటుపడుచున్నారు. చేనేత సంఘములద్వారా చేయగల కార్యము నూరింట పదిపాళ్లు గూడ జరుగలేదు. ఇంకా తొంబదిపాళ్లు జరుపుటకెంత ఆర్థికబలము అంగబలము గావలెనో వేరుగా తెలుపనక్కరలేదు. క్రమశిక్షణగల చేనేతసంఘముల ద్వారా తీవ్రమగు ఆందోళన గావింపవలెనని కోరుచున్నాను.

కడవాక్యము

ప్రపంచములో సర్వమానవులచేత పొగడ్తలు గాంచిన చేనేత పరిశ్రమ నేడు పరిపాలకుల నిరాదరణచేత నీరసించినది. ఇందువలన ఈ పారిశ్రామికులు దినమునకు 14 సం॥ కష్టపడి పనిచేసినను నూరింటతొంబదిమందికి దినము 1-కి 0-4-0 గూడా గిట్టుటలేదు. ఈ నాలుగణాలతో అయిదారుగురు గల వీరి కుటుంబమంతా జీవింపవలసియున్నది. 150 సం॥ నుండి స్వదేశి విదేశిమిల్లులతో తీవ్రముగా పోరాటము చేయుచున్నందువలన వీరి ఆర్థికశక్తులు పూర్తిగా నశించినవి. ఈపోరాటమందు మునిగియున్న ఒకకోటిమంది చేనేత పారిశ్రామికులీ నాడు జయమును పొందనున్నారు. భారత సోదర సోదరీమణులందరు ఖద్దరు లేక చేనేతవస్త్రములను తప్పక ధరించుచు యీపారిశ్రామికుల విజయమునకు తోడ్పడవలెనని ప్రార్థించుచున్నాను. ప్రాచీన భారతవర్ష సంపదకు పునాదియైన చేనేతపరిశ్రమను భారత ప్రజలందరు కాపాడితే ఈపరిశ్రమ జాతీయ పరిశ్రమలలో ప్రధానమై కోట్ల కొలది గ్రామవాసుల నిరుద్యోగమును పోగొట్టి సుభిక్షముగ జీవింపజేయ గలిగినట్లే ఆచంద్రార్కము స్థిరస్థాయిగా వర్ధిల్లగలదు

కడపలో అగ్నిప్రమాదము

మే 25:—

నిన్న రాత్రి 9 గంటల సమయమందు కడపకు నాలుగుమైళ్ల సమీపములో చిన్నమాచుపల్లె గ్రామంలో దాదాపు 60 కొబ్బరి, గడ్డివాములు అగ్నిప్రమాదముచే కాలినవి. చాలా నష్టము కలిగెను. పశువులకు గాని, మనుష్యులకుగాని ప్రమాదము కలిగి యుండలేదు. (స్వ. వి.)

'దేశసంఘ గౌరవముల నిలబెట్టుడు'

(౫)

ఆర్యవైశ్యులకు కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారి సూచన

ఆర్యవైశ్య మహాసభ యధ్యక్షుని కపూర్వసన్మానము

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, మే 23:—

ఇటీవల నెల్లూరులో జరిగిన 20-వ ఆర్యవైశ్యమహాసభ కధ్యక్షులైన శ్రీ కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠి గారు, నేడు మదనపల్లెకు విచ్చేసిరి. మదనపల్లి యార్యవైశ్య ప్రముఖులు వారి కఖండస్వాగత మిచ్చిరి. సాయంత్రము 3 గంటలకు వారి గౌరవార్థము ఆర్యవైశ్యాభివృద్ధిని యుచితపత్రనాలయము లోయల్పాహారవిందు నొసగిరి.

సాయంత్రము 6 గంటలకు శ్రీ అనంతయ్య కట్టెగారి బంగళానుండి మహాసభ యధ్యక్షుని మంగళవాద్యములతో నూరేగింపుచేసి పత్రనాలయమునకు తీసుకవెళ్లిరి. అచ్చట మదనపల్లి పత్రికా విలేఖకసంఘ యుపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. పాపన్నగుప్తగారి యధ్యక్షతను కొప్పయార్యవైశ్య సమావేశము జరిగెను.

శ్రీ టి. వి. రమణశ్రేష్ఠిగారు దైవప్రార్థనజేసిన పిమ్మట శ్రీ పాపన్నగుప్తగారు సభ్యులకు సుబ్బయ్యశ్రేష్ఠిగారి నెరుక పరచిరి.

శ్రీ ఎం. నరసింహులుశ్రేష్ఠి బి. ఏ., గారు మదనపల్లి ఆర్యవైశ్య యువజనసంఘము తరఫున శ్రీ సుబ్బయ్యశ్రేష్ఠిగారికి సన్మానపత్ర మర్పించిరి.

స్థానిక ఆర్యవైశ్య యువజనసంఘకార్యదర్శి, ఓలేటి శ్రీనివాసులుశెట్టిగారు, తమ సంఘము, పత్రనాలయముండు స్థలము నెట్లు సంపాదించినదియు, వైశ్యవిద్యార్థులకు వసతిగృహము నిర్మించుటకై జేసిన ప్రయత్నములను వివరించిరి. మదనపల్లి గొప్ప విద్యాకేంద్రమగుటచే, యచట వైశ్యవిద్యార్థులకు వసతి గృహావశ్యకతను దెల్పి, యందులకై ఎల్లరును ధనసహాయమును జేయవలె నని ప్రార్థించిరి.

శ్రీ కె. సుబ్బయ్యశ్రేష్ఠిగారు తమకు మదనపల్లి ఆర్యవైశ్య లొనర్చిన సన్మానమునకు వందనము లర్పించుచు నిట్లుపన్యసించిరి.

"చెన్నరాష్ట్రమందలి యార్యవైశ్యులను, రాయలసీమవారు, మధ్యజిల్లాలవారు ఉత్తరజిల్లాలవారు, దక్షిణజిల్లాలవారని నాల్గుభాగములుగా విభజించినాము. నేను రాయలసీమవాడనై మీరును రాయలసీమవారగుటచే, నేను మీ ప్రతినిధినని జెప్పకొనుట కెంతయు గర్వించుచున్నాను. రాయలసీమనుండి ఆర్యవైశ్య మహాసభ కధ్యక్షు నెన్నుకొనుట కిదియే ప్రథమ పర్యాయము.

మహాసభవారు నాపై గొప్ప కార్యభారముంచినారు. ప్రస్తుతము నేను మూడు గొప్ప కార్యములు చేయవలసియున్నది:—

(1) రాజధానిలోనిప్రతిజిల్లా, తాలూకా గ్రామములందును కాంగ్రెసు సంఘములు లేనిచోట్ల వాటిని స్థాపించుట, అటువంటి సంఘములుండుచోట్ల వానిని బలపరచుట ఈ సంఘములలో ప్రతి యార్యవైశ్యుని సభ్యునిగా జేయవలెను. ఇందులకు గడువు 6 మాసములు మాత్రమే. మహాసభ కధ్యక్షతవహించి నందుల కీ గొప్పభారమును నేను వహింపవలసివచ్చినది. రాయలసీమ వైశ్యులందరు నాకు సాయము చేయుదురని నమ్మకముండుటచేతనే, నేనీభారము నొప్పుకొంటిని.

(2) విద్యాసంస్థలుండుచోట్ల వైశ్యవిద్యార్థులకు వసతిగృహము లేర్పరచి, బీదవిద్యార్థుల కుపకారవేతనము లిచ్చుట.

(3) ఉన్నత విద్య నభ్యసించుటకు పరదేశములకు వెళ్లు వైశ్యవిద్యార్థులకు ధనసహాయము చేయుట. ఇందులకొక సంఘ మేర్పరచి ధనమధికముగా ప్రోగుచేయవలెను. దీనికి గూడ నన్నే యధ్యక్షునిగ నియమించినారు. మా సహాయముచే పరదేశములందు విద్యార్థి చేరికొనివచ్చినవారు తాము సంపాదించినపుడు ఆ ఋణమును తీర్చవలెనుకాని దానిపై వడ్డి చెల్లింప నక్కరలేదు.

మీరు ప్రారంభించిన వసతిగృహ మింకను పూర్తిగాలేదు. మదనపల్లి గొప్ప విద్యాకేంద్రము. ఇచ్చటి కున్నతవిద్యకై వైశ్యవిద్యార్థులనేకులు వచ్చుచున్నారు. వారి కొఱకొక వసతిగృహ మేర్పరచుట యత్యావశ్యకము. కాబట్టి మీరు సాధ్యమైనంత త్వరలో దీనిని పూర్తిచేసి నాభారమును కొలత తగ్గింతురని నమ్ముచున్నాను. మీరీ పనిని ప్రారంభింతురేని ప్రొద్దుటూరు ఆర్యవైశ్యసంఘము తరఫున మేమొకగదిని యుచితముగ నిచ్చుచున్నాము.

మీరు వ్యాయామసంఘ మొకదానిని స్థాపించినారని తెలిసి నాకు చాల సంతోషమైనది. వ్యాయామము చేయగూడదని మన వారిలో నొక మూఢనమ్మకముండెడిది. ఇటీవల నట్టిభావముల కెడమిచ్చుటలేదు. ప్రస్తుతపు పరిస్థితులలో వ్యాయామముయొక్క ప్రాముఖ్య మతిశయించినది. మన యాత్మగౌరవము, దేశయగౌరవము నిలబెట్టుకొనదలచితిరా, వ్యాయామముచేయ నేడే ప్రారంభింపుడు. ఇచ్చటి వ్యాయామసంఘము దినదిన ప్రవర్ధమాన మగునని నేను దేవుని ప్రార్థించుచున్నాను."

అధ్యక్షులైన పాపన్నగుప్తగారు తమ యంతోపన్యాసమున నిట్లువచించిరి. "మనలో జ్ఞానము న్యాయింపజేయవలెను. వైశ్యులుగూడా రాజకీయరంగములో ప్రవేశించి దేశప్రతిష్ఠ నిలబెట్టవలెను. తరువాత ఎం. నరసింహులు శ్రేష్ఠిగారు, వైశ్యులలో వైకమత్యము కలుగజేయుటకును, హిందూముస్లిం సఖ్యత కుదుర్చుటకును సుబ్బయ్యశ్రేష్ఠిగారొనర్చిన సేవను ప్రశంసించిరి.

ఓలేటి వెంకటకృష్ణయ్యశ్రేష్ఠి గారు ధన్యవాదము లర్పించుటతో సమావేశము సమాప్తియయ్యెను.

బస్సు ప్రమాదము

ప్రయాణికులకు గాయములు

శ్రీకాకుళం, మే 24:—

నిన్న సాయంకాలము పళాసనుండి శ్రీకాకుళం వచ్చుచున్నబస్సు అకస్మాత్తుగా ఒకచెట్టుకు ఢీకొన్నందున బస్సులోనున్న ప్రయాణికులకు అనేకమందికి గాయములు తగిలెను. ప్రయాణికులలో సబ్ డివ్యూటీ రిజిస్ట్రారుగారు, శ్రీ బొంతా అప్పారావుగారు, అతనికుమారుడు, జిల్లా కలెక్టరుగారి క్యాంపు సుమస్తాగారు, ఒక స్త్రీకిన్నీ ఎక్కువగా గాయములు తగిలినవి. తక్కినవారికి గూడ కొద్దిగా గాయములు తగిలినట్లు తెలియుచున్నది. చెట్టుకుఢీకొని బస్సు బోర్లపడిపోయెను. గాయములు తగిలినవారిని శ్రీకాకుళం వెంటనే తీసుకొనివచ్చినారు. వారు ఆస్పత్రిలో చికిత్స నొందుచున్నారు. దీని కారణము పోలీసు వారు విచారణ చేయుచున్నారు. (స్వ. వి.)

చెన్నరాష్ట్ర సివిల్ కోర్టుల ప్రొసెస్ సర్వర్ల 16 వ మహాజన సభ

(2 వ పేజి తరువాయి)

న్యాయమగు వేతనములు యివ్వకపోవడము వారి నడవడికి తప్పక భంగపాటు తెచ్చును.

ఈ సంఘమువారియొక్క సామాన్యకోరికలు సహేతుకము ఫలించకపోవడము మెందలైన సంగతులను స్థల విస్తర భీతిచే నేనిచ్చట ముచ్చటింప తలంచలేదు. అవన్నియు ముందు జరుగబోవు కార్యక్రమమువల్ల విశదము కాగలవు. ఒక స్వల్పకోరికనైనవూ సాధించుటకు యీ 16 సంవత్సరములు కూడా చాలకపోవడమేసంగతి చాలా విచారకరమైనదనిభావించవలసియున్నది. కాబట్టి సదరు ప్రయత్నములు కొనసాగించుటకు చెట్టింపు ప్రయత్నములు చేయుట చాలా ముఖ్యము. అట్లు చేయుటవలన యెప్పటికైనను అట్టి ప్రయత్నములు ఫలోన్ముఖము లగునని నా నమ్మకము. ఒకబద్ధము నూరుసార్లు వల్లించునప్పుడు వినువారు అబద్ధమే నిజమని భావించుదురని హిట్లరు తన యుద్ధప్రచారములో ప్రచురపరచినాడు. అట్టి అబద్ధములే నిజమని నమ్మినప్పుడు నిజమునే తరుచు ప్రచారము చేసిన యెడల న్యాయముకొరకును సౌకర్యముల కొరకును ప్రయత్నించు మానవసంఘములలోని యొక భాగమునకు ఎందుకు ఫలోన్ముఖమునకు రాదు. అనగా తప్పక వచ్చితీరును.

మద్రాసు గవర్నమెంటు వారి యొక్క 22—5—40 తేదీగల ప్రొసీడింగ్సులోని యీ క్రింది వాక్యము అనగా "ప్రొసెసుసర్వర్లకు దారిభత్యము, తిండిభత్యము, యిచ్చుటనుగూర్చి ప్రస్తుతము గవర్నమెంటు వారి ఆలోచనలోనే యున్నది" అను దానిబట్టి చూడగా యిప్పుడు మీకున్న స్థితికన్న, ఉత్తమ స్థితిగతులు పొందుటకు మీరు చేయు ప్రయత్నములు మీకు తప్పక తుదకు జయమునే కూర్చునని నా ఘట్టినమ్మకము. మీరు జుడిషల్ డిపార్టుమెంటులో చాలా తక్కువ తరగతి హోదాలలో పనిచేయుచున్నవారు మీయొక్క పనులయందలి గుణాగుణములను గమనించుటయున్నూ న్యాయ పరిపాలనలోని యితర శాఖలవారు మీతో యెక్కువగా సహకారముచేయుటయు, నేటివరకును మీరు పొందనటువంటి ఫలితమును పొందగలుగుదురని మీరు జ్ఞాపకముంచుకొనవలయును.

కడసారి మిమ్ములనందరిని కోరునది యేమనగా రాబర్టు బ్రౌనింగను ఇంగ్లీషు మహనీయుడు 'రీపరు' దానియందు చెప్పినట్లు మీ సమస్త కష్టముల యందును అపజయములయందును నిరాశలయందును భగవంతుడు వైకుంఠములో ఉన్నాడనిన్నీ సర్వము న్యాయసమ్మతమనిన్నీ మీరు గమనించవలసినదిగా చెప్పుచూ విరమించుచున్నాను.

ఆర్స్

నమ్మకమైన గడియారములు

సైండింగు స్టైంపైన ఝుమ్కు, చమట చొరనీయని కాలర్ గలదు

క్రొత్త సరుకు యిప్పుడే వచ్చుచున్నది

సరియైన 15 జూయల్సు లివర్ మూమెంట్సు



Q 45. రోల్డుగోల్డు కేసు శుభ్రమైన ఉక్కుబ్యాకు రూ. 45/-

Q 42. రోల్డుగోల్డు కేసు శుద్ధమైన ఉక్కుబ్యాకు రూ. 40/-



Q 43. రోల్డుగోల్డు కేసు శుభ్రమైన ఉక్కుబ్యాకు రూ. 45/-

నేడే ఇండియాలో విలువకు శ్రేష్ఠమైన గడియారము

P. ORR & SONS Ltd.

Madras & Ootacamund.

శాస్త్రప్రపంచమును దిగ్భ్రమపరచిన అద్భుత పరిశోధన

బంగారము తులము రూ. 2/-లు

"మినర్వాగోల్డు"ను గురించి అందరు చెప్పుకొనుచున్నారు. ప్రతి పరీక్షవల్లను మంచి బంగారము బదులు శ్రేష్ఠమైనదని విశదమైనది. ఇది గీటురాయిమీద పైతము మంచి బంగారు వన్నెయే యుండును. బంగారమువలె కరిగి పోయవచ్చును. ఏమాత్రము మాసిపోదు. బంగారమువలె పచ్చగా నుండును.

దేశీయమైన సుప్రసిద్ధ వార్తాపత్రికలు దీనిని గురించి గొప్ప విమర్శనలు ప్రకటించినవి. ఒక పర్యాయము కొని పరీక్షించినవారు, మరల, మరల కొనిరి.

సయ్యద్ అహమ్మద్ హుస్సేన్, మేజస్ట్రేట్, అల్‌మోరా. 5-12-40 తేదిన ఈ విధముగా వ్రాసెను:— "మినర్వాగోల్డు" పార్సిలు చేరినది. దీనితో రు. 50/-లకు ఒక చెక్కు పంపుచుంటిని, దయయుంచి ఆ మొత్తమునకు సరిపోవు ఆభరణములను పంపవలయును."

నచ్చనిచో వైకము గ్యారంటీగా వాపసుచేయబడును.

ఒక్క తులము ఖరీదు రు.2/- 3 తుల్లు రు. 5-8/- 6 తుల్లు రు. 10/- 40 తుల్లు రు.50/- (పోస్టేజి అణాలు 8/- అధికము) 6 తుల్లకు పైన ఆర్డరు యిచ్చిన పోస్టేజి ఉచితము. రెడీమేడ్ ఆభరణములు, గాజులు జత రు. 2/- చెవులపోగులు జత రు. 3/- ఉంగరములు (బొంబాయి ఫ్యాషన్) ఒక్కొక్కటి రు. 2/- ఉంగరములు (జూయల్డు) ఒక్కొక్కటి రు. 3/- గొలుసులు ఒక్కొక్కటి రు. 12/-లు మొల్ల పుడును స్టాకులో నుండును. ఇతర యిమిటేషన్ లున్నవి జాగ్రత. చౌకధరలకు ఆకర్షణీయమైన బహుమతులకు మోసపోకుడు. "మినర్వా గోల్డు" ఒక్కటి మాత్రమే యిప్పుడున్న యిమిటేషన్ బంగారము. అది నిజమైన బంగారమునకు బదులు వాడవచ్చును.

అన్నిచోట్లను యేజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Write to:—AMERICAN MINERVA GOLD HOUSE,
Post Box No. 46 (A. P. M.) AMRITSAR.

అశ్విన్ ఎల్లరకు సులభముగా తెలియునట్లు, ఇంగ్లీషు, తెనుగు, హోమియోపతి, బయోకెమిస్ట్రీ, ప్రకృతి చికిత్సావిధానములనుగూర్చి విపులముగా వ్రాయబడిన వైద్యగ్రంథము. మూడుభాగములు కలసి రు 8-0-0 లు. తగ్గింపుధర రు 6-8-0 లు. ఒకరూపాయిని ముందుగా పంపువారికి వీ. పి. చార్జీలు వుచితము. ఎడ్రస్సు:— డాక్టర్ బ్రదర్సు, చేబ్రోలు, C/o పోస్టుమాష్టరు, తాడేపల్లిగూడెంతాలూకా॥ గోదావరి.

మాతృభాషా పజిలు నెం. 12 (రిజిష్టర్డు)

బెజవాడ.

రు. 1,500 బహుమానములు రు. 1,500

7—6—41 ముగింపుతేది 7—6—41

మా అచ్చుకూపనులు మీ గ్రామములోని మా ఏజంట్లవద్ద దొరకును. మా అచ్చుకూపనులమీద వ్రాయవలె నను నిబంధన లేదు. తెల్లకాగితములమీద గళ్లు వేసి వ్రాయవచ్చును.

1 హ	రి	2 క్ర	థ	■	3 పూ	ల	4	డ	■
రి	■		■	5 స్వ		■	త	■	6 గు
7	ర	ము	■	■	8 న	9	ము	■	రు
సు	■		10	11	■	థ	■	12 పూ	
■	13	14 మ	■	15 క		ము	■	ని	■
■	■	■	■	ము	■	■	■	■	■
16	17 ర	ము	■	■	8	19 హ	ము	■	20
■		■	21 భా		■	■	■	22	న
23	ము	■	ను	■	24	ము	■	■	ము
క	■	■	■	■	న	■	25 డు		■

నిఘంటువులు: శబ్దరత్నాకరము, శబ్దార్థచంద్రిక.

ఇందు 'ర' 'ఱ' లకు భేదములేదు. ○ అక్షరముగాదు.

ఆధారములు (అడ్డము): 1. భగవచ్చరిత్ర. 3. పూలతో కట్టినది. 5. శ్రీరామునిభార్య. 7. సూదికి దీనిని గ్రుచ్చి బట్టలు కుట్టుదురు. 8. వైద్యుడు దీనినిబట్టి కొంతవరకు జబ్బును తెలిసికొంటాడు. 10. పోస్టుబంట్లోతు తెచ్చునది. 12. పుష్పము. 13. భ్రాంతి. 15. దీనిదెబ్బ మహాఘాటు అంటారు. 16. వ్యాపారములో యిప్పటిపరిస్థితులనుబట్టి యిది ఉడిగినదని చెప్పవచ్చును. 18. దీనిని పరిపక్వంగా నుంచుకొన్నవాడే ఆరోగ్యవంతుడు. 21. సర్వసాధారణంగా దీనిని ప్రేమించనివారరుదు. 22. వర్షము. 23. దీనికాటు మహాప్రమాదమైనది. 24. కర్రతో నేసెడి ఒక వ్యాయామము. 25. వేడిలో ఎండకుకలిగే దీనిబాధ చెప్పరానిది.

ఆధారములు (నిలువు): 1. విష్ణుభక్తుడు. 2. ప్రజలు రాజునకు చెల్లించెడి ధనము. 3. శ్రీకృష్ణుడుసంపిన ఒకరాక్షసి. 4. ఏనుగుకు యిది ఎక్కువగా పెరుగును. 6. ఉపాధ్యాయుడు. 9. పురాణపురుషుల సాధనము. 11. నలభీములు—యిది చేయుటలో సుప్రసిద్ధులు. 12—యిది చేయనిచో ఏపని సెరవేరదు. 14. చేప. 17. యుద్ధము. 19. శరీరములోని ఒక అవయవము. 20. శ్రోత్రియులు దీనిని చేయనిదే భోజనముచేయరు. 21. సూర్యుడు. 23. పశువులనిమిత్తమై చొప్పతో నిర్మించునది. 24. దీనిపై కత్తులను నూరుదురు.

మాతృభాషా పజిల్ నెం. 11 కి సోల్యూషన్.

అడ్డము:—(1) మాతృభాష (3) విరసము (5) సేన (6) రసి (8) దేవి (10) తిక్కన (12) భూపతి (13) వల (15) కూరిమి (18) నీరు (20) మితి (21) లలి (25) నీరము (26) ముప్పు (27) కర్మ.

నిలువు:—(1) మాతృదేవి (2) భార్య (3) వినతి (4) సుర (7) సిద్ధు (9) ధూపము (11) నవము (14) తేనీగ (16) రిక్త (17) కోతి (19) అలత (22) విస్తరము (23) పదము (24) కూలి.

మా నెం 11 లో బహుమతులు పొందినవారి పేర్లు

మొదటి బహుమానము రు 1000 లు ఆల్‌కరక్టుగా వచ్చిన శ్రీ నిట్టల రామారావుగారు మేనేజరు, మూర్తి టూరింగు టాకీస్, పాన్నూరు.

రెండవ బహుమానము రు 250 లు ఒక తప్పుతో వచ్చిన (1) శ్రీ పోతుకుచ్చి రామచంద్రరావు, కొప్పరుపాలెము (2) శ్రీ సోమంచి సత్యనారాయణ, గొడవర్రు. ఒక్కొక్కరికి రు 125 లు సంక్రమించినది.

మూడవ బహుమానము రు 150 లు రెండుతప్పులతో వచ్చిన శ్రీ వేదాంతం సోమయాజులు, ఏలూరు (2) శ్రీ పిల్లా వెంకటేశ్వర్లు, పెద్దాపురము (3) శ్రీ వేదాంతం లక్ష్మీపతి బృందావనము తెనాలి. ఒక్కొక్కరు రు 50 లు పొందగలరు.

ఇంకా 50 మందికి ఒక్కొక్కరికి రు 2 లు చొప్పున ప్రత్యేక బహుమానము లాసంగబడెను. పేర్లకు 15-5-41 న వెలువడిన మాతృవాణిలో చూడుడు.

పై బహుమానములు ది 30-5-1941 లోపుగా సంపబడును. మా పజిలు నెం 12 తాలూకు కీసోల్యూషను, బహుమతి పొందినవారి పేర్లు రాబోవు నెం 13 పజిలు 15-6-41 మాతృవాణిలోను 20-6-41 ఆంధ్రపత్రికలోను చూడవలెను. ప్రతి 25 కూపనులకు 0-1-0 పోస్టుబిళ్లే పంపిన పంపబడును, నిబంధనలు మాతృవాణిలో చూడవలెను.

నైజాములోని పోటీదార్లకు:—పోటీలో పాల్గొనుటలో పోస్టులు స్టాంపులు మనియార్డర్లు ప్రతిబంధకములు ఎక్కువగా యున్నందున వాటికి బదులుగా మా నగదు రుక్కాలను ఉపయోగించుకొను సౌకర్యము ఏర్పాటుచేయుటకు త్వరలోనే నైజాము రాష్ట్రమంతటను మా నగదురుక్కాలను సప్లయిచేయుటకు ఏజంట్లనియమించుచున్నాము. పేర్లతోసహా వివరముల మున్ముందు ప్రకటించెడము.

మేనేజరు, మాతృభాషా పజిల్సు (రిజిష్టర్డు) బెజవాడ.

గంటల పంచాంగం

శ్రీ వృష నం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ
1941 నం॥ మే 27 మంగళవారం
మం॥ సూ-ప్ర ప 10-33 రో ప 8-48వర్జ్యం ప 2-51 మొ 3-35 కు.
శు॥ ద్వితీయ మే 28 బుధవారం
బు॥ ద్వి ప 12-21 మృ ప 10-41 వర్జ్యం రా 7-40 మొ 9-22 కు.



ఆంధ్రపత్రిక
1941 నం॥ మే 26-వ తేది
సోమవారము

నీటి సాగు పనులు

మదరాసు ప్రభుత్వపు ఇరిగేషనుశాఖ అనేక వత్సరములుగ పని చేయుచున్నను, రాష్ట్రము నందన్ని ప్రాంతములకును నీటిపారుదల సౌకర్యముల కల్పించుటకు నిశ్చితమగు నొకకార్యక్రమ మింకను గనుపిం పదు. ఈ లోటు 1939-40 సంవత్సరమునకు ప్రకటించిన పరిపాలనా నివేదికవలన మరింత ప్రస్ఫుటమగుచున్నది. చెన్నరాష్ట్రపు ప్రజల సౌఖ్యజీవితము వ్యవసాయ పరిశ్రమపై నాధారపడియున్నదని ప్రభుత్వమువా రినివేదికయం దంగీకరించిరి.

ఇంతవరకు ఇరిగేషను వర్కులపై పెట్టుబడి చేసిన మొత్తములపై నూటికి 6.25 వంతులు నికరలాభము వచ్చుచున్నది. ఇదివరకు వచ్చిన నికరలాభముల మొత్తము 33.05 కోట్లకు హెచ్చినది. ఇరిగేషను వర్కులు ఇంత లాభకరములుగ నున్నను గూడ, మొత్తము సాగులో నూటికి 20.65 వంతుల కంటె నెక్కువ భాగమునకు ప్రభుత్వమువా రింకను నీటిపారుదల సౌకర్యములు గల్పింపకపోవుట శోచనీయము. రాష్ట్రమందు గల ఇరిగేషను వర్కులలో ప్రధానమగు గోదావరీనది నీటి యందు నూటికి 6 వంతులకంటెను, కృష్ణానది నీటియందు నూటికి 7 వంతులకంటెను యెక్కువ యుపయోగింపబడుట లేదు. డెల్టాలయందలి ఎగువప్రాంతములలోనే చాలభాగము నీటిపారుదల సౌకర్యములు లేక యవస్థపడుచుండ, ఇక నిరంతరక్షామములకు గురియగు రాయలసీమను గురించి చెప్పనక్కరయే లేదు. తుంగభద్రా ప్రాజెక్టు విషయమై, ప్రత్యేకముగ నియమింపబడిన ఇంజనీయరింగు అధికారులు పరిశోధనలు ఇంకను జరుపుచుండిరనియే నివేదిక దెలుపుచున్నది. ఈపరిశోధనలకు ముగింపు యెప్పుడో ఇంకను దెలియుట లేదు. వాని మాట యెటులున్నను అచ్చటచ్చట నున్న స్థానికములగు ఇరిగేషను స్కీములపైన సాగించెడరేమో యనిన, అట్టి ఆశకు గూడ అవకాశ మొసగుట లేదు. "రాయలసీమలో 'లోకలు స్కీములు' ఉపయోగము సంశయాస్పదము. వానికి తగినవస్తాధారము లేదు. అదియునుగాక, నీటిపారుదల పద్ధతులవలన, అచటి నల్లరేగడ భూమి గుణమునం దెట్టి మార్పులు జరుగునో దెలియదు." అని వ్రాసివేయుచున్నారు. ప్రపంచమునం దంతను, నీటిపారుదలవలన వైరులు అనేకరెట్ల ఫలసాయ మొసగుచుండ, రాయల సీమయందు మాత్రమే వికటించునని అధికారులేల తలపవలెనో దెలియకున్నది. రాయలుసీమకు నీటిపారుదల సౌకర్యము లిపుడు లేవుగాని ఇదివరకు లేకపోలేదు. ఆ ప్రాంతములం దంతటను గల వందలకొలది చెరువులు, ఇదివర కాప్రాంతమునగల నీటిపారుదలసౌకర్యములకు ప్రత్యక్ష నిదర్శనములుగ నున్నవి. అట్టిచో అధికారు లీసందేహములతో మీనమేషముల లెక్కపెట్టుచుండుటకుమారు, ఆ ప్రాంతములందు గల ప్రాతచెరువుల నన్నిటిని మరల త్రవ్వించి మరమ్మతుల చేయించి యుంచుట కెందుకు ప్రయత్నింపరాదు. ప్రభుత్వమువారు తరువాత తుంగభద్రా నదినుండి పెద్ద ఇరిగేషనుస్కీము నేర్పరచినను ఈ జలాశయములను గూడ ఆ స్కీమునందు జేర్చి ఉపయోగించుకొనరాదా!

రాయలు సీమయందు ప్రతివత్సరమును, క్షామనివారణకు గాను లక్షలకొలదిగ నెచ్చించుచున్నారు. ఇంతవర కీవిధముగ నెచ్చించిన మొత్తములను, నీటిపారుదల సౌకర్యముల కొరకు నెచ్చించినయెడల, ప్రజలును సుఖపడెడువారు. ప్రభుత్వము వారికిని మంచి ఆదాయము లభించుచుండెడిది. కాని ప్రభుత్వమువా రాపద్ధతి ననుసరించుట లేదు. ఆ సమయమునకు అధికారులు తమయెదుట నుంచిన స్కీమును మంజూరు చేయుటతప్ప, ప్రభుత్వమువారు ప్రజల ఆవశ్యకతలను బట్టి, రాష్ట్రమందంతటను ఇరిగేషను సౌకర్యముల కల్పించుట కొకకార్యక్రమ మవసరమని గుర్తించినటుల లేదు. ప్రభుత్వమువారీ లోపమును గమనించి సవరించుకొను వరకును, ఇరిగేషనుశాఖ ప్రజాసౌఖ్యమునకు పూర్తిగ తోడ్పడజాలదు.

ప్రాసెసు సర్వర్లు

బందరులో 23, 24 తేదీలందు సమావేశమైన చెన్నరాష్ట్రీయ సివిలుకోర్టు ప్రాసెసు సర్వర్ల 16 వ మహాసభోపన్యాసములును, తీర్మానములును వారి కష్టములను తన్నివారణాశయములను స్పష్టము చేయుచున్నవి. ఈ సభ ఆహ్వానసంఘము వారును, సభాప్రారంభకులు శ్రీ కనకమేడల సంజీవరావు నాయుడు గారును సివిలు జస్టిసు కమిటీ సూచనల నాధారముగ నైకొని ప్రాసెసు సర్వర్ల స్థితిగతులను చక్కబరుపవలెనని సకారణముగ వివరించిరి.

పదునాల్గురూప్యముల మాసవేతనమును బొందుచు బత్తెములు లేకుండ యెన్నిమైళ్లైనను ప్రయాణముజేసి కాగితములను బట్వాడా చేయవలెనన్న, ఆ జీతములోనే ప్రయాణపు ఖర్చులను, భోజనపు ఖర్చులను భరించవలెనని అధికారుల యుద్దేశమైనయెడల వారి సంసారము గడుచుట యెట్లో యూహింపజాలము. ఆ జీతముమాత్రము, యితరఖర్చులకుపయోగింపకున్నను, సంసారము గడచుటకు మాత్రము చాలునా అన్న ప్రశ్నయు గలదు. ఈ పరిస్థితిలో ప్రాసెసు సర్వర్లు మామూళ్లకాశించెదరనియు, తమపనిని సరిగా నిర్వహింపజాలకున్నారనియు ఆరోపణల జేసి ప్రయోజనము లేదు.

ప్రాసెసు సర్వర్లు, నోటీసులు వగైరా కాగితములను బట్వాడాచేయుట న్యాయస్థాన పక్షమునైనను, దావా వేసిన ఋణదాత అవసరమును బట్టి జప్తుకో అరెస్టుకో నోటీసు జారీ చేయించుటకో ప్రాసెసు సర్వరును అమీనాను వెంటబెట్టుకొని పోవునపుడు వారిపని చేయుచున్నట్లే భావించెదరు. అవసరమును బట్టి ఆ దావా దాఖలు చేసినవారే వారి ఖర్చు లన్నిటిని భరించెదరు. ఇది అంగీకరింపదగినది కాదు. ప్రాసెసుసర్వర్లు గాని, అమీనాలు గాని తమవిధులను చక్కగా నిర్వహించి న్యాయస్థాన కార్యములు సక్రమముగా ఆలస్యములేకుండ నిర్వహింపవలెనన్న, వారిజీతములం దభివృద్ధి యుండవలెను. మంచిగ్రేడు నీయవలెను. ప్రయాణపు బత్తాలను అలవెన్సులనీయవలెను. అవసరమైన ఎడల వాటినిపార్టీలనుండి వసూలు చేయవచ్చును. ఈ సౌకర్యములు కావలెననియే యిప్పటికి పదునైదు సంవత్సరముల నుండియు నీ సంఘ మాందోళన జేయుచుండెను. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తివద్దకును గతవత్సరము రాయబారము పెడలియుండిరి. మద్రాసు ప్రభుత్వమువారు 22-5-40 తేది ప్రొసీడింగ్సులో "ప్రాసెసు-సర్వర్లకు దారిభత్యము, తిండిభత్యము యిచ్చుటను గూర్చి ప్రస్తుతము గవర్నమెంటువారి ఆలోచనలోనే యున్నది" అని యుండుట వలన వారి పరిస్థితి కొంతవరకు బాగుపడవచ్చునని అధ్యక్షులు శ్రీ బూల్లిని నారాయణస్వామినాయుడు గారు తలంచుచున్నారు. కాని, వారి జీతముల గూర్చియు ప్రమోషనుల గూర్చియుగూడ ఆలోచించుచున్నారనిన నెక్కువ ఆశాజనకముగ నుండెడిది. ఆ విషయమును గురించియు నాలోచించెద రని నమ్మెదము.

అధ్యక్షులు తమయుపన్యాసాంతమున ప్రాసెసు సర్వర్ల నుద్బోధించుచు నిట్లు చెప్పిరి:—

"మీరు జుడిషలు డిపార్టుమెంటులో చాలతక్కువ తరగతి హోదాలలో పనిచేయుచున్నను మీయొక్క పనులయందలి గుణగుణములను గమనించుటయున్ను, న్యాయపరిపాలనలోని యితరశాఖలవారు మీతో యెక్కువగా సహకారము జేయుటయు, నేటివరకును మీరు పొందనటువంటి ఫలితమును పొందగలుగుదు రని మీరు జ్ఞాపకముంచుకొనవలెను."

కాని, వారు చేసేపనికి హోదా కల్పించుట ముఖ్యమని మాత్రము చెప్పవలెను. ప్రాసెసు సర్వర్లన కుండ "బెయిలిఫు" లనవలెననియు, పంకాలాగుటకును తపాలా పెట్టెలను మోయుటకును వారిని నియోగింప రాదనియు కోరుచున్నారు. ఈ సౌకర్యములను హైకోర్టువారు చేయవచ్చును. పైదెల్పిన పనులను చేయించవలదని హైకోర్టువారు ఉత్తరువు చేసినను దాని నాచరణలో బెట్టకుండుట యేలనో గ్రహింపజాలము. ఆ పనులను జేయించుట కితరులను నియోగింపవచ్చును. అంతే గాక ప్రాసెసుసర్వర్లలో అనుభవము గల వారిని అమీనాలు గాను, గుమాస్తాలు గాను నియోగించుటకును అభ్యంతర ముండనక్కరలేదు. ఇట్టి ఆశయున్నయెడలను, జీతములందును అలవెన్సులందును ప్రమోషనులందును మార్పుల జేసినను బకహోదాతో ప్రతిష్ఠతో ఏరు పని జేయుట కవకాశము లేర్పడు నని తలంచెదము. జూడిషలుశాఖ పనులన్నియు సక్రమముగ త్వరితముగ నెరవేరవలెనన్న, ఈ శాఖ తృప్తితో బని జేయు నేర్పాటులను జేయుట అవశ్యకర్తవ్యమని నిస్సందేహముగ జెప్పవచ్చును.

సర్ రాబర్టు వాన్సిటార్టు ఇండియా కెందుకు వస్తున్నారు?

భారతదేశ పరిస్థితుల తిలకించటానికా?

అమెరీగారు రావీలులేక యీ యేర్పాటా?

(ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, మే 26:—

సర్ రాబర్టు వాన్సిటార్టు ఇండియా కేదో ప్రత్యేక కార్యంమీద వస్తున్నాడని యీ మధ్య వచ్చిన లండనువార్త ప్రత్యేకంగా గమనింపదగ్గదని మా సిమ్లాప్రతినిధి తెలియజేస్తున్నాడు.

వాన్సిటార్టుగారు యీ మధ్యనే బ్రిటిషు విదేశాంగ కార్యాలయంనుంచి విరమించారనిన్ను, బ్రిటిషు రాజకీయవర్గాలలో విఖ్యాతి గాంచిన మహాయశులనిన్ను అందరును యెరిగినదే. ఒక సంవత్సరంక్రింద భారతదేశానికి రాజప్రతినిధిగా వస్తారన్న వారి పేర్లల్లో లోథియను, లాయిడుజార్జుతో బాటు వీరి పేరు గూడా అనుకున్నారు. కాని యేదో ఉద్యోగంలో ఉన్నవారిని గాకుండా ప్రజాహితజీవనంలో ప్రాముఖ్యంగా ఉండేవారి నీస్థానానికి యెన్నుకోటం మంచిదనే ఆశేషణ రావటంతో ఆ నియామకం విరమింపబడ్డట్లు తెలుస్తుంది.

అది యేమైనా వాన్సిటార్టుగా రిప్పుడు ఇండియాకు స్వయంగా స్వతంత్రంగా భారత రాజకీయపరిస్థితిని తిలకించి పరీక్షించి ప్రభుత్వానికి సలహా నీయవచ్చునను కోటానికి అవకాశం కలుగుతున్నది. ఎందుకనగా భారతమంత్రి నీదేశానికి పంపవలెనని ఇంగ్లాండులో చాలా పట్టుదల ఉన్నట్లేమధ్య తెలిసినది. అమెరీగారి కితరపనులెక్కో ఉండటం పల్లవారికి బదులు వాన్సిటార్టుగారి నీ దేశానికి పంప తీర్మానించారేమో అనుకోవలసి వస్తున్నది.

అయితే వాన్సిటార్టుగారి రాకవిషయమై అధికారరీత్యా ఫలానందుకు పైదెల్పిన పనితో వస్తున్నాడని యెటువంటి దృఢ వార్త తెలియలేదు.

బేలీరామ్ హత్య

ముద్దాయీలను హైకోర్టువారు విడుదల చేయుట

లాహోరు, మే 26:—

సరిహద్దు హిందూనాయకుడగు రాయ్ బహద్దూరు బేలిరామ్ గారిని 1940 సం॥ జనవరిలో హత్యగావించి యుండిరి. వీరిని చంపరని దాసారామ్, కిషన్ చందు అనువారలపై నేరమారోపించి యుండిరి. వీరు క్రిందికోర్టులో ఉరిశిక్ష విధింపబడిరి. కాని నేడు లాహోరు హైకోర్టువారు వీరిరువురిని వదలిపెట్టిరి. (అ. ప్రె)

బ్రిటను పై బాంబులు పడలేదు

(**)

శత్రు విమానములు వచ్చిపోయినవి

కామన్సుభవన నష్టము గురించి బెంగాలు స్పీకరు సానుభూతి

లండను, మే 25:—

ఇవాళ (ఆదివారం) జర్మను విమానములు కొద్దిగా ఒంటరిగా ఎగిరివచ్చినవి. కాని సాయంత్రం 5-30 వరకు ఎక్కడనూ బాంబులు వేసినట్లు వార్తరాలేదు.

కామన్సు భవననష్టమునకు సానుభూతి

కలకత్తా, మే 25:—

కామన్సు సభాభవనములు, ఇతర చరిత్రాత్మక భవనములను క్రూరముగ శత్రువు నాశన మొనరించినందున గాఢ సంతాపము చెంది, బెంగాలు అసెంబ్లీ సభ్యులు కామన్సు సభ్యులకు, స్పీకరుకు సానుభూతి తెలుపుచున్నారని బెంగాలు అసెంబ్లీ స్పీకరు కామన్సుస్పీకరుకు తంతిని చ్చెను. అందుకుబదులుగా "బెంగాలు అసెంబ్లీ సభ్యుల పక్షమున మీరు పంపిన సానుభూతిసందేశమును కామన్సు సభ్యులందరు మెచ్చుకొనుచున్నారు" అని కామన్సు స్పీకరు బెంగాలు స్పీకరు అయిన గౌ॥ సర్ అజీజులాహక్ గారికి తంతి నంపిరి.

ఆదివారంరాత్రి బ్రిటనులో బాంబులుపడలేదు

లండను, మే 26:—

నిన్న (ఆదివారం) రాత్రి బ్రిటనులో ఎక్కడను బాంబులుపడినట్లు వార్తరాలేదు. గత రెండువారాల పద్ధతి ప్రకారము సముద్రమునాటి ఏ దాడి విమానముకూడరాలేదు. ఒక్క ఈశాన్యకోస్తాకు కొన్ని విమానాలు వచ్చినవికాని విశేష మేమీ జరుగలేదు. బహుశా చాలెలుఅపలల వాతావరణం పెద్దఎత్తు సంచలనానికి అనుకూలంగాలేదు. లండనులో హెచ్చరిక మ్రోగలేదు. వరసగా 15 రాత్రులు లండనులో బాంబులుపడలేదు.

తాటస్థ్యచట్టం రద్దుచేయవలెను

ఏదోరకం కాన్వాయి పంపవలెను

రూజ్వాల్టుకు హెరాల్డు ట్రిబ్యూను పత్రికసలహా

న్యూయార్కు, మే 26:—

హెరాల్డు ట్రిబ్యూనుపత్రిక మూడుకాలముల సంపాదకీయ వ్యాసము వ్రాయుచూ, అట్లాంటిక్‌లో ఏదోరకంకాన్వాయి పంపవలసినదనిన్నీ, సింగపూరులో అమెరికా యుద్ధనౌకాదళమును ఉంచవలె ననిన్నీ, తాటస్థ్యచట్టమును రద్దుచేయవలె ననిన్నీ, సముద్ర స్వాతంత్ర్య సూత్రమును పునరుద్ఘాటించవలెననిన్నీ అధ్యక్షు రూజువాల్టును కోరింది.

స్థితిగతులను ఉన్నదున్నట్లు తెలిపి, త్వరలోనే యునైటెడుస్టేట్సు యుద్ధంలో దిగవలసివచ్చు నని స్పష్టంచేసి, దేశమును రక్షించడానికి అధ్యక్షుడు ఏదో చర్యకు పూనుకొనవలసిన దని మేము ఆశిస్తున్నాము. పెద్దయెత్తున చర్చతీసుకొనడానికి సమయం వచ్చినది. అట్లాంటిక్‌లో ఏదో రూపమున కాన్వాయిఉండవలెను, సింగపూరులో అమెరికా యుద్ధనౌకాదళ ముండవలెను. తాటస్థ్య చట్టమును రద్దుచేయవలెను, ఇతరత్రా సముద్రస్వాతంత్ర్యసూత్రమును పునరుద్ఘాటించవలెను. అని ఆపత్రిక వ్రాసినది.

చైనీయ విజయములు

వైయాంగు పోక్లో పట్టుకొనబడెను

ఇతరచోట్ల ముందుకు నడచినవి

చుంకింగు, మే 25:—

క్వాంటుంగు, చీకియాంగు రాష్ట్రములలో విజయములబ్బినవని చైనీయులు చెప్పుకొంటున్నారు. తూర్పు క్వాంటుంగు రాష్ట్రములో మే 21 ఉదయం వైయాంగును చైనీయసైనికులు పట్టుకొన్నారని యుక్షేత్ర వార్తలు తెలుపుచున్నవి.

చీకియాంగు రాష్ట్రంలో చూకనిపట్టుకొన్నతర్వాత నింగ్పోపడమటనున్న చైనీయ సైనికులు కోస్తాలో ఒకచేవుమీదికి గుమికూడుచున్నవి.

దక్షిణషాన్సీ రాష్ట్రంలో చుంగ్టియూవు పాను పర్వతములలోనున్న చైనీయసైనికులు కొత్తచోట్లకు చేరుకొన్నవి.

తూర్పు పడమటి షాన్సీలోనున్న చైనా సైన్యములు దక్షిణషాన్సీలోనున్న వారికి సాయపడుచున్నవి.

చైనాలోని క్రొత్త అమెరికారాయబారి కాలెన్సుగాన్ రేపు (సోమవారం) మధ్యాహ్నం తన ఆధారపత్రములను సమర్పించును.

సర్ ఆర్. షణ్ముఖంచెట్టి

కొచ్చిన్ మంత్రి పదవికి రాజీనామా నిచ్చుట

ఎర్నాకులం, మే 26:—

కొచ్చిన్ దివాను సర్ ఆర్. షణ్ముఖం చెట్టిగారు తన ఉద్యోగమునకు రాజీనామా నిచ్చిరి. జూన్ 30 తారీఖున తన్ను పనినుండి రిటైరు కానివ్వవలసినదని చెట్టిగారు మహారాజుగారిని ప్రార్థించిరి. జూన్ 30 తారీఖునుండియు నాల్గునెలలు క్రివిలేజులీవు పుచ్చుకొని తరువాత ఆయన పనినుండి విరమించునని తెలపబడుచున్నది.

అ. ప్రె.

సిరియాలో జర్మనులకు ఫ్రెంచి తోడ్పాటు

ముందునుండి జరుగుచున్న జర్మను ప్రచారము

లండను, మే 26:—

వెనుక సిరియాలో జర్మను రాయబారిగా నుండిన వాన్ రోసర్ గారు ఇటీవల ఇరాకులో రషీదాలీ తన ప్రభుత్వము యేర్పాటుచేయకముందే సిరియాకు పోయిరి. ముస్లిములకు అరబ్బులకు క్రైస్తవులకు కలహములు బయలుదేరదీసిరి. సిరియాలో యూదుల కగ్రస్థానము కల్పించుట బ్రిటిషువారి ఉద్దేశ్యముగనుక అరబ్బుదేశములలోని అరబ్బు లందరు కలసినగాని ఈ ఎత్తుగడను ప్రతిఘటించుట శక్యము కాదనియు, అరబ్బుదేశము లొకకూటమిగా ఏర్పడుటకు జర్మనీ తోడ్పడుననియు ప్రచారము చేసిరి.

సిరియాకు ప్రక్కదేశము అగు ఇరాకులో జర్మనులకనుకూలమగు రషీదాలీ ప్రభుత్వమేర్పడగానే ఆప్రభుత్వముపట్ల అనుకూల్యము తెలుపు ప్రతి అరబ్బుకు 10 పౌను లొసగబడునని చెప్పి ప్రోత్సహించిరి. వాన్ రోసరుగారికి ఫ్రెంచివారనే నాయకు పౌజర్సుగారు సహాయముచేసిరి. సిరియాగవర్నరు సర్ డెంట్జ్ గారు సిరియాలో విమానములు దిగు స్థలములను జర్మను విమానములు దిగుటకొరకు శుభ్రపరిపించిరి. సిరియా మీదుగా ఇరాకుకు పోవు జర్మను విమానములకు వాతావరణస్థితి మొదలగు వివరములు సిరియాలోని ఫ్రెంచివారు తెలుపుచున్నారు.

బ్రిటిషు ఆకాశభట సైన్యవిన్యాసములు

(*)

రాజుగారి సమక్షమున జరుగుట

3½ నిమిషములలో "శత్రువిమానాశ్రయమును" పట్టుకొనుట

లండను, మే 26:—

ఇంగ్లాండులో ఒకచోటినుండి:—

నేడు బ్రిటిషు ఆకాశభటబృందములు సాధకవిన్యాసములను, ప్రదర్శనమును గూడ రాజుగారి సమక్షమున జరిపిరి. అనేకమంది పెద్దపైన్య, విమానశాఖోద్యోగులు, దేశరక్షకసైన్యమునకు చెందిన 5 వేల మంది ఉద్యోగులు సైనికులు కూడ ఉండిరి.

విట్లీ బాంబర్లు 500 అడుగులకు తక్కువ ఎత్తున ఎగురుచూ ఆకాశభటులను గుమ్మటములలో దింపినవి. వారు 3½ నిమిషములలో ఒక "శత్రువిమానాశ్రయమును," పట్టుకొనిరి.

అంతకుముందు పెద్దయెత్తున రక్షకులు, దండయాత్రీకులని భావించుకొని సాధకములు జరుపబడెను. వాటినిబట్టి పగలు ఈ దేశంపై దండెత్తడానికి ఏ యత్నం జరిగినా అన్నిటికి తగినట్లు మనరక్షణలుండెనని తేలినది. ఈ సాధకములలో అమెరికను పరిశీలకుడొకడు కూడ పాల్గొనిరి.

సర్ బి. రామారావుగారు

సిమ్లా, మే 26:—

ఇదివరకు దక్షిణ ఆఫ్రికాలో ఇండియా హైకమిషనరుగానున్న సర్ బి. రామారావుగారు నేడిచటికి వచ్చిరి. (అ. ప్రె.)

సింధురాష్ట్రంలో అబ్కారీఆక్టు

కరాచీ, మే 25:—

సింధురాష్ట్రంలో బొంబాయి అబ్కారీ ఆక్టు అమలుపరచబడినది. త్వరలో బొంబాయి సింధురాష్ట్రంలో ఎక్కడికిన్ని రవాణా కానుచుండు, దానిని ప్రజలు తమపద్ధతిలో కోరారు. అ. ప్రె.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

సంయుక్త పరగణాల గవర్నరగు సర్ మారిస్ హాల్లెటుగారు సత్తీయందలి హోంకి నూరు శరీరవ్యాయామ శిబిరమును దర్శించి ప్రసంగిస్తూ-దేశ మంతా, ప్రపంచచరిత్రలో కెల్ల విషమమగు పోరాటంలో దసల్కొనియున్న ప్రస్తుత సమయంలో, యువజనులు నుండి సంపూర్ణ సహాయమును కోరుటకు తనకు హక్కువున్నదన్నారు. పటాలములో, సామాన్యసైనికపదవులకు మాత్రం మంచి యువకులే సమృద్ధిగా లభిస్తున్నారు. కాని అధికారపదవులకు మాత్రం తగినంత మంది మేలు తరగతియువకులు లభించుటలేదనీ అది చాలా ఆశాభంగంగా వుందని ప్రకటించారు. ఇందుకు కారణాలను చర్చిస్తూ, గ్రంథపఠనము పరీక్షలు ప్యాసగుటయే ప్రధాన మనీ, శరీరవ్యాయామం క్రమశిక్షణ అప్రధానమయిన పనీ అనుకొనుచుండుటయే బహుశా ఇందుకు కారణమైయుండవచ్చు నని అన్నారు.

* * *

హాలెటుగారు తెలిపిన ఆశాభంగానికి వారు సూచించిన దొక్కటే కారణమని చెప్పడానికి వీలులేకపోయినా, చాలవరకు వారు చెప్పినదానిలో నిజంవుందని అంగీకరించాలి. మన హైస్కూళ్లలోను, కలాశాలలలోను విద్యార్థుల శరీరదార్ఢ్యం ఏమాత్రం చెప్పదగినది గాదనీ, శరీర వ్యాయామాన్ని గూడ విద్యావిధానంలో ఒక ప్రధానాంశంగా ఏర్పాటు చేయాలనీ అనేక విచారణ సంఘాలు శిఫార్సులు చేసివున్నాయి. కాని ఆ సూచనలింతవరకు గ్రంథస్థంగానే వున్నాయిగాని, యెక్కడాకూడా ఆచరణలోకి వచ్చియుండలేదు అధికారులు మనవిద్యావిధానంలో ఈలోటును ఇప్పటికైనా గమనిస్తే బాగావుంటుంది.

కాని సైనికపాఠశాలలోకి మేలురకపు యువకులు రాకపోవడానికి పూర్తిగా అదే కారణమని చెప్పడానికి వీలు లేదు. విద్యార్థులంతా శిక్షా వ్యాయామంచేసి శరీరదార్ఢ్యం విషయంలో జాగ్రత్త పడకపోయినా—అట్లా జాగ్రత్త పడుతున్నవారు ప్రతిచోటా చాలమంది లేకపోలేదు. వారిలో ఏమాత్రంమంది చేరినా, సైనికశాఖకు కావలసినంతమంది అధికారులు లభించేవారు. అయితే వీరు విద్యావంతులగుటవలన, జేశంలోని రాజకీయపరిస్థితులు తెలిసినవారై వుంటారు. రాజ్యాంగప్రతిష్టంభనకు సంబంధించిన విషయాలుగూడ, వారికి ఆవేదన కలిగించియుండటం సహజం. సైనికోద్యోగపదవులకు తగినంతమంది దార్ఢ్యవంతులను విద్యావంతులను యువకులు లభింపకపోవడానికి ఇదికూడా కొంతవరకు కారణమై యుండుం దనినిమయం సంయుక్తపరగణాల గవర్నరు గారు ఇతర అధికారులుగూడా యెంత ముందుగా గమనిస్తే అంత మంచిది.

* * *

భారతదేశానికి స్వరాజ్యం తెచ్చినా, యేంతెచ్చినా, తామే తేగల మని, పంజాబీయులు కొందరు సగర్వంగా అంటూవుంటారు. ఇరువది సంవత్సరాల క్రింద పంజాబులో జరిగిన దారుణాలవలన నవే భారతజాతియంతా మేలుకొన్నది. భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యమే గమ్యమని, కాంగ్రెసు మహాసభ ప్రకటించింది గూడా లాహోరులోనే. నిన్న లాహోరులో జరిగిన సాంఘిక శాంతిసమావేశాన్ని చూస్తే-హిందూముహమ్మదీయ వివాదములు శాంతింపజేయడానికి కూడా పంజాబురాష్ట్రమే ప్రమతాంబూలం గ్రహించేటట్లుంది.

ఇతరరాష్ట్రాలలో వ్యాపిస్తున్న సాంఘిక కొట్లాటలను మాచి, పంజాబునాయకులు ముందుగానే జాగ్రత్తపడుచున్నారు. సర్. అబ్దుల్ ఖాదర్ గారి అధ్యక్షతను జరిగిన ఆ సభలో, అన్నిపక్షాల నాయకులు సమావేశమై సాంఘిక కలహాలను పంజాబులో ప్రవేశింపకుండా జేయడానికి తమ కృతనిశ్చయాన్ని ప్రకటించారు. హిందూముహమ్మదీయశక్తి నాయకులు, సాంఘిక అన్యోన్యతను పెంపొందించుకోడానికి కృషిసలుపనలసిన దని తమతమ సాంఘికులకు విజ్ఞప్తిచేశారు. సాంఘిక నాయకులువారివారి సంస్థలు, రాజకీయ పక్షాలు అన్నీ నిజంగాఅన్యోన్యతకొరకు కృషిపల్పితే వారి ప్రయత్నాలు సఫలంగావనే సందేహానికి అవకాశమే వుండదు. ఇటువంటి సమావేశం ఏర్పాటుచేసినందుకు పంజాబు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు మియాన్ ఇఫ్తికరుద్దీన్ గారి నెంతయూ అభినందించవలసివుంది.

* * *

లాహోరు సభలోచేసిన ప్రసంగాలకన్న సాంఘిక వలంటీయరుదళాల నన్నిటినీ రద్దుచేసి, అన్ని సంఘాలవారు పాల్గొనుసమష్టి వలంటీయరుదళాన్ని యేర్పరచా లని, సర్దార్ మంగళసింగుగారు గావించిన సూచనను, అనుసరిస్తే, పంజాబు నాయకులు, సాంఘిక శాంతికి సుస్థిరమైన పునాదులువేసిన వారవుతారు. ప్రజలకు మతవిచక్షణ లేకుండ అందరకు సమష్టిగా సేవజేయడం, ప్రజలందరినీ కాపాడడం తమతమ ధర్మమని తెలుసుకోవడం ఒకమారు అలవాటైతే, ఇక తరువాత, రాజకీయాలలోగూడా అందరూ కలసి పనిచేయడం కష్టంగాదు.

గ్రీసురాజు క్రీటునుండి ఈజిప్టుకు వెడలిపోవుట

క్రీటులో తమయునికి యుద్ధనిర్వహణమున కాటంకము

క్రీటులో తామొంటరియై జర్మనులకు చిక్కునట్టి పరిస్థితి

నిర్గమనకారణమును గురించి ప్రకటన

చివరకు విజయము చేకూరునను విశ్వాసము

గ్రీసురాజును జార్జిగారును వారిప్రభుత్వమును క్రీటువదలి ఈజిప్టుపోయిరి. క్రీటులో వారినివాసముచుట్టు ఆకాశగోడుగులద్వారా జర్మను సైనికులనుంపులుందిగెను. ఈవిధముగా శత్రువు చుట్టుముట్టుటవల్ల నా కొంటరియైపోయిరి. బయటనున్న తమసైనికాధికారులతో ఎటువంటిసంబంధము లేకుండపోయెను. అదిగాక వారింకను క్రీటులోనున్నచో గ్రీసు బ్రిటిషుసేనలు యుద్ధనిర్వహణముపైకన్న వారిని రక్షించుట కెక్కువజాగ్రత్త తీసికొనవలసివచ్చును. ఈ విధముగా యుద్ధనిర్వహణమున కాటంకమేర్పడును. కనుక వారు ఈజిప్టునకు వెడలినట్లు వారు చేసిన ప్రకటనలో గలదు.

గ్రీసురాజుగారి ప్రకటన

కెయిరో, మే 25:—

గ్రీసురాజుగారు ఈజిప్టువెడలినట్లు అధికారరీత్యా ప్రకటన వెలువడినది.

లండను, మే 25:—

తమ నిర్గమనకారణములను వివరించుచు గ్రీసురాజుగారి రిట్లు ప్రకటించిరి:—

"స్వాతంత్ర్యకాముకులు గ్రీసు సైనికులను ప్రోనుచేసికొని బ్రిటిషుసైనిక సహాయముతో క్రీటునుండి జర్మనులతో యుద్ధము సాగింపదలచితిమి. క్రీటులో బ్రిటిషు సైనికులు మాకుసహాయముగా నుండిరి. కాని మా యుద్ధసన్నాహము లింకను పూర్తిగాకముందే జర్మనులు క్రీటుపై దండెత్తిరి. క్రీటుపైన చాలారోజులనుండి జర్మను విమానదాడులు జరుగుచుండెను. కాని మే 20 వ తేదినాడు అసలుదండయాత్రప్రారంభమైనది. విమానములమీద అనేకసైనికులను శత్రువు క్రీటులోదింపెను. విమానములనుండి ఆకాశగోడుగులలో దిగిన జర్మనుసైనికులు కాని యాకు కొంచెము దూరమునున్న నానివాసమును నా ప్రధానియొక్క నివాసమును గలచోటును చుట్టుముట్టు నుద్దేశ్యముతో పని చేసిరి. ఆకాశమునుండి మొట్టమొదట అవతరించిన జర్మను సైనికులజట్టు నా ఇంటికి కొద్దిగజముల దూరమున దిగెను. అచ్చటనే బ్రిటిషు సైనికులకు వారికి సంకులసమరము జరిగెను. మేము ఒంటరిగా చిక్కిపోతిమి. మమ్ములను పట్టుకొనుట జర్మనుల ఉద్దేశ్యమై యుండును గనుక మేము వారి ఉద్దేశ్యము కార్యక్రమమును భంగపరచుటకై క్రీటునుండి లేచిపోవుట కర్తవ్యమయ్యెను.

మొట్టమొదట మా నివాసము నుండి పనగ్యా తెరిసను అను స్థలములకు పోతిమి. కాని అక్కడనుండికూడ మిగత గ్రీసుమంత్రులతో కాని బ్రిటిషు సైనికాధికారులతో గాని టెలిఫోనుద్వారా గాని ఇతరవిధముల గాని ఉత్తరప్రత్యుత్తరములు జరుపుటకు నీలుపడలేదు. బ్రిటిషు సైనికాధికారులను మాతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుటకు యత్నించిరిగాని వారి ప్రయత్నముగూడ విఫలమైనది. నా సలహాదారులతో సంప్రతించి పరిస్థితులను సమగ్రముగా చర్చించి నేను క్రీటులోనుండుట, గ్రీసు బ్రిటిషుసేనలు యుద్ధము నిర్వహించుటకు ఆటంకముగా పరిణమించునని సిద్ధాంతీకరించితిమి. గ్రీసు బ్రిటిషుసేనలు బ్రిటిషు సామ్రాజ్యదేశముల సేనలు అపూర్వముగా ప్రాణములను తృణముగా భావించి పోరాడుచున్న ఈ ద్వీపమును మేము వదలిపోవుట అవసరమని నేనును గ్రీసు ప్రధానియు నా సలహాదారులును నిశ్చయించుకొంటిమి. యంత్రశక్తితో పనిచేయు అతిక్రూర మగు సమీనాయుధముల నుపయోగించుచున్నను, ప్రాణములకన్న స్వాతంత్ర్యమే తమకెక్కువ తీపియని భావించి మా సేనలు యుద్ధము సాగించుచున్న ఈ పుణ్యభూమిని (క్రీటును) వీడ్కొని వేరొకప్రదేశమునకు పోవుచున్నాము. మేము చేరుకొను ప్రదేశములోనివారు మమ్మును ఇదివరకే ఆచ్చటికాహ్వానించిరి.

నిర్గమనము గ్రీకుజాతి క్షేమము నాకాంక్షించియే

గ్రీకుజాతి క్షేమముగా నుండవలెనను కాంక్షయే మా నిర్గమనమునకు కారణము. అల్బేరియా బల్గేరియా సరిహద్దుల దగ్గరనుండి క్రీటువరకు మా దేశమును రక్షించుటకు మా సైనికులు ఆదర్శప్రాయమగు స్థైర్యస్థయిర్యములతో పోరిరి. పరపాలనకు లోనుగాగూడదు. స్వాతంత్ర్యముగా బ్రతుకవలెనను భావము గ్రీకుల శల్యశల్యమునకు నాటుకొనిపోయి యున్నది.

బ్రిటిషువారికి సర్వదా తోడ్పడగిలము

అమెరికా సహాయముతో బ్రిటిషువారు ప్రజాస్వామికమును స్వాతంత్ర్యమును ప్రపంచములో నిలువబెట్టుటకు చేయుచున్నకృషికి సర్వవిధముల తోడ్పడుచు బ్రిటిషుప్రభుత్వముతో సహకారము చేయుటయే మా దృఢసంకల్పము.

గ్రీకు ప్రజలను ముఖ్యముగా క్రీటులో పోరుచున్న గ్రీకులను తలచుకొనిన నాకొడలు పులకరించుచున్నది. వారి దేశభక్తి త్యాగసంసిద్ధత, బాధాసహనము, పట్టుదల ప్రపంచమునకు చెల్లడియగుచున్నవి. జర్మనులకు లొంగిపోవుటకిష్టములేక జర్మనులచే నాక్రమింపబడినగ్రీసు వదలి క్రీటుకువచ్చిన గ్రీసుసైనికాధికారులకు సైనికులకు కృతజ్ఞత తెలుపుచున్నాను. వారితోడ్పాటువల్లనే క్రీటులో ఇప్పుడు పోరుచున్న గ్రీకు సైన్యమును తయారుచేయగలిగితిని. మన జాతిగౌరవమునకు మన స్వాతంత్ర్యసంపాదనయత్నములకు, గ్రీకు జాతియొక్క ఏకమత్యమునకు క్రీటు ఆటపట్టయియున్నది.

గ్రీసు సైనికుల కాదేశము

ఇచ్చటి గ్రీకు సైనికులు తమ మిత్రులతో సహకారము చేయుచు పట్టుదలతో నిజయము సాధించవలెను. గ్రీకు జాతియొక్క ఏకమత్యము అన్నిటికన్న ముఖ్యము. చివ్వరకు విజయము మనదేనని నమ్మవలెను. మీకు సంప్రాప్తించు గౌరవ మఖండమైనది. ఈ క్రీటు గ్రీసుజాతియొక్క చేతిలోనున్న ఆఖరుకోట. ఇచ్చట మనము శత్రువు జయింపజాలడని నా నమ్మకము. ప్రపంచములో అన్ని భాగములవారు మీ ప్రతాపమున కబ్బురపడుచు మీ విజయమును ఆకాంక్షించుచున్నారు."

గ్రీసురాజుగారికి తప్పినగండములు

క్రోటలో గ్రీసు రాజుగారిలో కూడ నుండి వారిని ఈజిప్టుకు పోవు నావలో ఎక్కించుటకు కారకులైన బ్రిటిషు సైనికాధికారులగు మేజరు జనరల్ హెయిలుడ్ గారును టి. ఎస్. బ్లంటుగారును ఈ క్రింది విశేషములు నెరిగించుచున్నారు:—

"జర్మను విమానదాడులవల్ల చాలామట్లు గ్రీసురాజుగారికి ప్రాణగండ మేర్పడినది. మే 18 వ తేది నుండి 23 వ తేది వరకు హెరాక్లియను రెటిమోమలేమీ విమానాశ్రయములపైనను, సూడా అఖాతములోగల ఓడలమీదను జర్మను విమానదాడులు తీవ్రముగా జరిగెను. 19 వ తేది ఒక ఆసుపత్రి కూలి చాలామంది సైనికులు గాయపడిరి. 20 వ తేది ఉదయము ఆకాశగోడుగుల ద్వారా జర్మనులు దిగుటకు ప్రారంభించిరి, కాని యాచుట్టుప్రక్కలవారు చాలామంది దిగిరి. జర్మను సైనికులను కొనివచ్చు విమానములు గూడ కొన్ని నేలమీద దిగెను. 4 గంటలపాటు జర్మను సైనికులు వరుసగా ఈచోటికి చేర్చబడిరి. బ్రిటిషు సైనికులు ఈ సైనికులను నాశన మొనరించుచుండిరి.

కాని యా దగ్గరనున్న తమ గృహము మీద జర్మనులు కసిచేత బాంబులు పడవేయుదురనియు, చుట్టుముట్టుదురనియు గ్రీసు రాజుగారు అంతకు ముందురాత్రికే ఆ చోటునుండి వెళిపోవలి యూకు పోయిరి. అచ్చట గ్రీసుప్రధాని వారిని కలసికొనెను. పరిపోలి యూకు పోకున్నచో వారు సురక్షితులై యుండెడివారు కారు.

కాని యా దగ్గరనున్న వారి గృహమును ర్యాన్ అను నతని నాయకత్వమున పనిచేయుచున్న న్యూజీలెండు సైనికదళము రక్షించుచుండెను. ఈ ఇంటి నుద్దేశించి జర్మను విమానములు బాంబులు పడవేసెను. తీవ్రమగు విమానదాడి జరుగునేమో, విమానదాడి రక్షణాశ్రయములలో తలదాచుకొనిన పరిపోవునని మేము మొదట అనుకొని అట్లు చేసితిమి. కాని త్వరలో జర్మను సైనికులను కొనివచ్చు విమానములు కనుపించెను. జర్మను సైనికు లిక్కడ దిగుదురని అప్పుడు తెలసికొంటిమి. కొందరు సైనికులు రాజుగారి తోటలోనేదిగిరి. ఇట్లు జరుగునని మాకన్నముందే ఊహించి అంతకుముందే రాజుకారాగృహమువిడిచి వెడలిపోయిరి. వారూహించిన విధముగానే 200 మంది జర్మను సైనికు లాకాశగోడుగుల ద్వారాదిగిరి. కొన్ని ఆకాశగోడుగులు కుప్పనగేలగూలెను. వాటిలోనుంచి సైనికులు బయటపడలేదు. బ్రిటిషు తుపాకిసుండ్ల ఫలితముగా సైనికులు మరణించి గోడుగులతోపాటు మద్దగా నేలగూలియుండుగు.

రాజుగారు మొట్టమొదట దాపునను న్న కొండలవద్ద కుపోయిరి. తర్వాత మేముగూడ అచ్చటికి పోయి వారిని కలసికొంటిమి. ప్రక్కననున్న రోడులో జర్మను సైనికులు దిగుటచేత వారివల్ల అపాయము కలుగకుండ మేము కొండయెక్కితిమి.

మాత్రోవలో చాలా సార్లు కొన్ని వందలవిమానములు కనవచ్చుచుండెను. అట్టిసమయములందు రాజుగారు, యువరాజుగారు మేమును నేలమీద సాష్టాంగముగా పడుకొనుచుంటిమి. జర్మనుల బాంబులను తప్పించుకొనుట అట్లుచేయుటలో మా ఉద్దేశ్యము. జర్మను సైనికులు బ్రిటిషు గ్రీకుసైనికుల దుస్థితితో వచ్చుచుండిరిగనుక, మాలో మేము ఒకరి నొకరిని చాలాసార్లు అనుమానించితిమి.

కొండలు, గుట్టలు ఎక్కుచు చివరకు గొల్లవాళ్లున్న చోటుచేరుకొంటిమి. అచ్చటినుండి నానియాలోని గ్రీకు బ్రిటిషు సైనికాధికారులతో టెలిఫోను ద్వారా మాట్లాడుటకు ప్రయత్నించి విఫలమనోరథులమైతిమి. తరువాత సూడాకు టెలిఫోనుచేయగా అచ్చటివారు బదులు పలికిరి. సంగతి సందర్భములు చెప్పగా రాజుగారచ్చట ఓడ ఎక్కుటకు వారు సకలమైన ఏర్పాట్లుచేసిరి. రాజుగారచ్చటికి పోయి 23 వ తేది ఓడ ఎక్కిరి.

23 వ తేది ఉదయం హేవుడ్ గారు కానియాదగ్గరనున్న రాజుగారి గృహమునకు టెలిఫోనుచేయగా జర్మనులు బదులు పలుకుచున్నట్లు తెలియవచ్చెను.

బ్రిటిషురాయబారి కార్యాలయముయొక్క సిబ్బంది రాజుగారిని, వారిని కలసికొన్న బ్రిటిషుఅధికారులను కలసికొనుటకు ప్రయత్నము ప్రారంభించెను. బ్రిటిషురాయబారి మిడ్ గారు కూలిపోయిన ఒక విమానదాడి రక్షణాశ్రయమునుండి బయటకు తీయబడిరి. వారి కార్యాలయసిబ్బంది గ్రీసు రాజుగారిని కలసికొనుటకు బయలువెడలెను. కొండఎక్కి రాజుగారిని కలసికొనెను. అందరు కలసి సూడాలో ఈజిప్టుకుపోవు ఓడ ఎక్కిరి.

ఆకాశగోడుగులలో దిగిన జర్మను సైనికులు, గ్రీకులచేతిలో ఖైదీలగు 3 వేలమంది ఇటాలియను లున్నచోటకూడి, ఇటాలియనులను విడిపించి వారికి ఆయుధములొసగిరి.

రాజుగారు పోవుత్రోవలో చాలాచోట్ల ఆకాశగోడుగులద్వారా జర్మనుసైనికులు దిగి తమకు ఆయుధములు కావలెనని పైనున్న నిగూఢనములకు సంజ్ఞలు చేయుచుండిరి. రాజుగారు బ్లంటుగారితో మాట్లాడుచుండగా అటువంటి జర్మనుసైనికులు సుమారు 500 మంది ప్రత్యేక్షమైరి.

ఆ సమయమున బ్లంటుగారు రాజుగారికి న్యూజిలెండు సైనికుల ప్రతాపమును వివరించుచుండిరి.

కొండదాటిన తర్వాత అందరును గొల్లపాలెము చేరుకొనిరి. అచ్చట వీరికి అతిథిసత్కారము జరిగెను. కాచిన పాలువెన్న మీగడ రొట్టెలు మాంసము తీసికొనివచ్చి ఆ గొల్లవారు అతిభక్తితో వీరిని ఆదరింపజేసిరి. రాజుగారిపద్ద బ్రిటిషుసైనికులు తినుశ్రేష్ఠమైన మాంసముండెను. సంతృప్తిగా భుజించిన తర్వాత సూడాతీరము చేరుకొంటిమి. అప్పుడు కటికచీకటి. త్వరలో పలు తురుతో సహా నావ గోచరమయ్యెను. యుద్ధనిర్వహణమునకు తమ యునికి ఆటంకమని తోచుటే గ్రీసు రాజుగారి నిర్గమనమునకు కారణము."

సిరియాలో ఫ్రెంచిసేనలు

బ్రిటిషుపక్షం చేరుట

బ్రిటిషు విమానాలు సిరియాలో కరపత్రములు వేయుట

హైఫా, మే 25:—

బ్రిటిషు విమానాలు సిరియామీదకు వెళ్లి కరపత్రములను క్రింద వేసినవి. సిరియాలోని ఫ్రెంచివారు స్వతంత్ర ఫ్రెంచిసేనలపక్షము చేరవలెనని ప్రబోధించుచు ఆ కరపత్రములలో వ్రాయబడెను. ఈ కరపత్రములమీద కర్నలు కౌలెటుగారు సంతకము చేసిరి. వీరు ఇదివరలనే సిరియాసరిహద్దులనుదాటి పాలస్తీనాలోనికి వెళ్లిరి. అచటనున్న స్వతంత్ర ఫ్రెంచిసేనలతో చేరిరి.

ఆఫ్రికాయుద్ధం

(౫౫)

టోబ్రూకు, సోలుంపద్ద విశేషంలేదు

అబిసీనియాలో తొమ్మిదివేల శత్రుసైనికులు పట్టుపడిరి

కెయిరో, మే 25:—

మధ్యప్రాచ్యయుద్ధ ప్రకటనలో ఇట్లు తెలుపబడెను:—

లిబియా:—టోబ్రూకు, సోలుంప్రాంతముల రెంటిలోను, బ్రిటిషు గస్తీదళములు, ఫిరంగులు మళ్లీ చురుకుగా పనిచేసినవి.

అబిసీనియా:—సరస్సుల ప్రాంతమున యుద్ధన్యవహారములు తృప్తికరంగా నడుచుచున్నవి.

9 వేలమంది శత్రుసైనికులు చిక్కిరి

ఇంకా ఉత్తరమున, డెబ్రామార్కోసు నుండి ఏప్రెలుమాస ప్రారంభమున తప్పించుకొని, అక్షిస్ అబాబా ఉత్తరమున దారితెన్ను లేని కొండప్రదేశాలలో పట్టుపడకుండా తిరుగుచున్న పెద్ద ఇటాలియను సైన్యదళమును సుడానుసైన్యము, బ్రిటిషు అధికారులక్రింద నడచుచున్న అబిసీనియా దేశభక్తులు ఎదుర్కొనిరి. మూడు దినములు భయంకరమైన యుద్ధం జరిగినమీదట, శత్రుసైన్యము లొంగిపోయినది. 570 మంది ఇటాలియనులు, 5 వేలమంది ఇటాలియను వలసరాజ్యసైనికులు, 3 వేలమంది బందాలు భయపడుచేయబడిరి. 7 ఫిరంగులు, 170 మరఫిరంగులు, పట్టుకొనబడెను. ఆజట్టులో 700 మంది సివిలియనులుకూడ ఉండిరి.

బ్రిటిషు చిన్ననావ మునిగిపోయెను

కొద్దిజననష్టం కలిగెను

లండను, మే 26:—

అమెరికా కవాపోరీ చేసిన టాంపాబిక్కు పూర్వం చెందిన ఒక చిన్న నావ మునుగుబడినదనిన్నీ, కొంత జననష్టం కలిగినదనిన్నీ, అడ్మిరాల్టీవారు ప్రకటించిరి.

ఉత్తర ఐర్లండులో నిర్బంధసైనిక సేవ

ప్రకటన కొన్నాళ్లు ఆపబడినది

రోమను కాతలిక్కులు తీవ్రముగా ఆక్షేపించిరి

లండను, మే 25:—

ఉత్తర ఐర్లండులో నిర్బంధసైనికసేవను ప్రవేశపెట్టుట గురించిన ప్రభుత్వనిర్ణయము కొన్నాళ్లు ఆపియుంచవలసివచ్చునని రాయిటరు లాబీ విలేఖరి తెలుపుచున్నాడు.

ఆఖరు నిర్ణయము ఇంకా జరుగలేదని తెలిసినను చర్చిలుగారు ఉత్తర ఐర్లండు ప్రధాని జే. యం. ఆండ్రూసుగారు, ఒకటే పర్యాయము నిర్బంధసైనికసేవ అమలుపరచుచున్నామని ప్రకటింతురని ముందు అనుకొన్నారు. కాని, ఇటీవల ఆసంగతి పార్లమెంటులో ప్రస్తావనకు రాగ, ఉత్తర ఐర్లండులోను, ఐరులోను కూడా చాలా ఆక్షేపణలు బయలుదేరినవి. ఆర్మాఘ్ ఆర్చిబిషప్ కార్డినలు మెకోరియున్నూ, ఉత్తర ఐర్లండు కార్మిక పక్షనాయకుడును నిర్బంధసైనిక సేవ ప్రవేశపెట్టకూడదంటూ ప్రకటనలు చేస్తారు.

పైగా, ఆ విషయం గురించి పీరు ప్రభుత్వాభిప్రాయప్రకటనకనువినడానికి గాను సోమవారంనాడు డెయిలు సమావేశాన్ని డీబెలరాగారు పిలిచారు.

ఉత్తర ఐర్లండు మంత్రులు నిర్బంధసైనికసేవ ప్రవేశపెట్టడానికి అనుకూలంగాఉన్నారని తెలిసినదే కాని నిర్ణయం చేయవలసినది బ్రిటిషు ప్రభుత్వము. అందువల్ల ఆప్రభుత్వము ఈ సంగతినంతా మళ్లీ ఆలోచింపనిశ్చయించవచ్చునని రాజకీయ బృందములవారనుకొంటున్నారు. చర్చిలుగారితో మాట్లాడి, ఉత్తర ఐర్లండు ప్రధాని ఆండ్రూసుగారు నేడు బెల్ఫాస్టుకు తిరిగి చేరినారు.

కాతలిక్కుల ఆక్షేపణ

ఉత్తర ఐర్లండులో నిర్బంధసైనికసేవ ప్రవేశపెట్టు సూచనను అధిక్షేపించుటకు లండను డెర్రీపట్టణములో, ఇతరచోట్ల కాతలిక్కులు సభలు జరిపిరి. ఈ సూచన "పాపిష్టి"దని డెర్రీ రోమను కాతలిక్కు బిషప్ సభకు సందేశం వ్రాసిపంపెను.

రషీదాలీ

టర్కీకి పోదలంచుట

రషీదాలీ మంత్రులు బాగ్దాదునుండి పారిపోవుట

సిరియా-ఇరాకు సరిహద్దుమార్గములు మూయబడుట

అంకారా, మే 25:—

రషీదాలీగారు ఇరాకునుండి టర్కీకి పోవుటకై అనుమతి పత్రము నొసంగవలసినదిగా టర్కీప్రభుత్వమును కోరిరి.

ఇరాకుసైనికశాఖామంత్రి పలాయనం

ఇరాకులోని సైనికశాఖామంత్రిగా నుండిన నాజీపాషతుగారు బాగ్దాదునుండి టర్కీకి పారిపోయిరి. టర్కీలో వారి భార్యాపిల్లలు యావత్తుకుటుంబము కలదు. అందువల్ల టర్కీకి వెళ్లిరి. రషీదాలీగారి మంత్రులదరును బాగ్దాదునుండి మోసూలుకు వెడలిపోవుచున్నారు. వారిలో కొందరు టర్కీకి వెడలిపోవుచున్నారు. ఇరాకులోని బ్రిటిషుసేనల యుద్ధసన్నాహములు విజృంభించుచున్నవి

ఇరాకు ప్రాంతప్రభుత్వమును ధిక్కరించి రషీదాలీప్రభుత్వమును ఆమోదించిన ఇరాకు సేనలలోని యువకులు చాలామంది సైన్యము విడిచి వెడలిపోవుచున్నారు.

ఇరాకు భజానామంత్రి పర్షియా పోవుట

లండను, మే 25:—

ఇరాకులోని భజానామంత్రియగు నాజీసువాయిదీగారు తమ కుటుంబమును తమతో తీసికొని పర్షియాకు వెళ్లిరి. వీరు రషీదాలీ మంత్రివర్గమునకు చెందినవారు. రహదారీశాఖామంత్రికూడా సకుటుంబంగా పర్షియాకు వెళెను.

రషీదాలీగారి భార్యా కుమార్తె టర్కీకి చేరిరి. అంకారానగరం చేరిరి. రషీదాలీగారి సైనికశాఖామంత్రియగు నాజీపాషాకతుగారి కుటుంబంకూడా అంకారాచేరెను.

రషీదాలీ ప్రయత్నభంగం

అంకారా, మే 25:—

రషీదాలీ ఆట సాగలేదు. అందుకు కారణమేమనగా:—(1) రషీదాలికి జర్మను సహాయం అనుకొన్నప్రకారం రాలేదు. (2) ఇరాకియా రాజ్యం రషీదాలీని అభిమానించలేదు. టర్కీ, పర్షియా, ఆఫ్ఘనిస్థానములు కూడా రషీదాలీని ఆమోదించలేదు.

సిరియా-ఇరాకు సరిహద్దు మార్గములను మూసివేయుటవల్ల కూడా రషీదాలీ ఆట సాగలేదు.

జర్మనులు క్రీటు యుద్ధంలో మునిగియున్నారు. రషీదాలికి దేశంలో అనుచరవర్గం ఎక్కువగా లేదని జర్మనులు గ్రహించారు. అందువల్ల రషీదాలికి ఎక్కువగా జర్మనులు సాయం చేయడం లేదు.

జర్మను రాయబారిని కలిసికొనుటకు గషీదాలీ ప్రయత్నం

రషీదాలీగారు టర్కీకి పోవలెనని కోరుచున్నారు. టర్కీలోనికి వచ్చుటకు అనుమతి పత్రము కావలెనని దరఖాస్తుచేసిరి. టర్కీలో జర్మను రాయబారియగు వాన్ పాపెనుగారు కలరు. బహుశః రషీదాలీగారు వాన్ పాపెనుగారిని కలిసికొని మాట్లాడుటకై టర్కీలోనికి పోవలెనని కోరుచున్నట్లున్నది.

ఫిన్లండు పత్రికల అభిప్రాయం

రష్యనుపత్రికల చీవాట్లు

మాస్కో, మే 25:—

రష్యాలో సారవంతమైన యూక్రేను పరగణాను రష్యాప్రభుత్వం జర్మనీకి నుత్తరివ్వదలంచి యున్నదని ఫిన్లండు పత్రికయొకటి ప్రకటించెను. ఈ ప్రకటనను గూర్చి ప్రవాదా అను రష్యను పత్రిక యిట్లు వ్రాసెను.

ఫిన్లండు ప్రజలమెదడు వట్టి మట్టిసుద్ద. వాళ్ల కేమి చెప్పినను బోధపడదు.

చేపలు పొలాలలో కూలిపనులు చేస్తున్నవని రష్యరాయితులు పాడేపాటవిని ఫిన్లండు పత్రికలు దేపటిరోజున రష్యాలో పొలములందు చేపలు కూలిపనులు చేయుచున్నవని కూడా వ్రాయగలరు.

క్రీటుయుద్ధము

(౫౫)

జర్మనుల బాంబులవర్షము

బ్రిటిషువారు పట్టుకొన్న పట్టణములపై క్రూర విమానదాడులు

మలేమీపై తీవ్రమగు బ్రిటిషువిమానదాడి

లండను, మే 26:—

శనివారం మధ్యాహ్నం రెండు గంటలనుండి రాత్రి 8 గంటలవరకు, 6 గంటలసేపు కానియా రెటిమో హెరాక్లియనుల మీద జర్మను బాంబుల వర్షము, మధ్య పెలియాట అను నది లేకుండ నిరంతరముగా కురిసినది. ఇంత భీషణముగ దాడి హాలెండులోని రాటర్డాములో తప్ప వేరెచ్చటను చూడలేదు. పౌరజనులకు హాని కలిగించకూడదను దయాదాక్షిణ్యములు ఈదాడులు జరిపిన జర్మను వైమానికులకు బొత్తుగా లేకుండెను. రెటిమో హెరాక్లియనులు ఇప్పుడు బ్రిటిషువారి వశములో నున్నవి. ఇచ్చట తాము నిలువజాలమని జర్మను సైనికులు తెలిసికొనగానే జర్మను వైమానికులు ఇచ్చటనున్న బ్రిటిషు సైన్యమును నాశనము చేయు నుద్దేశ్యముతో ఈ దాడులను ప్రారంభించెను. పై పట్టణములలోని గొప్ప బజారు లన్నియు నాశనమైనవి. కాని, లండనువాసులవలె క్రీటువాసులు గూడ అపరిమితమగు స్థైర్యమును కనబరచిరి. భయపడి ఇటునటు వీధులలో పరుగెత్తక పోవుటవల్ల విమానదాడులవల్ల మరణించినవారి సంఖ్య చాలాతక్కువగనున్నది. సైనుంచి బాంబులు పడుచుండగా, సముద్రములో బాంబులవల్ల మరణించిన చేపలను పట్టుకొనుటకై క్రీటు యువకులు వుత్సాహముతో సముద్రములో ఈదుకొని పోవుచుండిరి.

శనివారమునకు ముందు గురువారమునాడు హెరాక్లియనుమీదను, శుక్రవారము నాడు రెటిమోమీదను జర్మను విమానములు భీషణముగా విజృంభించెను.

బ్రిటిషు విమానముల చర్యలు.

బ్రిటిషువిమానము లూరుకుండుటలేదు. 23 వ తేదిని పెద్ద బ్రిటిషుబాంబు విమానములు మలేమీ విమానాశ్రయముపైన దెబ్బతీసి దానిలోనున్న ఒకపెద్ద జర్మను విమానమును ధ్వంసముచేసెను. విమానాశ్రయములో చాలాచోట్ల నిప్పంటుకొనెను. పగటిపూట ఈవిమానాశ్రయముపై జరిగినదాడిలో 10 జర్మను విమానములు నాశనమైనవి. గ్రీసునుండి జర్మను సైనికులను మలేమీకి మోసికొనివచ్చు విమానములపైనను నాటికి తోడుగానున్న విమానములపైనను బ్రిటిషు విమానములు లంఘించి తీవ్రముగా పోరు సలిపెను.

క్రీటులోగాక ఇతరదేశములలో స్థావరము లేర్పరచుకొన్న బ్రిటిషువిమానములు క్రీటుకు వచ్చి 4 జర్మను సైనికరవాణా విమానములను కూల్చినవి.

జర్మనుసైనికుల నెక్కువమందిని చేర్చగలుగలేదు

శనివారమునాడు జర్మనులు క్రీటుకు చేర్చిన జర్మను సైనికులసంఖ్య అంతకుముందు రోజులకన్న తక్కువ.

మలేమీ కానియా లమధ్య జర్మను బ్రిటిషు సైనికులెదుటపడి ద్వంద్వయుద్ధము చేయుచున్నారు.

బ్రిటిషు సైనికాధికారి ధైర్యము

ప్రముఖ బ్రిటిషు సైనికాధికారియగు హేవుడ్ గారిట్లు చెప్పిరి:—

"గ్రీసునుండి లేచివచ్చుటయు క్రీటులో యుద్ధము సాగించుటయు బ్రిటిషు కార్యక్రమములో అతి ముఖ్యమగు అంశములు. క్రీటులో బ్రిటిషువారు నిలువబడగలరని చెప్పవచ్చును. జర్మనులు మెండితనముగా క్రీటులో సైనికులనుదించినను వారికి సఫలయి లందజేయగలుగుట చాలా కష్టము. ఎదుటపడి పోరినచో మనసైనికులు జర్మను సైనికుడు తీసుగాడు."

ఇటాలియనుల ప్రచారం

క్రీటు చుట్టుప్రక్కల నున్న సముద్రములో పనిచేయుచున్న బ్రిటిషు యుద్ధనావలు జర్మను దాడులకు వెరచి క్రీటుదీవులకు చేర్చుకొన్నవనియు సముద్రములో తలచూపుటకు సాహసించుటలేదనియు ఇటాలియను ప్రకటన వెలువడినది.

క్రీటులో బ్రిటిషు యుద్ధనావ లెచ్చటనన్నవో తెలిసికొనుటకు ఇటాలియనులు పన్నినతంత్రమే ఈ ప్రకటన. ఈప్రకటనను గురించి బ్రిటిషుప్రభుత్వమెట్టి వ్యాఖ్యానమును చేయదలచుటలేదు. వ్యాఖ్యానము చేసినచో కొన్నిరహస్యములను బయటపెట్టినట్లగును.

అమెరికాకు జర్మను నౌకాధిపతి హెచ్చరిక

కాన్వాయి పంపుట యుద్ధచర్యగా పరిగణింపబడును

జర్మను యుద్ధనావలు బదులుచర్య తీసుకొనును

అమెరికా గస్తీలవల్ల జర్మను నావలు మునిగినవి

ఉత్తర అట్లాంటిక్‌లో బ్రిటిషు నావలు

(౫౫)

శత్రు నావలను ఇంకా వెంటాడుచున్నది

ఉత్తర సముద్రములో ఒక శత్రునావ ముంచివేయబడెను

లండను, మే 25:—

ఉత్తర అట్లాంటిక్‌లోని బ్రిటిషు యుద్ధనావలు జర్మను నావలను సమీపించి, వాటిని యుద్ధానికి దింపడానికిగాను ఇంకా వెంటాడుచున్నవి. అని ఆదివారం రాత్రి అడ్మిరాల్టీవారు ప్రకటించిరి.

శనివారం యుద్ధంలో బ్రిటిషు క్రూయిజరు "హుడ్" బ్రద్దలైపోయిన తర్వాత జర్మనునావలు తప్పించుకొని పారిపోవడానికి యత్నించినవి. ఆ సాయంత్రం బ్రిటిషు విమానాలు ఆ నావలపైకి టార్పెడోలు ప్రయోగించినవి. అంగుళం ఒకటైన శత్రువు నావకు తగిలియుండును.

ఉత్తరసముద్రంలో ఒక శత్రునావను ముంచుట

ఉత్తరసముద్రములో 2500 టన్నుల ప్రమాణం గల రెండు శత్రునావలపై బ్రిటిషు విమానములు దెబ్బతీసినవి. ఒకటి మునిగిపోయిందని నమ్ముతున్నారు: రెండవది ఒకపైపుకు ఒరిగిపోవుచుండెను.

మరికొన్ని నావలపైన బాంబులువేయబడినవి. మరఫిరంగులు ప్రయోగించబడినవి. వెళ్లిన బ్రిటిషు విమానాలలో ఒకటి తిరిగిరాలేదు, అని విమాన మంత్రివర్గంవారు ప్రకటించుచున్నారు.

టోకియో, మే 25:—

"కొలంబస్" అను జర్మనునావ, మరికొన్ని జర్మను వర్తకనావలు ఉత్తర అట్లాంటిక్‌లో యునైటెడుస్టేట్సు నావలు గస్తీతిరుగుటవల్ల బ్రిటిషువారికి బలియైనవని జర్మను నౌకాదళాధిపతి గ్రాండ్ అడ్మిరల్ రేదరు తెలిపెను. డోనిజ్ ఏజెన్సీయొక్క బర్లిను విలేఖరికి ఆసంగతి తెలిపెను.

అమెరికా నైఖరిని జర్మను అడ్మిరాల్టీవారు చాలా తీవ్రంగా విమర్శిస్తున్నారని అడ్మిరల్ రేదరు చెప్పెను.

తాటస్థ్యము, దురాక్రమణ, యుద్ధము ఈ మూడింటికి భేదమును లేకుండ జేయడానికి యునైటెడు స్టేట్సు సాధ్యమైనదంతా చేయుచున్నది అని అతడనెను.

అమెరికను నావలు యుద్ధసామగ్రిని కాన్వాయి చేయుట స్పష్టమైన యుద్ధచర్య, జర్మనీపై అకారణమైన దౌర్జన్యము, అని అతడు చెప్పెను.

జర్మను యుద్ధనావలు తమ సాక్షుచలాయించుటకు అమెరికను యుద్ధనావలు అడ్డుపడితే, అవసరమైతే ఆజర్మను యుద్ధనావలు బలప్రయోగము చేయును.

ఉత్తర అట్లాంటిక్‌లో అమెరికను గస్తీనావలవల్ల కొలంబస్ మరికొన్ని జర్మను వర్తకనావలు బ్రిటిషువారికి బలియైనవి. జర్మను యుద్ధనావ ఘలానిచోట ఉన్నదని బ్రిటిషు అడ్మిరాల్టివారికి అమెరికను యుద్ధనావ తెలిపినప్పుడు, ఆజర్మను యుద్ధనావ నాయకుడు చూస్తూ ఊరకుంటానని ఎవరు అనుకోరు. అట్లా తెలపడం యుద్ధచర్యగా భావించకతప్పదు. అలాంటి నావలను విరుద్ధచర్యలు, మానునట్లు చేయుటకు జర్మను నాయకుడు బలప్రయోగ మెనర్పుట న్యాయమే. అని గ్రాండ్ అడ్మిరల్ రేదరు తెలిపెను.

రాజకీయ ఖైదీలు

జెయిలులో వారి అవస్థలు

మద్రాసు ఒటర్లకు నాయకుల విన్నపము

చెన్నపురి, మే 26:— విడుదలైన సత్యాగ్రహులకు స్వాగతమిచ్చుటకు రాబోవు ఉపఎన్నికలలో కాంగ్రెసుకు ఓటునివ్వుమని ప్రజలకు విన్నవించుటకును, నిన్న సాయంత్రము పాత కాంగ్రెసు భవనముండినస్థలములో బహిరంగసభ జరుపబడెను. వి. ఎం. ఒబేదుల్లాగారధ్యక్షత వహించిరి.

శ్రీ కె. శేషగోపన్ గారు జెయిలు నుంచి వచ్చినవారికి స్వాగతమిచ్చిరి.

ఒబేదుల్లాగారు శ్రీనివాస అయ్యంగారిని సంస్మరించుచూ, ఎవరిఅభిప్రాయము లెట్టివైననూ వారియెడ అందరకు గౌరవము అదగముఉండియుండెననియు, 1926,27 ఎన్నికలలో కాంగ్రెసు జయముగాంచుటకు ఆయన ఎంతయు తోడ్పడిరనియు చెలుపుచూ తమిళ కాంగ్రెసుతరపున వారికుటుంబమునకు సానుభూతి తెలిపిరి.

'సోక్లాసువైదీలస్థితి అధ్వాన్నముగనున్నదనియు, వారికి సౌకర్యములు గూర్చుటకు యత్నము బాధ్యతప్రజలపై యున్నదనిరి.

కాంగ్రెసువారు బయటకు పోవుటజూచి దేశస్వాతంత్ర్యనిరోధకులు అధికారమును కైవసము జేసుకొనిరనియు, అందువలన తిరిగి కాంగ్రెసు వశముజేయుటకు ప్రజలు కాంగ్రెసుకే ఓటు చేయవలెననిరి.

డా. పి. సుబ్బరాయన్ గారు కీ. శే. శ్రీనివాస అయ్యంగారు స్వల్పముగ భిన్నాభిప్రాయముతో ఉండినను కాంగ్రెసు సంపూర్ణస్వాతంత్ర్య లక్ష్యమేర్పరచుకొనుటకు కారకులైరనియు, వారి మరణమువలన దేశమునకు గొప్పలోటు కలిగినదనియు చెప్పిరి.

తరువాత మేయరు వాసుదేవ్ గారు బీదలకు గావించిన సేవకు పొగడిరి.

సి. క్లాసు ఖైదీల కష్టములనుగూర్చి వివరించుచూ వారు పడుచున్న బాధలుచూచిన ఆశ్చర్యము గొలుపునవియు, జెయిలులో రాజగోపాలాచారిగారు రాజకీయముల ప్రసంగించ నీయరనియు, జెయిలులో ఆయనగీత, ఉపనిషత్తులు చదువుచుండుననియు వారి సాహచర్యము జెయిలులో ఎంతయు అభిలషణీయమనిరి.

మతకలహములు పాకిస్థానాందోళన ఫలితమేవనియు ఈ సందర్భమున మహాత్ముడు తెలిపినటుల వర్తించుకొనవలెననిరి.

అడ్వైజర్ల వ్రభుత్వం

అడ్వైజర్ల ప్రభుత్వము క్రిష్ణా, మలబారు జిల్లాబోర్డులను మూడేండ్లపాటు రద్దుచేయుచూ ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకముగ వర్తించిరనియు, 93 వ సెక్షనుక్రింద జరుగుచున్న పరిపాలనకు ప్రజలు ఆక్షేపణ తెలుపలేరని అమెరికా గారనిన దానికి, గాంధీగారు బ్రిటిషు ప్రభుత్వమున ఆపదలో అవస్థ పెట్టదలంపక పోవుట యే కారణమనియు, ఈ నగరములోని ఎన్నికలలో కాంగ్రెసు ఓటు నిచ్చి అమెరికి చక్కని సమాధానమిచ్చిరి.

నేడు మితవాదులు కాంగ్రెసుతో ఏకీభవించినది, బొంబాయి తీర్మానము ఆమోదించినచో శాస్త్రి, సర్పూరాగారలు సత్యాగ్రహము చేసెదమనినచో అమెరికారు వారితోకలెను అంగీకరించక ఎక్కడికి పోయెదరని అడిగెను.

శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు 'సి' క్లాసు ఖైదీలు హెచ్చుబాధలు పడుచున్నారనియు, గాంధీగారు పడుచున్న పరితాపముతో పోల్చినపుడు ఇవి లెక్కలోనికి రావనియు వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకే ఓటిచ్చి ప్రజలు కాంగ్రెసును బలపరచుచున్నారని చాటవలెననియు చెప్పిరి.

ఎ. కె. చంద్రశేఖర మొదలియారు, సి. ఎన్. ముత్తురంగమొదల్యారు, పి. ఎం. ఆదికేశవులునాయకర్, టి. చెంగల్వరాయన్ గారలు 'సి' క్లాసు ఖైదీల అవస్థలను తెలుపుచూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకు ఓటు నివ్వవలెనని చెప్పిరి.

అభివందనములతో సభ ముగిసెను.

శ్రీ దండు నారాయణరాజుగారి విడుదల

తిరుచునాపల్లి జెయిలు పరిస్థితి

చెన్నపురి, మే 26:— శ్రీ దండు నారాయణరాజు ఎం. ఎల్. ఎ. గారు 24 వ తేదీ తిరుచునాపల్లి జెయిలు నుండి విడుదలై తిరువణ్ణామలై వెళ్లి నిన్న సాయంత్రము మద్రాసు చేరిరి. తిరుచునాపల్లి జెయిలులో రాజకీయ ఖైదీ లందరు మొత్తముమీద శాంతియుతముగాను, ఆధ్యాత్మిక చింతతోనూ కాలము గడుపుచున్నారనియు, నూలు వడుకుచున్నారనియు, యెండలు జాస్తిగా ఉన్నవనియు, అచ్చట దుమ్ముతో బాధగా నున్నారనియు, నీటి యిబ్బంది తగ్గ లేదనియు చెప్పిరి.

కార్పొరేషను బై-ఎలెక్షను

నేడు 9 గురు నామినేషను దాఖలు చేసిరి

చెన్నపురి, మే 26:— మద్రాసు కార్పొరేషను కమిషనరు శ్రీ ఒ. పుల్లారెడ్డిగారి యెదుట ఈ క్రిందివారు ఆ యా డివిజనులకు నామినేషను దాఖలు చేసిరి:—

శ్రీ ఎస్. వి. నారాయణ అయ్యరు (37 వ డివిజను).

డా॥ పి. బి. అంగరాచారి (38 వ డివిజను).

డా॥ యు. క్రిష్ణరావు (7 వ డివిజను).

శ్రీ ఎస్. జీవరత్నం (2 వ డివిజను).

శ్రీ కె. సుబ్రహ్మణ్య అయ్యరు (36 వ డివిజను).

శ్రీ ఎస్. గణేశన్ (33 వ డివిజను).

శ్రీ ఎం. ఎస్. సుబ్రహ్మణ్య అయ్యరు (8 వ డివిజను).

శ్రీ పి. వి. కాళహస్తిశెట్టి (12 వ డివిజను).

శ్రీ సి. మోహనరంగ మొదల్యారు (14 వ డివిజను).

రేపుగూడా నామినేషను తీసుకోబడును

ఎగ్మూరు కోర్టు

18 గురు సత్యాగ్రహులకు శిక్ష

శ్రీ ఆర్. ఆర్. దళవాయికి రెండుమాసాలు శిక్ష

చెన్నపురి, మే 26:— ఆక్టింగ్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ వి. ఎన్. రఘునాథరావుగారు శనివారం సాయంత్రం తిరువల్లిక్కేణిలో సత్యాగ్రహము నొనర్చిన మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు ఏజెంటు శ్రీ ఆర్. ఆర్. దళవాయికి మరియురువురకును, నేడు నగరమునందు వివిధ ప్రాంతముల సత్యాగ్రహముచేసిన 10 మందికి భారతరక్షణ నిబంధనల క్రింద రెండేండ్లు మాసములు కఠినశిక్ష విధించి 'సి' క్లాసు సిఫారస్సుచేసిరి.

నేడు నగరములో సత్యాగ్రహము చేసిన అడ్వొకేటు శ్రీ ఎతిరాజులు రెడ్డిగారు (ఉ॥ ఆర్కాటు జిల్లా)కు రెండు మాసములు కఠినశిక్షయు, రూ. 100 జరిమానాయు, ప్రత్యామ్నాయముగ మరి యొక మాసము శిక్షయు విధించి 'ఎ' క్లాసు సిఫారస్సు చేసిరి రెండవదఫా నేడు సత్యాగ్రహము చేసిన శ్రీ ఎం. నటేశన్ ఎ. హెచ్. వీరరాఘవన్ గారలకు ఆరేడేమాసములు కఠినశిక్షయు, శ్రీ టి. కె. క్రిష్ణస్వామికి మూడుమాసములు కఠినశిక్షయు, శ్రీ చిదంబరంకు 10 వారములు కఠినశిక్షయు విధించి 'సి' క్లాసున సిఫారస్సుచేసిరి.

మైసూరు కాంగ్రెసు

నిర్మాణకార్యసంఘసభ

బెంగుళూరు, మే 25:— ఈనాళ వుదయం 9 గంటలకు బెంగుళూరు సెంట్రలు ఆఫీసులో కే.టి. భాష్యగారి అధ్యక్షతక్రింద మైసూరుస్టేటు కాంగ్రెసు నిర్మాణ కార్యసంఘసభ జరిగెంది. సభ్యులలో కే. టి. సత్యనారాయణశెట్టి, కె. చెంగల్రాయరెడ్డి, ఎన్. సి. తిమ్మారెడ్డి గార్లు వచ్చారు. టి. ఎన్. ఏ. ఆచార్యగార్లను ఆహ్వానించిన వారుకూడా వచ్చారు. 9 జిల్లాలలోను బెంగుళూరులోను మైసూరులోను జిల్లాకు వక సెంటరువంతున 11 సెంటర్లు యేర్పరచబడును. ప్రతి సెంటరులోను వక నాయకుడున్నూ 5 మంది వర్కరులున్నూ పాలకు వుంటారు. ఒక సెంటరుకు కనీసం 400 రూపాయలు వ్యయమవుతుంది. దీనిని నిర్మాణ కార్యక్రమ సంఘంవారు సమకూరుస్తారు. ఆ సెంటరు వున్న తాలూకా కాంగ్రెసు సంఘంవారున్నూ జిల్లాకాంగ్రెసు సంఘంవారున్నూ యీపనిని పరిపాలిస్తారు. అధ్యక్షుడున్నూ కార్యదర్శియున్నూ ప్రతి జిల్లాకువెళ్లి యీసెంటరులను యేర్పరుస్తారు అని కార్యదర్శి వ్రాశాడు.

వడదెబ్బకు బాటసారి చనిపోవుట

తేపల్లె, మే 24:— ఇచ్చటికి షుమారు 4 మైళ్ల దూరములో జేతపూడి కాల్వకట్టమీద గొరిగపూడి పరిహద్దులో ప్రయాణము చేయుచున్న బాటసారి వడదెబ్బకు చనిపోయినాడు. ఇది తెలిసి అధికారులు పంచాయతీ జరిపినమీదట శవదహనం జరిగినది. యీ బాటసారి యేవూరి వాడో యెవరో వివరములు తెలియలేదు.

(స్వ వి)

ఆంధ్ర సత్యాగ్రహం

(౧౩)

కోవెలకుంట్ల సత్యాగ్రహి విడుదల

మే 24:— గడచిన జనవరినెలలో సత్యాగ్రహముచేసి శిక్షలుపొందిన శ్రీ గంగూరు సుబ్రమణ్యం, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీ యమ్. నారాయణస్వామిచౌదరి తాలూకా కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ జి. కేశవరెడ్డిగార్లు తమతమ శిక్షా కాలములను పూర్తిచేసి యీనెల 22, 23 తేదులందు వరుసగా విడుదలయై ఇక్కడికి విచ్చేసిరి.

(స్వ వి.)

రాజమండ్రి సత్యాగ్రహుల విడుదల

మే 23:— ఈక్రిందిసత్యాగ్రహులు రాజమండ్రి సెంట్రలు జైలునుండి నేడు విడుదల కాబడిరి:—

1. మంగళగిరి రామదాసుగారు, అడ్డాడ గుడివాడ తాలూకా హరిజనులు- (2 మాసములు)

(2) బొమ్మిరెడ్డి కోటిరెడ్డిగారు పామర్రు గుడివాడ తాలూకా 3 మాసములు, రూ 50. జుల్మానా.

3) యస్. వెంకన్నగారు, పెద్దగోదావరి 3 మాసములు (రూ 100 జుల్మానా)

మే 24:— 1. కొరిమర్ల సుబ్బారావుగారు, కొరిమర్ల, గుడివాడ తాలూకా. 4 మాసములు.

2. దరిశిల లక్ష్మయ్యగారు బందరు- 3 మాసములు.

3. బందరు వీరాస్వామిగారు, హరిజనులు 4 మాసములు, బందరు. (స్వ. వి.)

శ్రీ పుతుంబాక శ్రీరాములుగారి విడుదల

తెనాలి, మే 25:— తెనాలితాలూకా పెదపాలెం వాస్తవ్యులు శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు తిరుమనావల్లి జైలునుండి విడుదలగాబడి తిరుపతి వగైరా దక్షిణాది పుణ్యక్షేత్రములు కేవించి వారి స్వగ్రామమునకు విచ్చేసిరి. 20 5-41 వ తేదీన తెనాలితాలూకా కూనిపూడి గ్రామంలో జరిగిన గుంటూరు జిల్లా బోర్డు కాంగ్రెసుపార్టీ సమావేశమందును, బోర్డు సాధారణ సమావేశమునందును, పాల్గొనిరి. (స్వ వి.)

తెనాలి తాలూకా సత్యాగ్రహుల విడుదల

శ్రీ అప్పర్తి వెంకటరత్నం (యడ్లపల్లి), శ్రీ మన్నె గోవిందరాజు (యడ్లపల్లి), శ్రీ నోళ్లగూడి పిచ్చయ్య (వడ్లపూడి), శ్రీ కావూరి అప్పయ్య(వేటపాలెం), శ్రీ అయిందపూడి చక్రధర్ (నేలపాడు), శ్రీ మర్రెడ్డి గురవారెడ్డి (తూములూరు), శ్రీ లంకిరెడ్డి సుబ్బారెడ్డి (వల్లభాపురం), శ్రీ జాస్తి రామస్వామి (కూచిపూడి), శ్రీ అనుమోలు గోపాలరావు (చినగాదెలవర్రు) గార్లు రాజమండ్రి శెంట్రల్ జైలునుండి విడుదల గాబడిరి.

(స్వ. వి.)

ఈశ్వరుడుగారు జామీనుమీద విడుదల చేయబడుట

నరసాపురం, మే 25:— నిన్నను నేను భాస్కర్ల ఈశ్వరుడుగారికి న్యూసెంసుక్రింద మాసబు మేజస్ట్రీటుగారు పదివారములు కఠినశిక్ష విధించరని వ్రాసియున్నాను. అయితే యిది న్యూసెన్సుకేసే గనుక శిక్షపైని అప్పీలుచేయుటకు నిశ్చయించుకుని జామీనుమీద విడుదల చేయవలసినదని పిటిషను పెట్టుకోగా అట్లు జామీనుమీద ఈశ్వరుడుగారిని విడుదల చేసిరి. (స్వ. వి.)

ఒక ఖైదీముక్కుమీద పోలీసు సూపరింటెండెంటు గుద్దుట

కాశీ, మే 25:— ముక్తినాథ ఉపాధ్యాయిగారిని విచారణ జేయకుండా కాశీ సెంట్రలుజెయిలులో సెక్యూరిటీ ఖైదీగా వుంచారు. పోలీసు సూపరింటెండెంటున్ను పోలీసువారును వచ్చి ఉపాధ్యాయగారిని తనిఖీచేస్తామంటే అతడు అంగీకరించలేదు. పోలీసుసూపరింటెండెంటు తనిఖీచేస్తూవుంటే ఉపాధ్యాయగారు సూపరింటెండెంటుకు కొట్టారు. ఆత్మరక్షణా నిమిత్తం సూపరింటెండెంటు ఉపాధ్యాయగారి ముక్కుమీద గుద్దాడు. అందువల్ల ఆ జయిలులో వున్న రాజకీయ ఖైదీలందరు రెండురోజులు నిరాహారదీక్షను పూనవలెనని నిశ్చయించారు. (అ. ప్రె.)



గానకళావిశారద అరిపురాల సత్యనారాయణమూర్తి (బెజవాడ)

ఈ సుప్రసిద్ధ సిడేలు నిపుణుడు ఉత్తర హిందూస్థానులో పర్యటన మొనర్చుచున్నారు.

అ.భా. పత్రికాసంపాదక స్థాయిసంఘసభ

హిందూపత్రికా సంపాదకులు అధ్యక్షత వహింతురు

ఢిల్లీ, మే 25:— సిమ్లాలో మే 30 తేదిని అఖిలభారత పత్రికా సంపాదక మహాసభా స్థాయిసంఘ సమావేశంజరుగును. గోర్టను కౌన్సిలులోని యీకమిటీ మందిరమందు సమావేశము జరుగునని సమావేశ కర్తలైన జే. యన్. సాహినీగారు ప్రకటించిరి. ఈక్రిందివారు సమావేశమునకు హాజరయ్యెదరు:— (1) తుషార కాంతి ఘోషుగారు (2) బాబు కాళీనాథ రేగారు (3) మహాదేవదేశాయిగారు (4) సి. ఆర్. శ్రీనివాసనుగారు (5) సురేశ సుజందారుగారు (6) కే. రామారావుగారు (7) యస్. ఏ. బ్రెల్వీగారు (8) మోహాన్ గారు (9) అమృతలాలు నేటుగారు.

సభాధ్యక్షతవహించెడి శ్రీనివాసనుగారు మే 29 తేదికి సిమ్లాచేరెదరు.

మదరాసు, మే 26:— ఈ సభ అధ్యక్షుడు న్యూ హిందూ పత్రిక మేనేజింగు ఎడిటరున్ను అయిన కే. శ్రీనివాసనుగారున్ను, స్వదేశమిత్రను పత్రికాసంపాదకుడైన సి. ఆర్. శ్రీనివాసనుగారున్ను యీనాళ పొద్దున్న బొంబాయి ఎక్స్‌ప్రెసులో బయలుదేరారు. వీరు బొంబాయిమీదగా సిమ్లా చేరతారు. సిమ్లాలో కె. శ్రీనివాసనుగారు రాజప్రతినిధితో యీనెల 31 వ తేదీని మాట్లాడుతారు. (అ. ప్రె.)

సత్యాగ్రహం చేస్తామని తెలిపినవారిని అరెస్టు చేయకపోవుట

ఆలూర్, మే 25:— సంయుక్తరాష్ట్రాలలో ఆలూర్‌లో 12 మంది సత్యాగ్రహం చేస్తామని అధికారులకు తెలియజేశారుగాని వారిని అరెస్టు చేయలేదు. (అ. ప్రె.)

సత్యాగ్రహంచేస్తామన్నందుకు శిక్షించబడినవారిని వదలివేయుట

పంజాబులో 260 మందిని విడుదలచేయుట

లాహోరు, మే 25:— సత్యాగ్రహం చేస్తామని అధికారులకు వ్రాసినందుకు పంజాబులో అన్ని జిల్లాలోను వారాంతుందికి శిక్షవేశారు. సత్యాగ్రహం చేస్తామని తెలపడం నేరం కాదని పంజాబు హైకోర్టువారు ఒకకేసులో తీర్పు చెప్పినందున యీరీతిగా శిక్షించబడినవారి నందరిని వదలివేయవలెనని పంజాబు దొరతనంవారు ఆజ్ఞాపించారు. ఈరీతిగా శిక్షింపబడినవారు 262 మంది వేరువేరు చెరసాలలో వున్నారు. వారిలో 250 మందిని వదిలేశారు. తక్కిన 12 మందినికూడా త్వరలోనే వదిలేస్తారు.

మాష్టరు గారీలాలుగారిమీద కేసును కొట్టివేయుట

సారుఘూరా మే 25:— పంజాబులో లాల్గోడాలో మ్యునిసిపలు సంఘసభ్యుడుగా వున్న మాష్టరు గౌరీలాలుగారు రాజద్రోహకరంగా మాట్లాడారని వారిమీద తేబడిన కేసును యీనాళ జిల్లా మేజస్ట్రేటు కొట్టేశాడు. (అ. ప్రె.)

కాంగ్రెసువాదులకు సూచనలు

అ. భా. కాం. సంఘకార్యదర్శి ఉత్తర్వు

చెన్నపురి, మే 26:— ఆంధ్రదేశమందలి కాంగ్రెసు వాదులు స్థానిక సంస్థల పార్టీ సభ్యులు గాని, పార్టీ అధికారులు గాని, బాధ్యతగల మరే కాంగ్రెసువారులుకాని ఏ వ్యవహారములందును నేరుగా అ. భా. కాం. సంఘము వారితో గాని, గాంధీగారితో గాని ఉత్తరప్రత్యుత్తరములు జరుపరాదని ఆట్టి అవసరమేదైన వున్నచో రాష్ట్ర కాంగ్రెసు సంఘము ద్వారానే తెలుపవలెనని అ. భా. కాం. కార్యదర్శి శ్రీ. జె. బి. కృపలానిగారు మే 15 వ తారీఖున ఆం. రా. కా. సంఘము వారు తెలుపుచున్నారు.

కొత్వాలుబజారు అన్నదాన సమాజం

ఒక ధార్మికుడు వెయ్యిమందిబీదలకు అన్నదానంచేయుట

మదరాసు, మే 25:— కొత్వాలుబజారు అన్నదాన సమాజంవారి యేర్పాటుప్రకారం శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంచారిటీలకు ప్రస్తుతం ధర్మకర్తగా వున్న బాంకరు జి. శ్రీరాములుచెట్టిగారు యీవారాళపొద్దున్న సమాజంవారి భవనంవద్ద 1000 మంది బీదవారికి ఫలాహారాలతోకూడి సంతుష్టికరంగా భోజనాలను పెట్టించారు. అని అధ్యక్షుడు ఏ. కృష్ణస్వామినాయుడుగారు వ్రాశారు.

మదరాసు విశ్వవిద్యాలయం

సెనెటుసభ్యులవదవులు

దండు నారాయణరాజుగారి ప్రకటన

మదరాసు, మే 26:— మదరాసు విశ్వవిద్యాలయం సెనెటుసభలో 4-4-1941 వ తేదీని మూడు స్థానాలకు మదరాసు లెగ్జిస్లేటివు కౌన్సిలువారు సభ్యులను యెన్నుకోవలసివచ్చింది. ఎన్నికల అధికారి ఆస్థానాలను పూర్తిచేయించాడు.

28-1-1941 వ తేదీనుంచిన్నీ 8 స్థానాలు ఖాళీ అయినాయి. వీటి నిప్పటివరకు పూర్తిచేయనేలేదు. మదరాసు అసెంబ్లీవారు యీ 8 మందిని యెన్నుకొనవలెను. వీరిని యెన్నుకొనుటకు సైనుఘాన్సలరు తేదీని నిర్ణయించవలెను. అసెంబ్లీ అధ్యక్షుడుగాని, అతని అనుమతితో కార్యదర్శిగాని ఆ తేదీని ఎన్నికలను జరపవలెను. ఈ స్థానాలకు సాధ్యమైనంతత్వరలోనే యెన్నికలను జరపవలెనని విశ్వవిద్యాలయం 5 వ నిబంధన 3 వ ప్రకరణంలో వుంది. మదరాసు అసెంబ్లీ రద్దుచేయబడలేదు. గనుక యీస్థానాలను పూర్తిచేయడానికి సైనుఘాన్సలరు యిప్పటివరకుప్రయత్నించకపోవడం చాలా వింతగావుంది. దీనికి దొరతనంవారు సమాధానం చెప్పవలసివుంది

గాడిగ్రామంలో ఇద్దరు ఆంధ్రఢిల్లీ యాత్రికులరెస్టు

వారి స్వస్థానములకు పంపివేయబడిరి

చెన్నపురి, మే 26:— గుంటూరుజిల్లా వాస్తవ్యులు శ్రీ బొడ్డుపల్లి కృష్ణమూర్తి, నెల్లూరుజిల్లా వాస్తవ్యులు శ్రీ యాగంటి రామలింగం ఆంధ్రదేశంలో సత్యాగ్రహం చేసి అరెస్టుకానందున ఢిల్లీ అభిముఖులై పోవుచుండగా మధ్యరాష్ట్రములో, బాలాఘాట్ జిల్లా గాడిగ్రామంలో మే 11 తారీఖున అరెస్టుచేయబడి రెండురోజులు లాకప్‌లో నుంచబడి, తరువాత 12 రోజులు రిమాండు నందుంచబడి, మే 22వ తేదీన ఘోండియా పోలీసుబందోబస్తుతో వారి వారి స్వస్థానములకు పంపివేయబడినట్లు తెలియుచున్నది.

కీ॥ శే॥ గొల్లపూడి సూర్యనారాయణపంతులు

25 సం॥లుగ ఆంధ్రపత్రిక చందాదారులు

విశాఖపట్నం, మే 24:— 25 ఏండ్లుగ ఆంధ్రపత్రిక చందాదారుగనున్న శ్రీ గొల్లపూడి సూర్యనారాయణపంతులుగారు (అడ్వోకేట్) 8 వ తేదీన మరణించిరని తెలుపుటకు చింతిల్లుచున్నాను. (ఇ. వి)

ఇరాకులో శాంతి యేర్పరుచుట

రీజంటు అబ్దుల్ ఇలాగారి ప్రకటన

జరుసలెమ్, మే 26:— ఇరాక్ రీజంటు ఎమీర్ అబ్దుల్ ఇలాగారు ఇరాక్ ప్రజలకు ఈ క్రింది ప్రకటనము గావించియున్నారు.

చాల జననష్టము, ఆస్తికినష్టము ప్రజలకును, పిల్లలకును కష్టములు కలిగించిన ఈ యుద్ధము నుండి దేశమును తప్పించుటకు ఇరాకు తిరిగి వచ్చుచున్నానని యిదివరకు గావించియుండిన ప్రకటనలో నేను చెప్పియుంటిని. దేశములో శాంతి యేర్పరుచుటకు నేనిప్పుడు దేశమునకు వచ్చినాను. ఆక్సిస్ రాజ్యములు యిష్టప్రకారము చేసి, కేవలము ద్రవ్య కాంక్షతో దేశమును ఘోరయుద్ధములోనికి దించినవారిని దేశమునుండి పారద్రోలు కార్యమున రాజభక్తి కలవారందరికిని తోడ్పడుటకు నేను వచ్చియున్నాను. దేశాభివృద్ధికరమగు ప్రభుత్వ మేర్పరుచు కార్యమున నందరు నాకు తోడ్పడుదురుకాక యని కోరుచున్నాను.

ఇరాకులో బ్రిటిషు సైనిక విజృంభణము

అంకారా, మే 26:— అమెరికాలో తయారైన విమానములను ఇరాకులో బ్రిటిషువారు పయోగించుచున్నారు.

యూఫ్రెటిసునదిలో ఫిల్లుజా వంతెనపై దాడి, ఫిల్లూజాకు తూర్పున బ్రిటిషుసేన విజృంభించుచున్నది.

బ్రిటిష్ విమానదాడి

కైయిరో, మే 25:— ఇరాకుసేనలు కొన్ని కుర్మెటాలీవద్ద కందకములలో స్థావరమేర్పరచుకొనియున్నవి. ఆ సేనలపై బ్రిటిష్‌విమానాలు బాంబులు వేసినవి. హబ్బానియాలోని బ్రిటిషు సైనిక మకాములమీద బాంబులు వేయబడెను. కాని స్వల్పనష్టము మాత్రమే కలిగెను.

అబిసీనియాలో

అబిసీనియాలో గొండారు ప్రాంతంలో గోయాంగు కోటమీద ఇటాలియను సేనలు కలవు. ఆకోటమీద బ్రిటిషు విమానాలు బాంబులను వేసెను. ఓమో నదీతీరముమీద విమానస్థావరంలను ఇటాలియను సైనికులు ఆమర్చియుంచిరి. వానిపై బ్రిటిషు విమానాలు బాంబులను వేసెను. మరఫిరంగులను పారుచేసి కాల్చెను.

బ్రిటిషు విమానమొకటి క్రీటులో నష్టమైనది.

ఫలూజావద్ద రోడ్డు మరమ్మతులు

కైయిరో, మే 25:— ఫలూజా సమీపమున రోడ్డును బ్రిటిషు సేనలు మరమ్మతు చేయుచున్నది. బాస్రా నుండి టైగ్రిస్‌నదికి ఎగువను 6 మైళ్లదూరములో నోకచోట్ల రషీదాలీగారి సేనలుకలవు. ఆ సేనలతో బ్రిటిషుసేనలకు పోరాటం జరిగింది. బ్రిటిషువిమానాలు బ్రిటిషు సేనలకు తోడ్పాటుగా పనిచేసినవి. బాస్రాలో పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నవి.

ఆస్ట్రేలియా-నెదర్లెండ్సు ఇండీస్ సహకారము

జర్మనుల ప్రవేశమును ఆపును

ఈస్టిండీసు ప్రచురణశాఖాధికారి ప్రకటన

సిడ్నీ, మే 26:— ఆస్ట్రేలియా నెదర్లెండ్సు ఇండీసు సహకార మెంత అవసరమో స్పష్టము చేయుచు, శత్రువుకు వుపయోగపడగల ప్రతి నూనెగనిని, ప్రతి ఫాక్టరీని, ప్రతి స్టోరును మేము నాశము చేయుదుము అని ఈస్టిండీసు ప్రచురణ శాఖాధికారి కిట్‌మెనుగారు ప్రకటించిరి. ఆస్ట్రేలియాకును, ఈస్టిండీసుకు అనుకూల భావ మెర్పడుటో జర్మనులు ఈ ప్రాంతములోనికి ప్రవేశింపకుండ చేయుట చాలవరకు సాధ్యమవునని ఆయన చెప్పెను. ఇతర దేశములు మాకు సహాయము చేసినను చేయకపోయినను మేము పోరాడెదము అని ఆయన చెప్పెను.

అహమదాబాదులో అల్లరులు

ఒకనిని కత్తితో పొడుచుట

అహమదాబాదు, మే 25:— ఈనాళ మధ్యాహ్నం అహమదాబాదులో అస్టోడియాద్వారానికి ఆవతల ఒకనిని కత్తితో పొడిచారు. వెంటనే పోలీసువారు యిద్దరిని అరెస్టుచేశారు. (అ. ప్రె.)

గ్రీసు యుద్ధఫలితము

2200 మంది న్యూజిలాండు సైనికులు కనబడుటలేదు

వెలింగ్టను, మే 25:— గ్రీసు యుద్ధంలో 2200 మంది న్యూజిలాండు సైనికులు కనబడుటలేదని కైయిరోనుండి న్యూజిలాండు ప్రధాని శ్రీ ఫెజరుగారి వద్దనుండి వార్తవచ్చినదని తాత్కాలిక ప్రధాని నాష్‌గారు తెలిపిరి.

ఈ సైనికులు క్రీటులోలేరు. ఈజిప్టులో లేరు. అందువల్ల వారు యుద్ధబైదీలుగా నున్నారని చాలావరకు అనుకొనవలసియున్నదని న్యూజిలాండు ప్రభుత్వానికి కొంచెం నమ్మకంగా తెలిసింది.

జర్మనీలోని ఫ్రెంచి సైన్యాధికారులు

573 మంది స్వదేశానికి పంపబడిరి

విచీ, మే 25:— జర్మనీనుండి స్వదేశానికి పంపబడిన 573 మంది ఫ్రెంచి సైనికాధికారులు రైలులో మార్సెయిల్సుకు ఆదివారంనాడు వచ్చినారని అధికార ఫ్రెంచి వార్తాసంఘం తెలుపుచున్నది. అందులో ఇద్దరు సేనానులు, సుమారు 100 మంది పెద్దఅధికారులుండిరి. కొంతమందిని సైనికాస్పత్రులకు పంపిరి. తక్కినవారిని కాటాడి ఆజర్ పొడుగున అనేకచోట్ల ఉంచెదరు.

పట్టుకొనబడిన జర్మనునావలు

ప్రయాణాలకు వినియోగింపబడుట

మెక్సికోసిటీ, మే 25:— పట్టుకొనబడిన జర్మను నావలతో మెక్సికోరేవులకు, హవానా, న్యూయార్కు-మధ్య రాకపోకలు నడపుటకు ప్రభుత్వంవారి యాజమాన్యమున ఒక కంపెనీ వెరాక్రూజులో స్థాపింపబడినది.

ఇటాలియను డిస్ట్రాయరు మునుగుట

లండను, మే 25:— మధ్యధరా సముద్ర తూర్పుభాగములో ఒక ఇటాలియను డిస్ట్రాయరు ఒక టార్పెడో బోటు మునిగినట్లు ఇటాలియను ప్రకటనలో కలదు.

ప్రొద్దుటూరు ఆర్యవైశ్య మహాసభ

విద్యార్థులకు ఉచితంగా భోజనం బస

ప్రొద్దుటూరు, మే 24:— ప్రొద్దుటూరులో న్యునిసిపలు హైస్కూలును జూను నెల 11వ తేదీని తెరుస్తారు. ఈస్కూలులో చదవగోరే ఆర్యవైశ్య విద్యార్థులలో బీదవారికి ఉచితంగా యీసభవారు భోజనం బస యేర్పాటుచేశారు. ఈ సహాయమును పొందగోరేవారు 1941 జూనునెల 5వ తేదీలోగా యీసంఘాధ్యక్షునకు దరఖాస్తులను పంపవలెను. వర్ణం, వయసు, చేరగోరే తరగతి వీటిని తెలుపవలెను. విద్యార్థి యోగ్యుడు, విధేయుడు, బీదవాడు అని అతని స్వగ్రామంలో యిద్దరుప్రముఖుల వద్దనుంచి సర్టిఫికేట్లను తీసుకొని వాటిని దరఖాస్తుతో కూడా పంపవలెను. అని సూపరువిజను కమిటీ సభ్యుడు కె. యం. సుబ్బయ్యశెట్టిగారు వ్రాశారు.

నేటి ఎండవేడిమి

అత్యధికోష్ణం	డిగ్రీలు	101.9
అల్పోష్ణం	డిగ్రీలు	87.0

ప్రదుర్గాకళామందిరము

బెజవాడ.

26-5-41 సోమవారం

మొదలు

టాలీవుడ్ స్టూడియోవారి హిందీ

టాకీఫిల్ము

స్త్రీ సామర్థ్యం

లేక అబలా-కి-శక్తి

ఈ ఫిల్ములో చూపబడే "డాన్సుల"

లో అనేక ఫాషన్లు చూడవచ్చు.

మిస్ పెరీక్ - మిస్ ప్రేమలతా

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు

వార్తాఫిల్ము చూపబడును.

విదేశధరలు

(ప్రత్యేకపర్యిన్)

మూరకము

లండను, మే 24:—

	కడపటిధర	తొలిధర
న్యూయార్కు	4.02 1/2	4.02 1/2
ప్యారిసుకు	—	—
బెర్లినుకు	—	—
జూరిక్	40.50	40.50
మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
ఆమ్స్టర్డామ్	—	—
బ్రుస్సెల్సుకు	—	—
మిలాన్	—	—
బరకాకు	17.30/17.40	17.30/17.40
బొంబాయి(కొ)	1/5-15/16	1/5-15/16
బొంబాయి (వి)	1/6	1/6

న్యూయార్కు డూడి

న్యూయార్కు, మే 24:—

	కడపటిధర	తొలిధర
లండను	13.18	13.20
అక్టోబరు	13.34	13.37
డిసెంబరు	13.38	13.40
జనవరి 1942	13.38	13.39
మన్యారకము పౌండు	13.60	13.6[illegible]

July (Highest) 13.28 at 10.02 A. M.
(Lowest) 13.18 at 11.58 A. M.

న్యూయార్కు మూరకము

న్యూయార్కు, మే 24:—

[illegible] కొనుగోలు తేటి అమ్మకపు
[illegible] లండను మీద
4.08½ 4.08½

చెన్నపురి ధరలు

మదరాసు, మే 26:—

మూరకము

బి. సి. రేటు తంతి		17-7/8
బి. సి. రేటు దర్శనము		17-7/8
బ్యాంకు అమ్మకము తంతి		17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము		17-15/16
బ్యాంకులు కొనుగోలు		
డిటా. డిటా		13-8/32
బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసములు		
వాయిదా		18¼ పెన్నీలు

స్టెర్లింగ్ డాలర్లు బ్యాంకులు-అమ్మకము
దర్శనం రు 158 లు 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము
తేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు
షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము తేక
టి. టి. రు 20¼ లు 100 డాలరులకు
జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం
తేక టి. టి, రు 81½ లు
ఎన్నులు (నామకము) 100
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం
తేక టి. టి. 55½ గిల్డర్సు 100 రూపాయలకు
లండన్ న్యూయార్కు 4.02½ నుండి
4.08½ డాలర్సు స్టర్లింగుకు
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 8%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

2½% ఋణము 1948-52		97-7-0
3% ,, 1941		100-6-0
3% ,, 1951-54		99-11-0
3% డిపన్నుఋణ 1946	101-10-0	101-12-0
3% ,, 1963-65		95-2-0
3½% జి. పి.		95-8-0
3½% ఋణము 1947-50		102-13-0
4% ,, 1948		104-6-0
4% ,, 1960-70		108-8-0
4½% ,, 1955-60		112-10-0
5% ,, 1945-55		110-11-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము 1952		98-3-0
3% ,, 1958	98-0-0	98-3-0
3% ,, 1959		95-14-0

మైసూరు ప్రభుత్వము

3½% ఋణము 1956-61	104-1-0	104-2-6
3½% ,, 1951-53		107-12-0
4% ,, 1958-68		115-5-0
5% ,, 1955		125-6-0
5½% ,, 1941-51		102-0-0

బాన్సును ప్రభుత్వము

3½% ఋణము 1956-61		104-0-0
5% ,, 1948-53		105-8-0
5½% ,, 1956		104-0-0

రేడియోవార్తలు

(27-5-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాతి" (రికార్డులు), 7-35 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. సీలింపాటల రికార్డులు. 8-20 గం. శ్రీ టి. ఆర్. సోమసుందరం పిళ్లై (గాత్రం) 8-50 ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నము : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ టి. ఆర్. సోమసుందరంపిళ్లై (గాత్రం) 2-0 గం. తమిళవార్తలు. 2-5 గం. తెలుగువార్తలు. 2-10 గం ఇంగ్లీషునాటిక. 2-30 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు కార్యక్రమం. 5-0 గం. శ్రీమతి యం. ఆర్. శ్యామలాదేవి (వీణ) 5-45 గం. జంత్రసమ్మేళనం 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. త్రిజంత్రగానము. 6-30 గం. తమిళనాటిక. 6-45 గం. (ఏ. బి. ఆర్. విద్వాంసులు) 7-0 గం. నర్సరీ పాఠశాలలు - తెలుగులో బి. ఆర్. శాస్త్రిగారిప్రసంగము, 7-10 గన్న వార్తలు 8 రికార్డులు. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ బి. యస్. రాజయ్యంగార్ (గాత్రం) 9-0 గం. (ఇంగ్లీషు నాటిక.) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమునవార్తలు. 9-30 గం బి. బి. సి. వార్తలు. 9-45 గం. వర్తమాన విశేషాలు.(బి. బి. సి. ప్రసారం)10-30 గం ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె 6-5 గం. గ్రామీయులకై కార్యక్రమం. 6-30 గం. నుండి 9-30 వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీమతి యం. ఆర్. శ్యామలాదేవి (వీణ) 10-0 గం. ఈరోడు విశ్వనాథయ్యరు (ఫిడిలు) 10-15 గం. కుమారి చూడామణి (గాత్రం) 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయము : 7-30 గం. సంగీతం. 7-45 గం తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ వి. వేణుగోపాలయ్యరు (గాత్రం) 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా : 1-0 గం గ్రామఫోను రికార్డులు. 1-30గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి గౌరీ అమ్మాళు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. వేసంగిపాఠశాల. 2-30 ముగింపు

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. వాద్యసంగీతం. 5-15 గం. శ్రీ యల్. గోపాలరావు (వీణ) 6-0 గం. ఆంగ్లమునవార్తలు 6-5 గం. పాపనాశం శివన్ రికార్డులు. 6-15 గం. సంగీతపాఠం. 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. పురాణపఠనం 7-15 గం. గ్రామఫోనురికార్డులు. 7-30 గం ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు 7-50 గం. శ్రీ యల్. గోపాలరావు (వీణ) 8-45 గం. శ్రీమతి గౌరీఅమ్మాళు (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

మదరాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, మే 26:—

జపాను పట్టువలె కనబడునూలు

	రు.అ.పై.
(5 పౌనుల కట్ట)	
64/2 నిప్పాన్ చలవరకం	8-14-6
84/2 నిప్పాన్ చలవరకం	ప్లాపలేదు
54/2 కనుగ చలవరకం	9-0-0
జపాను బూడిదవర్ణం ప్రత్తినూలు	
(10 పౌనులకట్ట) పెగోడా	14-8-0
ఫూజి	ప్లాపలేదు
జపాను రెయాన్ నూలు (సింగిల్సు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ)	
ఫూజి	12-6-0
(150 నెం. 1) జోతి	12-1-0
300 (ఏ) ఫూజి	12-11-0
120 (ఎ) ఫూజి	12-10-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
(10 పౌనులకట్ట) 2/150 ప్లార్	
ఎలిఫెంటు	
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	5-12-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదెరంగు	4-4-0
60 నెం (5 పౌనులు) బూడిదెరంగు	7-2-6
80 నెం (5 పౌనులు)	8-12-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
40 నెం (10 పౌ) రంగనిలూప్	8-6-0
40 నెం (10 పౌ) కామధేను	8-6-0
40 నెం (10 పౌ) కోయంబత్తూరు	
60 ఉడుమాలపేట యితర రకాలు	8-7-0
60 నెం పయనీరు (5 పౌనులు)	7-1-6
కొత్తారి (5 పౌనులు)	7-1-6
60 [illegible] మిల్లులు (5 పౌనులు)	6-11-0
,, ,,	7-0-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

[illegible] మెటల్‌షీట్స్ ఎ. జి. సి. 20 × 40
,, ,, (బారువ) 318-0-0 320-0-0
రాగిరేకులు 20 × 40 (బారువ) 385-0-0
,, ,, 400-0-0

పదునుచేసిన తోళ్ల ధరలు

పదునుచేసినతోళ్లు (పౌను 1-కి ధర) రవాణాగానున్న ధరలు దిగువ తెలుపబడియున్నవి.

పదునుచేసిన ఆవుతోలు పైభాగపు బెండ్లూర్సు

(5-5½ పౌ)	అ	0-14-0 టు 0-15-0
డిటో (6-6½)	,, అ	0-12-3 టు 0-13-0
డిటో (7½-8)	అ	0-11-9 టు 0-12-3

పదునుచేసిన ఆవు రూపతోలు

	రు	1-1-6 టు 1-3-0

పదునుచేసిన [illegible]

		0-11-0 టు 0-12-0
,, ,,		0-8-0 టు 0-8-[illegible]

ప. గో. జిల్లా అధ్యక్ష ఎన్నిక

11-6-41 ని జరుగును

వాడేపల్లిగూడెం, మే 24:—

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు కాంగ్రెసు పార్టీ నేడిచట కార్యకర్తలసమావేశములో తటవర్తి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైనారు. బోర్డు అధ్యక్షుడు ములుపూరి రంగయ్యగారు పత్యాగ్రహంచేసి జైలులో ఉన్నందున వారిస్థానే ఎన్నికలు జరగాలని కొందరూ, న్యాయస్థానంవారి తీర్పునుబట్టి, ఇటీవలి ప్రభుత్వ ప్రకటనబట్టి చేయాలని కొందరూ అభిప్రాయభేదాలు తెచుపన్నారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారు కూడ మధ్యవర్తిత్వం కల్గించుచున్నారు.

నేడు ఉబ్బుల్ మజీద్ ఖాన్ గారు ప్రతిపాదింపగా సమావేశం ఏకగ్రీవంగా అధ్యక్ష ఎన్నికను జూన్ 11 వ తేదీని జరుపతీర్మానించారు. దీనిలోగా 31 తేదీని బోర్డు కార్యవర్గపట్టలో సమావేశమవుతుంది.

* *

పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు వారు 36 అయ్యరు ఎలిమెంటరీ పాఠశాలల్లో మూసివేయుటకు, నేయుట నేర్పించ నిశ్చయించారు.

(స్వ. వి.)

తీరు పెనగలూరు

పెన్నపురి, మే 26:—

[illegible] 1-8 ఎత్తు [illegible] 24-4-0 24-10-0
[illegible] 22-0-[illegible]

తీరుపెనగలూరు (ఇంగ్లీషుశాండి 500 పౌనులు గలది 1-కి) వెల

[illegible] రకం	47-8-0	48-0-0
[illegible] పెల్లర్	50-0-0	50-8-0

[illegible] కాంటి పెనాంగ్
500 పౌనులు గలది వెల

[illegible]	62-8-0	63-0-0

ఆపుడదను (బిలో డిలెబిల్) ఎత్తుపెల్లర్ [illegible] శాండి 500 పౌనులు [illegible]

1-వ రకం	65-0-0
2-వ రకం	60-0-0
3-వ రకం	50-0-0

పశ్చిమ ధరలు

పెన్నపురి, మే 26:—

[illegible]	27-8-9
[illegible] 1-4 ప్లారుధేరు	
[illegible] 26-14-9	
[illegible]	27-0-9

శ్రీ॥ శ్రీ॥

గోపిశెట్టి బ్రహ్మానందం నాయుడుగారు

మైలాపూరుఖండు కార్యదర్శి అకాలమరణము

సహృదయుడు. స్నేహపాత్రుడగు ఆంధ్రప్రముఖుడు

మదరాసు, మే 23:—

చెన్నపురిలో ఆంధ్రప్రముఖులలో నొకరగు శ్రీ గోపిశెట్టి బ్రహ్మానందం నాయుడుగారు కడచిన ఆదివారం (18 వ తేది) ఉదయం 9 గంటలకు మైలాపూరులో తమ భవనమున దివంగతులైరి.

బాల్యదశ

వీరు రాజమహేంద్రవరములో 1894 సంవత్సరము జూన్ నెల 5 వ తేదిన జననమందిరి. నిడదవోలు మేనమామ ఎస్టేటులో రిసీవరుగనున్న శ్రీ గోపిశెట్టి నారాయణస్వామి నాయుడుగారు వీరి తండ్రి. రాజమహేంద్రవరము కళాశాలలో విద్య నభ్యసించి పచ్చయప్ప కళాశాలనుండి బి. ఏ. పరీక్షకు వెళ్లి ఉత్తీర్ణులైరి. 1925 సంవత్సరమున బి. యల్ పరీక్షకు వెళ్లిరి.

మైలాపూరుఖండు కార్యదర్శి

1925 సంవత్సరమున మైలాపూరు హిందు పర్మనెంటుఖండు కార్యదర్శిగ నియమింపబడిరి. ధనమును రక్షించుటకై ఆగాష్ట్రమున ప్రారంభింపబడిన పన్ని సంస్థలలోను ఈ ఖండు పెద్దదని చెప్పవచ్చును. వీరికి పూర్వము ఆంధ్రలెవ్వరు ఈ ఖండునకు కార్యదర్శిగ నుండలేదు. 60 సంవత్సరములనుండి గొప్ప వ్యాపారము చేయుచున్న ఈ ఖండునకు ఈ ఆంధ్రయువకుడు కార్యనిర్వాహకుడయ్యెను. ధైర్యముతోను సమానముతోను పెక్కు సంస్కరణములను ప్రారంభించి కొత్తస్కీములను అమలునకు తెచ్చి, ఆఫీసుపద్ధతులను సంస్కరించి ఈ ఖండునకు ఖండమునుండి అప్పుతీసికొనునాకికిని ఎక్కువ ఆదాయము ఏర్పడునట్లు వీరు ప్రశంసనీయమగు విధమున పాటుపడిరి. క్రమభంగము కొంతమాత్రము సహింపని అధికారియైనను తమక్రింద పనిచేయు ఉద్యోగుల ప్రేమాదరములను చూరగొనగలిరి. వీరు కార్యదర్శిగనున్న కాలమున ఖండులవారి దేవి ఎన్నియో కట్టు అధికమై పాలకు 60 వేల రూపాయల లాభముగణించు సంస్థగ ఈ ఖండు ఏర్పడెను.

శ్మశానవాటికయందు నాయుడుగారిని స్మరించుచు ఖండు డైరెక్టరుబోర్డు అధ్యక్షుడు ఎ. సుబ్రహ్మణ్య ముదలియారుగారు, ఆర్. నందన, గోపాలనాయుడుగారు మొదలగువారు ఆడించిన ఉపన్యాసములు వీరి అమోఘగుణమును చాటుచున్నది.

ఆంధ్రమహాసభతో సంబంధము

వీరు చెన్నపురి ఆంధ్రమహాసభలో నాలుగు 20 సంవత్సరములనుండి సభ్యులుగ నుండిరి. ఈ 20 సంవత్సరములయందు వీరు సభానిర్వహణవిషయమై ముఖ్యస్థానము, బొబ్బిలిహైస్కూలుయందు [illegible] వీరికలు పలుపబడి అన్యతీయమైనదని చెప్పనలెను. పిన్నలు వీరిఎడల గురుభావముతోను, పెద్దలు ఆదరణతోను అందరు సంపూర్ణ స్నేహభావముతోను మెలగుచుండెడివారు.

వీరిమరణమునకై విచారము తెలుపుచు మైలాపూరుఖండు రెండుదినములు ఆంధ్రమహాసభ, మైలాపూరుమ్యూజియం, పెక్కు గ్రంథాలయములు ఒకదినము మూయబడెను.

భార్యను 6 మంది సుమాగులను, ఒక కుమార్తెను 8 మంది సోదరులను విడవాడి పోయిరి. వీరికుటుంబమునకు మా సానుభూతిని అందచేయుచున్నాము 16 వ దినం కార్యములు మైలాపూరులో జూన్ 1 వ తేదిన జరుగును.

శ్రీ నుంచెన వెంకట్రాజుగారు

చెన్నపురి, మే 26:—

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ మంచెన వెంకట్రాజుగారు ఏలూరు, తాడేపల్లిగూడెం, బెజవాడ, గుంటూరు మండలములందు పర్యటనము గావించి నేడు మెయిలులో మద్రాసు చేరిరి.

"కాంతి సబ్బు" నే వాడుడు. అది మీ దేహమును కాపాడి సౌందర్యమును పెంచుచున్నది. ఏలనన "కాంతి సబ్బు" స్వతస్సిద్ధముగానే దేహమునకు అందమును, సుఖమును యివ్వగల వస్త్రాదుల నూనెలతో చేయబడుచున్నది.



కాంతి సబ్బు

జంతుక్రొవ్వు లేదని జ్ఞాపకముంచుకొనుడు

Ns 22.

తయారుచేసినది: స్వాస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, మద్రాసు. అయిదు 15.

ఆంధ్రదేశ గ్రంథాలయ శిక్షణ తరగతులు

పటమట, మే 24:—

పైశిక్షణ తరగతుల వాగ్వర్ధనీ సభవారు నిన్న శ్రీ వడ్లమూడి వెంకట్రత్నముగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. కార్యక్రమమును ప్రారంభించుటకు ముందు శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు యం. ఏ. గారి ప్రతిపాదనమీద శ్రీ యస్. శ్రీనివాసయ్యంగారి మరణమునకు విచారమును వెలిబుచ్చుచు వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయుచు తీర్మానింపబడెను.

గ్రంథాలయ యాత్ర

పైశిక్షణతరగతుల వేసవిపాఠశాలావిద్యార్థులు ఉపాధ్యాయులు జూన్ 1, 2, తేదీలలో క్రింది కార్యక్రమము నమసరించి. గుంటూరుజిల్లా తెనాలి తాలూకాలోని, క్రిందగ్రామములలో సంచారముచేసి స్థానిక గ్రంథాలయముల కార్యక్రమమును పరిశీలింతురు.

ఆంధ్రదేశ గ్రంథాలయసంఘాధ్యక్షులగు శ్రీయుత గాడిచెర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ గారి నాయకత్వమున జరుగనున్న ఈ యాత్రా సందర్భమున ఆయా గ్రామములలో గ్రంథాలయములను సూర్యోదయ, సమాజనవిద్యనుగూర్చియు, గ్రంథాలయ సేవకులుపన్యసించుట కేర్పాట్లుచేయబడినవి.

కార్యక్రమము

1-6-41:—ఉదయము... రేపేంద్రపాడు
సాయం॥ శృంగారపురము. రాత్రి... పెదపులెము.

2-6-41:—ఉదయము పేరకలపూడి
సాయంత్రము, నోరంపూడి-గుర్లగాల.

పా. నాగభూషణం,
కార్యనిర్వాహకులు
ఆంధ్రదేశగ్రంథాలయసంఘము,
పటమటలంక (పయా) బెజవాడ.

* * *

పాలకవర్గ సమావేశము

పటమట, మే 24:—

ఆంధ్రదేశ గ్రంథాలయసంఘము యొక్క పాలకవర్గ సమావేశము 1-6-41 సాయంత్రము 5 ఘంటలకు తెనాలితాలూకా రేపేంద్రపాడు గ్రామములో "నవ్యభారతి" నురుకులమున జరుగును.

కాన సభ్యులెల్లరు తప్పక రా ప్రార్థితులగుదు.

చర్చింపబడు విషయములు

1. 1940-41 సం. కార్యనివేదిక. 2. 1940-41 సం. లెక్కల పరిశీలకుని నివేదికము. 3. కార్యనిర్వాహకవర్గపు ఇతర విషయములు.

పా. నాగభూషణం.
(కార్యదర్శి)

మా:—రేపేంద్రపాడు యస. అందు యస. యస. వైశ్యపెయిను వైశ్యులలో పెదపులెము వేసవికు 1½ మైలు దూరమున నున్నది.



మీరు మామూలుగా యున్నదానికన్న మంచి పడుచుదనములో వలె కాన్పింప గల్గుదురు. మీరు ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సును సేవించవలెను దివ్యమైన మాత్రమును అనుసరించినచో ఆరోగ్యమయిన, అందమయిన, శరీరము చేకూరును. మరియు చురుకు దనమును, సుఖమును చేకూర్చును.

బైల్ బీన్సు క్రొత్త ఆరోగ్యమును బలమును చేకూర్చి లావును తగ్గించును. అందు చేమీరు యావనముగా నుండి, బలము గలిగి యుండవలెననిన నిద్రపోవుటకు ముందు బైల్ బీన్సు పుచ్చుకొనుట జ్ఞాపకముంచుకొనుడు.

నోరు 1,000,000 బైల్ బీన్సు అమ్ముబడుచున్నవి. మంచులవర్తకులందగుగల అమ్మగలరు. ఖరీదు సీసా రు. 1/- శాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి అణాబిళ్లలు పంపుడు.

దాదా అండ్ కో., బి. టి. మదరాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:-బైల్ బీన్సు పదార్థములచే చేయారుచేయబడుటవల్ల వీటిని సుఖముగా ప్రతి రాత్రియు సేవించవచ్చును. అది శరీరతత్వమును సమపరచును. రక్తమును శుద్ధిపర్చి ప్రతిదినము సుఖనిద్రనమునట్లు చేయును. యీ విధముగా మీ ఆరోగ్యమును వృద్ధిపర్చి మిక్కిలి అందముగాను యౌవనముగాను నుంచును.

BILE BEANS

బైల్ బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

బలవృద్ధికర ఆనందసుధ

సమస్తవ్యాధులకు

8 బె॥ రు. 2-8-0 4 బె॥ రు. 1-6-0

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి.

సర్ షణ్ముఖం చెట్టి రాజీనామా

ఆంధ్రపత్రిక

1941 సం మే 26 తేది సోమవారము

మలబార్ వీణాసబ్బు

మతసఖ్యమునకై ప్రయత్నము

పంజాబునాయకుల సమావేశము

11 మంది సభ్యులతోగూడిన ఉపసంఘ మేర్పరుపబడుట

లాహోరు, మే 25:—

పంజాబు రాష్ట్రీయకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడగు మియాఇఫ్తికరుద్దీన్ గారి ఆహ్వానము ననుసరించి, రాష్ట్రములో మతసఖ్యత నేర్పరుచుటకు సాధనములు విచారించుటకై వివిధమతములవారు నూరుమందికిపైగా సమావేశమైరి. సభకు సర్ అబ్దుల్ కాదర్ గారు అధ్యక్షత వహించిరి. కాంగ్రెస్ ప్రతినిధులు, ముస్లింలు ప్రతినిధులు సిరోమణి సుగుద్వారా ప్రబంధకమిటీ ప్రతినిధులు, క్రైస్తవ నాయకులు, కేంద్రరాష్ట్రీయ శాసనసభ్యులు, చాలమంది సభ్యులు విచ్చేసియుండిరి.

ఉపసంఘము నియమింపబడుట

రాష్ట్రములో మతసఖ్యత నేర్పరుచుటకుగాను 11 మంది సభ్యులతోగూడిన ఒక ఉపసంఘ మేర్పరుపబడెను. ఈ ఉపసంఘములో పంజాబుకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముస్లిమ్‌లీగు అధ్యక్షుడు, హిందూమహాసభాధ్యక్షుడు, సిరోమణి సుగుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షులు కలరు. కమిటీ సభ్యులచేత సర్ అబ్దుల్ కాదర్, గాజీఉద్దీన్, సర్ గోకుల్‌నందు నరంగ్, మాస్టర్ తారాసింగ్, గాయ్‌హద్దూర్ రామశరణదాసు, మాండోటునవాబు, నవాబ్ ముజఫర్ ఖాన్, మియా ఇఫ్తికారుద్దీన్, మియా అబ్దుల్ అజీజు, బి. యల్. రాలియారాం గారలు.

సభా కార్యక్రమము

సభకు రాజకీయములతో నే సంబంధము లేదు. మతసైమ్యమును, మతకలహములను మాన్పుటయే సభయొక్క ఉద్దేశ్యము అని సభాప్రారంభమున రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు మియా ఇఫ్తికరుద్దీన్ గారు చెప్పిరి. సభవారి ఉద్దేశ్యములు నెరవేరుచో పంజాబు రాజకీయములలో కుస్తీ, కృత్రిమము లేకుండబోవును అని ఆయన చెప్పె పంజాబు ప్రజలు రాజకీయముగా వివాదములు జరుపుకొనవచ్చును గాని, కొట్లాడుకొనరాదనియు, ఒకరి నొకరు క్రూరముగా చంపుకొనరాదనియు ఆయన చెప్పెను.

పంజాబులో మతసఖ్యత నేర్పరచు ప్రయత్నములు సభలో పాల్గొనిన వారందరు శ్లాఘించి, ఇంతటితోనే యీ విషయమును వదలరాదనియు, సభోద్దేశ్యములను నెరవేర్చుటకు ఒక ఉపసంఘము నేర్పరుపవలె ననియు చెప్పిరి. అందుపై ఒక ఉపసంఘ మేర్పరుపబడెను.

రాజా నరేంద్రనాథుగారు

సభవారి సుద్దేశించి రాజానరేంద్రనాథుగారిట్లు చెప్పిరి:—"వాతావరణము మతకైమ్యములతో నిండియున్న సమయమున పంజాబులో నిట్టి కలహములు వ్యాపింపకుండ చేయుటత్యవసరమైయున్నది మత సామరస్యము పెంపొందింపవలెనని మన సంఘములవారికి మనము విజ్ఞప్తిచేయుట అవసరము."

సర్ అబ్దుల్ కాదర్

మతసఖ్యతకై యేర్పరుపబడుచున్న ఉపసంఘములోని సభ్యులు తమతమ పార్టీల ప్రతినిధులుగా కాక వ్యక్తిపరముగా వ్యవహరించినచో నంతగా ప్రయోజన ముండదని సర్ అబ్దుల్ కాదర్ గారు చెప్పిరి.

నవాబ్ ముజఫర్ ఖాను గారు

ఈ ప్రయత్నము ప్రధాని సర్ సికందర్ ఖానుగారికి గూడ యిష్టమే యని నవాబ్ ముజఫర్ ఖానుగారు చెప్పిరి. పంజాబునందలి పత్రికలు పెద్దపెద్ద కలహింద వార్తలు ప్రకటింపరాదనియు, సాధారణముగా నిట్టి చిన్న కలహములనే ప్రజలు మోసపోవు చుండెదరనియు ఆయన చెప్పెను.

రాష్ట్ర మంతట సభవారు చాలు నేర్పడిని, బాగుగా పనిచేయవలె నని మియా అబ్దుల్ అజీజుగారు చెప్పిరి.

మతమునిమిత్త సాధారణపరు శాంతిభంగకరముల వన్నిటిని దగ్గుచేసి, వాటిస్థానే జాతీయ శాంతి సైనికదళము నేర్పరుపబడుట వలెనని పర్టాబ్ కుంగరసింగు ఎమ్. ఎల్. ఏ. గారు చెప్పిరి.

ప్రజలకు సభవారి విజ్ఞప్తి

ప్రజల కిట్లు విజ్ఞాపనము గావించుటకు సభలో నిశ్చయింపబడెను:— "ఇటీవల భారతదేశమునందలి అన్నిప్రదేశములలో మతకలహములు వ్యాపించుచుండుట చేతను, మునుగు కష్టకాలము రానున్నదని మూఢులు నమ్మబడుచుండుటచేతను, ఈరాష్ట్రములో నిట్టి కలహములు జరుగకుండ రాష్ట్రప్రజలు మతసఖ్యతకై సర్వశక్తుల ప్రయత్నించెదరుగాక యని దిగువ సంతకములు చేసిన మేము ప్రజలను ప్రార్థించుచున్నాము. మేము భిన్నరాజకీయ సంస్థలలో చేరియున్నవారమైనను బాధ్యతయువలనను మతకలహములవలనను యే రాజకీయ పార్టీ ఆశయములను సఫలము కావను విషయమున మాత్రము ఏకాభిప్రాయులమై యున్నాము. ఇట్టి కలహముల వలన విభిన్న రాజకీయ పార్టీల ఆశయములు మాత్రమే గాక భారతదేశ మంతటి యొక్క ఆశయము భగ్నమగునని మా యభిప్రాయము కావున ఈ రాష్ట్ర ప్రజలు దురాగ్రహముల ప్రోత్సాహములపై, పత్రికలకును లాంగక, రాష్ట్రప్రజలలో సద్భావము, సఖ్యము పెంపొందించుటకు ప్రయత్నింపవలెనని కోరుచున్నాము." (అ. ప్రె.)

విద్యార్థిమహాసభలో తన్నులు, కొట్లాటలు

ఢిల్లీ సభ భగ్నమైనది

అధ్యక్షుని నిర్ణయంపై అల్లరిజరిగెను

న్యూఢిల్లీ, మే 25:—

ఢిల్లీ రాష్ట్ర విద్యార్థుల మహాసభ తృతీయ సమావేశ మేడు అల్లరిచే భగ్నమైనది. లాఠీలు ధారాళంగా వినియోగించి, ఒకరి నొకరు కొట్టుకొన్నారు. పోలీసులువచ్చి, పందిరి ఖాళీచేయించి శాంతి నేర్పరచిరి.

ప్రతినిధులుమాత్రమే వోటింగులో పాల్గొనవచ్చునని అధ్యక్షుడు నిర్ణయించినందువల్ల అల్లరి ప్రారంభమైనది. ప్రతినిధుల ఎన్నిక సరిగా జరగలేదు. చెల్లదని ఒక బృందమువారు ఆక్షేపించి, విద్యార్థులందరినీ వోటు చేయనీయవలసిదని అన్నారు. అది అక్రమమంటూ అధ్యక్షుడు నిరాకరించెను. ఆ విషయట అధ్యక్షుని నిర్ణయమును అంగీకరింపని విద్యార్థులు వేదికమీదకు దూకిరి. కొంతసేపు అరుపుకేకలు, ఆ ఖరుకు లాఠీలతో కొట్లాటలు జరిగినవి. తర్వాత పోలీసులను పిలువగా వారు గుంపు చెదరగొట్టిరి.

బీహారులో వెయ్యిమంది సత్యాగ్రహం చేయగోరుట

పాట్నా, మే 28:—

బీహారులో వెయ్యిమంది సత్యాగ్రహం చెయ్యగోరినందున వారి పేర్ల జాబితా తయారుచేశారు. దీనిని త్వరలోనే మహాత్మునకు పంపుతారు. ఈ రాష్ట్రంలో సత్యాగ్రహంలో మానవ శకం యిప్పుడు జరుగుతోంది. జాలై నెలాఖరుతో యిది ముగుస్తుంది. (యు. ప్రె.)

పలాసా సత్యాగ్రహిని అరెస్టుచేయుట

పలాసా, మే 22:—

పలాసా వాస్తవ్యుడు బల్లేడు పాపయ్యశర్మగారు (జైతు) ఇచ్ఛాపురం తాలూకాలో కవిటి వుద్దవంలో ప్రగడవుత్తుగ గ్రామం నిన్న సాయంకాలం 5 గంటలకు సత్యాగ్రహం చేశారు. ఇతనిని వెంటనె పోలీసువారు అరెస్టు చేసి కాశీబుగ్గ పోలీసుస్టేషనుకు తీసుకొని వెళ్లి పెద్దలి పోలీసుఅధికారులు యిచ్చిన ఆజ్ఞకు వశపరిచారు. ఈవార్త యితనిని బస్సులో శ్రీకాకుళం తీసుకొని వెళ్లారు. (స్వ. వి.)

పంజాబు పత్రికల హారితాళము

అంతమైనందుకు సర్ సికందర్ సంతసము

ప్రజలు ఆర్థికభారమును సంతసముతో భరింపవలెననుట

సిమ్లా, మే 25:—

పంజాబుప్రభుత్వ మంత్రితో పంజాబు పత్రికల ప్రతినిధియగు చన్నూగారు పంజాబు రాష్ట్రీ అవ్యక్తకుపన్ను చట్టములోని ప్రతిబంధకములనుగూర్చి విన్నవించిరి. రెండు రోజులు సంభాషించిరి. ఆ చట్టమునకు సంబంధించిన రూల్సు తయారుచేయునప్పుడు ఆ చట్టమువల్ల వర్తకులకు బాధకలుగకుండా రూల్సు తయారుచేయబడును. (అ. ప్రె.)

లాహోరు, మే 25:—

మతసఖ్యమునకై లాహోరులో మియా ఇఫ్తికరుద్దీన్ గారిచే సమావేశపరుపబడిన అఖిలపక్షమహాసభకు ప్రధాని సర్ సికందర్ హయాత్ ఖానుగారు సంతసించుచున్నట్లు నేడిచ్చట ప్రకటించెను. సభవారి ఉద్దేశ్యములు తనకు పరమసమ్మతములని చెప్పుచు, సభి యొక్క ఉద్దేశ్యములు నెరవేరుగాక యని కోరెను.

నా, ఆంధ్రదేశమునుండి సిమ్లా వెళ్లుచు సర్ సికందర్ గారు లాహోరులో కొద్దికాలమాగిరి. సిమ్లాకు బయలుదేరి వెళ్లుటకుముందు అసోసియేటెడ్ ప్రెస్ వారితో మాట్లాడుచు వర్తకులు హరితాళమును మానినందుకు సంతసము దెలిపిరి. అగ్రికల్చరల్ ప్రాడ్యూస్ మార్కెట్సు ఆక్టును, పదరుఆక్టుకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వమువారు సవరించి యిబ్బందులనన్నిటిని తొలగింప నంగీకరించుటచే వర్తకులు హరితాళము మానుట సమంజసమే యని ఆయన చెప్పెను.

కాని, వర్తకులు గావించిన యితర తీర్మానములు సరసముగా లేవు. సవరింపబడిన ఆక్టులో నిర్ణయింపబడిన మార్కెట్సు కమిటీ నిబంధనలను వారు అంగీకరించి జమీందారులయెడల సద్భావము జూపినచో సరసముగా నుండెడిది. ప్రభుత్వమువారి వైఖరిని గూడ వారు గ్రహించి యుండినచో బాగుండెడిది. ఇతర రాష్ట్రములలో గూడ వర్తకులు స్వల్పముగానే యుండిరి. కొన్ని సందర్భములలో సభ్యులను నియోగించుటకు ప్రభుత్వమువారు విశేషాధికారములను పుచ్చుకొనిరి. ఇతరరాష్ట్రముల ఆక్టులకంటె పంజాబు ఆక్టు అభివృద్ధిదాయకముగా నుండెను. వర్తకులు హరితాళమును మానుట సంతోషదాయకము. లేనిచో జమీందార్లకు కంటె వర్తకులకే యెక్కువ నష్టము కలిగియుండెడిది అని ఆయన చెప్పెను. తాత్కాలిక కష్టముల నెదుర్కొందు మని ఆందోళనసమయమున జమీందార్లు తనకు తెలిపియుండిరి. ఈశాసనము జమీందార్లకు వర్తకులకు గూడ లాభము అని సర్ సికందర్ గారనిరి. వర్తకులు యుద్ధప్రయత్నములో బాగుగా పాల్గొనగలుగుటకై మార్కెట్సుఆక్టును, జనరల్ సేల్సుటాక్సు ఆక్టును యుద్ధానంతరమువరకు ఆపియుంచవలసినదని కొందరు గావించియుండిన సూచనపై మాట్లాడుచు, ఇట్లు చేయుటవలన తుచ్ఛముకాని, దేశక్షేమకరము కాని కాదు. వర్తకులిప్పుడు యుద్ధమునకు సహాయము చేయుచునేయున్నారు. మార్కెటు ఆక్టును ఆపియుంచినచో యింకా యెక్కువ సహాయము చేయరనుటలో అర్థములేదు. ఈ ఆక్టు మార్కెట్ల లోపములు తొలగించుట కేర్పడినది. దీనికి యుద్ధప్రయత్నమునకు సంబంధ మేమియు లేదు. అని ఆయన చెప్పెను. అమ్మకపన్నుశాసనము (సేల్సుటాక్సు) కేవలము ఆదాయమునకుగాను చేయబడిన శాసనము. యుద్ధము వలన ప్రభుత్వమువారికి క్రొత్త ఖర్చులు తగిలినవి. క్రొత్త పన్నులు విధింపనిచో పరిపాలనాసౌష్ఠవము తగ్గును. దేశక్షేమకరములగు పనులు చేయుటకు గూడ వీలుండదు. ఈ వెంటిని కొనసాగించుచు, యుద్ధవ్యయమును భరించుటకు ఈ చట్టము చేయబడినది. ప్రజలు ఈ భారమును సంతోషముతో భరింపవలెను. ఇతర దేశములవారు యింతకంటె యెక్కువ భారమును సంతోషపూర్వకముగా భరించుచుండిరి.— అని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

పంజాబులో అల్లరులు

బ్రిటిషు సోల్జరులు పోలీసు వారికి సహాయం చేయుట

760 మందిని అరెస్టుచేయుట 20 మంది చనిపోవుట 140 మందికి గాయాలు తగులుట

బొంబాయి, మే 26:—

నిన్న సాయంకాలం బొంబాయి నగరంలో చాలామందిని కత్తులతో పొడిచారు. అల్లరులు చాలా అధికమయినాయి. పోలీసువారికి సహాయం చెయ్యడానికి బ్రిటిషు సోల్జరులను పిలిచారు. అందువల్ల నిన్న రాత్రి కొంత అల్లరులు జరగలేదు. ఈనెల 22 వ తేదీని బొంబాయి నగరంలో మళ్లీ అల్లరులు ప్రారంభమయినాయి నిన్న కొత్తగా మరి కొన్ని పేటలలో కూడా చాలామందిని కత్తులతో పొడిచారు. నిన్న 11 మందిని కత్తులతో పొడిచారు. వారిలో ముగ్గురు చనిపోయారు. మొన్న కత్తితో పొడవబడినవారు మరి ముగ్గురు కూడా నిన్న చనిపోయారు.

ఒక చెప్పుల దుకాణాలోను, ఒక స్టేషనరీ దుకాణంలోను ఒక కత్తుల దుకాణాలోను కూడా దోపిడులు జరిగాయి. ఈ నెల 22 వ తేదీనుంచి నిన్న సాయంకాలంవరకు 20 మంది చనిపోయారు. 140 మందికి గాయాలు తగిలాయి 760 మందిని అరెస్టు చేశారు.

నిన్న మధ్యాహ్నం కత్తిపోట్లవల్ల మరి యిద్దరు చనిపోయారు. మరిముగ్గురికి బలమైన గాయాలు తగిలాయి. వారిలో యిద్దరు ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలోవున్నారు. ఒక దుకాణమును కొందరు తగులబెట్టబోగా పోలీసువారు వెంటనే అక్కడికి వెళ్లి వారిని తరిమేశారు. చాలాచోట్ల రాళ్లు విసరబడెను. చాలామందికి దెబ్బలు తగిలాయి.

ఈవార్త మధ్యాహ్నం పోలీసువారు యేడుగురిని అరెస్టుచేశారు. ఒకడు సైకిలు మీదవచ్చి కిందకుదిగి వకనిని ఆగుసారులు కత్తితో పొడిచాడు. అతడు వెంటనే సైకిలు మీదయెక్కి వెళ్లిపోయాడు. ప్రజలతనిని తరుముకెళ్లారు. కాని అతడేదో వకసందులో దూరి తప్పించుకొనిపోయాడు. (అ. ప్రె.)

ఆరుగురిని కత్తులతో పొడుచుట

ఈ వార్త ఆరుగురిని కత్తులతో పొడిచారు. పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద సైనికదళాలు సిద్ధంగావున్నాయి. సాయుధ పోలీసులున్నూ సివిలుగార్డు లున్నూ వీధులవెంట తిరుగుచూ వున్నారు. ఈవార్త కొన్ని దుకాణాలను తెరిచారు. (అ. ప్రె)

ప్రజలు నగరమును వదలిపోవుట

బొంబాయి, మే 26:—

ఈ వార్త అన్నివీధులలోను యూరోపియను సోల్జరులను కూడా కావలి వున్నారు. పోలీసు కమిషనరు మొదలైన పురోద్యోగులు అన్నివీధులవెంటా తిరిగారు. చాలామంది ప్రజలు బొంబాయి నగరంనుంచి రైయిలులలో వెళ్లిపోతున్నారు. రైయిలులన్నీ ప్రయాణికులతో నిండిపోతున్నాయి. ఇతర స్థలాలనుంచి రైయిలులలో బొంబాయికి వస్తున్నవారికి రైలుస్టేషనులలో పలు వీరులు అల్లరులనుగురించి తెలుపుతున్నారు. వారిని సురక్షితములైన బసలకు తీసుకొని వెళుతున్నారు. (యు. ప్రె)

నేడు 10 మంది పొడువబడిరి

ఆదివారమునాడు 396 మంది అరెస్టుచేయబడిరి

బొంబాయి, మే 26:—

నేడు మధ్యాహ్నము 12 గంటలలోగా 10 మంది పొడువబడినట్లు తెలిసెను. వీరిలో యిద్దరు బలమైన గాయములు పొందిరి. ఇదివరకు గాయపడినవారిలో నొకడు నేడు మరణించెను. 21 తారీఖున కొట్లాటలు ప్రారంభమైనప్పటినుండియు నింతవరకు 21 మరణించిరి. 151 మంది గాయపడిరి. ఆదివారమునాడు 396 మంది అరెస్టు చేయబడిరి. వేరు ఒక గాజుల దుకాణము తలుపులు బద్దలుకొట్టి దుర్మార్గులు లూటీ చేసిరి. ఎంతనష్టము కలిగెనో తెలియదు. కొట్లాటలు వ్యాపించిన ప్రదేశములో బ్రిటిషు సైనికులు కాపలా కాయుచున్నారు. (అ. ప్రె.)

డక్కా కొట్లాటలు

విచారణ జూన్ 2 తారీఖున ప్రారంభ మగును

కలకత్తా, మే 26:—

డక్కానగరములోను, జిల్లాలోను జరిగియుండిన కొట్లాటలవిషయమై విచారణజరుపుటకు బెంగాల్ ప్రభుత్వమువారు కొకసంఘం నియమించియుండిరి. దీనికి నాలుగు మాక్సియరుగారు అధ్యక్షులు మాక్ పాత్సుగారు సభ్యుడు. ఈ సంఘము జూన్ 2 తారీఖున విచారణ ప్రారంభించును. (అ. ప్రె.)

బంట్లు, గడ్డివాములు తగులపెట్టుకొనుట

ఇరుకక్షలవారు 27 మంది అరెస్టు

గంగవరం గ్రామపరిస్థితులు

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, మే 24:—

గ్రామకక్షల ఫలితముగా యిండ్లకు, గడ్డివాములకు నిప్పంటించినందులకుగాను యిరువైపుల నిమిత్తమునందు గంగవరంగ్రామమున యిరుపార్టీలకు చెందినట్టి 27 గురిని నంద్యాల టౌనుకాం స్టేషను పోలీసువారు అరెస్టుగావించి, రిమాండువంచుంచియున్నారు.

చాలాకాలమునుండియు ఆ గ్రామమున రెండుపార్టీలు ఏర్పడి తీవ్రరూపము దాల్చియుండుచున్నవి. తత్ఫలితముగా స్థానికజాయింటు మేజస్ట్రేటుగారి తావున ఒకరిపై ఒకరు జామీనుకేసులు దాఖలుజేసుకొని విచారింపబడుచున్నారు. గత మాసమున అగ్రామమునందు పెక్కుసుడిసెలు, గడ్డివాములు, నిప్పంటించబడి పరశురామప్రీతి యయ్యెను. సోమవారంరాత్రియు, దిరుగా నిప్పంటించబడి దాదాపు 37 యిండ్లు కాలిపోయెను. ఆ గ్రామమున యిప్పటికి పగలుయిండ్లకు పైగానున్ను, గడ్డివాములున్ను కాలిపోయియున్నవి. వీరలు భయభ్రాంతులై మిక్కిలి యిబ్బందిపడుచున్నారు.

యీ సందర్భమున, గ్రామమున శాంతి భద్రతల గాపాడుటకై, యిప్పటికి 27 గురిని పోలీసువారు అరెస్టు గావించి రిమాండునందుంచియున్నారు. వారిని జామీనుపై విడుదల జేయగోరగా, జాయింటు మేజస్ట్రేటుగారు జామీనును నిరాకరించిరి.

యిప్పటి సబ్‌జైలునందు స్థలము చాలమిచే, అందు 21 మంది కోయిలకుంట్ల సబ్‌జైలునకు బంపించబడిరి. ఆ గ్రామమున యింకా పలువురిని పోలీసువారు అరెస్టు జేయనున్నారు. యిరుపక్షములకు చెందిన నాయకులు మాత్రము దప్పించుకపోయియున్నారని తెలియవచ్చుచున్నది. పోలీసువారు పరిస్థితుల నన్నిటిని విచారణగావించుచు, ఆగ్రామమున శాంతిభద్రతలగాపాడుటకై ఒకపోలీసుదళమును వుంచియున్నారు. గ్రామమున ప్రస్తుతము శాంతవాతావరణము నెలకొల్పబడినట్లు తెలియుచున్నది.

స్థానిక సబ్‌కలెక్టరుగారగు శ్రీ ఏ. మజీదు ఐ. . యస్. గారును, జిల్లాపోలీసు సూపరింటెండెంటు, డిప్యూటి సూపరింటెండెంటుగారగు శ్రీరావుబహదూర్ పి. కే. మన్నప్పగారును, శ్రీ మీర్ సైఫుద్దీన్‌సాహెబుగారును నిన్నటి తేదీన గంగవరంగ్రామమును దర్శించి పరిస్థితుల పరికించివచ్చిరి.

రేపల్లెలో గాలివాన

రేపల్లె, మే 24:—

నిన్న పగలంతా విపరీతమైన వడగాడ్పు వేసినది. సాయంత్రము 5 గం బ్రహ్మాండమైన గాలివాన ప్రారంభించి ఘడియ 2 నిమిషములు విభ్రాంతి కలిగించినది. ఈ గాలికి చాలాచెట్లు విరిగిపోయినవి. దిరసనాయులు కంపెనీవారి తేకు పెద్దపెద్ద అరుగు లేకుండా నుగిరిపోయినవి. తాటాకు ఇళ్లు దాదాపు అన్నియు తిరిగి వేయుటకొనవలసినవి. జీలెనుగూరు పెంకులు గాలిపటాలు అయినవి. ఒక గర్భిణీ స్త్రీ గాలికి కొట్టుకొనివెళ్లి ఒక తాటిచెట్టుకు డీకొనుటచేత కొన్ని దెబ్బలు తగిలినవి. తాటాకు గట్టలు దేనైనవి యెవరికి తెలియరాదు. ఎక్కువ నష్టములు లేనట్లుగానే తోస్తున్నది. (స్వ. వి.)

శ్రీ ఆచంటలక్ష్మీపతిగారు

వార్ధానుండి తిరిగివచ్చుట

మద్రాసు, మే 26:—

ఆయుర్వేద అధ్యాపక పరిషత్తు దేశవ్యాప్తులు గావింప వార్ధాయందలి సేవాగ్రామమునకు జన్మియుండిన శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు నిన్న సాయంత్రము మద్రాసు తిరిగివచ్చిరి. (అ. ప్రె)

సర్ సుల్తాన్ అహమ్మదుగారి తండ్రిమరణము

పూనా, మే 26:—

సర్ సుల్తాన్ అహమ్మద్ గారి తండ్రి భాకజహాన్‌బుల్ సయ్యద్ ఖైరత్ అహమ్మద్ గారు మరణించిరి. ఈయన వయస్సు 92 ఏండ్లు. (అ. ప్రె.)

నేడు మధ్యాహ్నము

నేడు మధ్యాహ్నము 12 గంటలకు ఆకాశవాణి వారి వార్తలు.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగల వర్తకులు

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

ఒరిజినల్ ఒయింట్‌మెంట్ బామ్

అన్ని సీసాలు అతిసులభముగా కుదురును

అందమైన తైలములు, నవీనదుస్తులు, విస్కీలు, మెకప్ ముదలయినవాటిపైనే నాటకప్రదర్శనముయొక్క విజయము ఆధారపడియుండును.

అందమైన ప్రదర్శనశాల, స్టూడియోపరికరములకు 3481 నెంబరు ఫోన్ చేయుడు.

క్యాటలాగునకు ఒక్కఅణా టికిటుతో వ్రాయుడు.

కె. నాదముని అండ్ సన్సు 168, చెట్టిబజార్ రోడ్డు, మద్రాసు.

వాడుడు → డక్కన్ హెయిర్ ఆయిల్

92, రిప్పన్‌వీధి, కలకత్తా. 15-11-29

అయ్యా,

కొన్నివారములక్రితమే మీవద్దనుంచి 6 సీసాల డక్కన్ హెయిర్ ఆయిల్ తెప్పించివాడితిని. నాజుట్టు వూడిపోవ ప్రారంభించుటచే నాన్నే హితుడొకడు మీఆయిలును వాడ ప్రోత్సహించెను. కొలదిసీసాలు వాడువరకే నాజుట్టు వూడుట పూర్తిగా ఆగిపోయెనని మీకువ్రాయుట నాకెంతయు సంతసము. ఈ డక్కన్ హెయిర్ ఆయిల్ నిజముగా వుపయోగకారియైన నూనె. వి. పి. ద్వారా మరి ఆరు సీసాలనుపంపుడు.

(సం.) అబ్‌దుర్ రహీం,

లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబరు, బెంగాల్.

మీ డీలరులను అడుగుడు. ఈ కంపెనీవారు 3 సీసాల కన్న తక్కువ ఆర్డరును పంపరు.

4 ఔ॥ సీసా వెలరు 0-14-0 ప్యాకింగు పోస్టేజి అధికం.

THE DECCAN HAIR OIL Co., HYDERABAD (Deccan)

మద్రాసులోకూడ దొరకును.

రు. 5000 లు రొక్కపు బహుమతి

అద్భుతములలో కెల్ల అద్భుతమైనది

స్పిరిట్స్ ఇంటర్ ప్రెటర్. ఈ వింతైన పరికరము (అమెరికన్ హైప్నాటిక్ అసోసియేషన్ వారిచే కనిపెట్టబడినది) నకు నడుమ విద్యుచ్ఛక్తియుతమగు అయస్కాంతము యొక్క మిశ్రలోహము కలదు. అద్భుతమైన ఆత్మశక్తులు గలది చేయి దానిమీదనుంచి మేధైన ప్రశ్న వేయుడు. అప్రయత్నముగా చక్రము కదులును, దానికి సరియైన ప్రత్యుత్తరము క్రిందపరచిన కాగితముపై వ్రాయబడును. అది భూత భవిష్యత్ వర్తమానకాలములు పరిగా తెల్పును. మీరు, మీ చనిపోయిన బంధువులతో మాట్లాడగలరు. దొంగిలింపబడిన ఆస్తులకు ఆచూకీ నిచ్చును, ప్రణయము, ఉద్యోగము, వ్యాజ్యములు, పక్షికులు మొదలగు వాటియందు జయముగాంచుదురు. స్త్రీ పురుషులు యొక్క రహస్యవారైనను ఉపయోగింప వచ్చును. జీవితకాలమంతయు పనిచేయును. వెల రు. 2/8 లు. పోస్టేజి అధికము, కాని రెండు పనిముట్లకు ఒకేతూరి ఆర్డరు యిచ్చిన ఇండియాలో పోస్టేజి ఉచితము.

షరా:—ఇది అబద్ధమని రుజువుచేయువారికి రు. 5000 లు బహుమతి యివ్వబడును. అది పనిచేయనిచో ఖరీదు వాపసు యివ్వబడును.

THE PUNJAB MESMERISM HOUSE,

JULLUNDUR CITY (P B)

సుధాచంద్రిక

అన్నిశగలకు ఒక్కరోజులో ఇంజక్షనువలె పనిచేయును. గనేరియావ్యాధిని మొదలంట నివారించును. పత్యంలేదు. అన్నిచోట్ల దొరకును. 4 మోతాదులు రు 1-9-0.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

ఆంధ్రవారపత్రిక

28 - 5 - 41

అన్నంభట్టు —శ్రీ ఉమాకాంత విద్యాశేషులు

విన్సెంట్ స్మిత్ వాసింది చరిత్ర! —శ్రీ దివనల్లి వేంకట శివరావు

మనగ్రామములు-కొన్నిసూచనలు —శ్రీ ఆర్. విశ్వేశ్వరరావు

ఏది చికిత్స? —శ్రీ లక్కోజు సాంబశివరావు

ఆనా వీలరు [పెద్దకథ] —శ్రీ సారిన్

సైక్రిడ్ అండ్ ప్రెజుడిస్ [కథ] —శ్రీ కొడవటిగంటి కృష్ణమూర్తి

ఇంకా, అంతర్జాతీయ రాజకీయాలూ, సమర్థుడు బెవిన్

ఇంకాఅనేకం!

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras.